తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం \ ప్రజల కోసం

స్టేట్ రౌండప్

STATE ROUNDUP


ప్రజాజ్యోతి తెలంగాణ | బుధవారం 25 సెప్టెంబర్ 2024 | పేజీలు : 20



## మరో నాలుగు రోజులు భారీ వర్షాలే

- హెచ్చరించిన వాతావరణశాఖ
- ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాలను ఆనుకొని వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం
- దానికి అనుబంధంగా సముద్రమట్టానికి సగటున 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం

# సవాళ్లపై కొత్త చర్చలు




**హైదరాబాద్**

మనదేశంలో సామాన్యులపై, మధ్యతరగతి వారిపై చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది. కానీ పెద్ద విషయంలో మాత్రం నిశ్శబ్దంగా మారుతుంది. ఏదో ఉరుము ఉరిమినట్టు.. పిడుగు పడినట్టు అప్పుడప్పుడు న్యాయస్థానం స్పందిస్తుంది.. కానీ అప్పటికే పెద్దలు సర్దేసుకుంటారు. చర్యలు తీసుకునేలోగానే దేశం దాటి వెళ్లిపోతారు.. ఇలాంటి ఉదంతాలు ఎన్నో మనదేశంలో చోటుచేసుకున్నాయి. అయినప్పటికీ సామాన్యులు, మధ్యతరగతివారు ప్రజాస్వామ్యాన్ని నమ్ముతుంటారు. న్యాయస్థానాల పట్ల గౌరవాన్ని ప్రదర్శిస్తారు. అంత నమ్మకాన్ని కలిగి ఉన్నా వారి విషయంలో న్యాయం అనేది ఎండమావే.ఎన్నికలు లేకపోయినప్పటికీ తెలంగాణలో రాజకీయాలు హాట్ హాట్ గా కొనసాగుతున్నాయి.. అధికారం పోయిందనే బాధ భారత రాష్ట్ర సమితిలో ఉంది. అధికారం దక్కిందనే గర్వం కాంగ్రెస్ పార్టీలో ఉంది. దీంతో కాంగ్రెస్ పార్టీ చేసే ప్రతి అడుగును భారత రాష్ట్ర సమితి జాగ్రత్తగా పరిశీలిస్తోంది. భారత రాష్ట్ర సమితి పలికే ప్రతి మాటకు కాంగ్రెస్ పార్టీ గట్టి కౌంటర్ ఇస్తోంది. అమెరికాలో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం కుదుర్చుకున్న పెట్టుబడుల నుంచి మొదలుపెడితే అమృత్ పథకం వరకు ప్రతి విషయాన్ని భారత రాష్ట్ర సమితి తెరపైకి తీసుకొస్తుండగా .. - మిగతా2లో



# పదవుల కోసం రేవంత్ రెడ్డి నీతిమాలిన రాజకీయాలు

- హైకోర్టు తీర్పుతో సీఎం రేవంత్ రెడ్డి గుండెల్లో మొదలైన దడ
- పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేల బతుకు జూబ్లీ బస్టాండ్
- ఎన్నికల్లో కొట్లాడుతాం.. మంచి పనులు చేస్తున్నామని చెప్పి ప్రజల్లోకి రా
- ఎక్కువ కాలం డ్రామాలతో అటెన్షన్ డైవర్షన్ గేమ్‌లతో రాజకీయం నడవదు
- ఎక్కువ కాలం ఈ దిక్కుమాలిన కార్యక్రమాలు నడవవు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్**

పార్టీ ఫిరాయింపుల విషయంలో హైకోర్టు తీర్పుతో సీఎం రేవంత్ రెడ్డి గుండెల్లో దడ మొదలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన 10 మంది ఎమ్మెల్యేల బతుకు జూబ్లీ బస్టాండ్ అయిందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ కార్య కర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఆ అక్కలను నమ్ముకుంటే బతుకు జూబ్లీ బస్టాండ్ అయితదని సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిని అవమానించిండు. ఇంటింటికి తిరిగి 10 మంది ఎమ్మెల్యేలను చేర్చుకున్నావ్ కదా.. వారి బతుకు జూబ్లీ బస్టాండ్ అయింది. వారిని నువ్వు కాదన్నవడితివి.. మేం కాదన్నవడితిమి. రేపు ప్రజలు కూడా ఛీకొడుతారు. మొన్న హైకోర్టు తీర్పుతో రేవంత్ గుండెల్లో దడ మొదలైంది. ఉప ఎన్నికలు - మిగతా3లో

# సవాళ్లపై కొత్త చర్చలు

-మొదటిపేజీ తరువాయి

వాటికి కాంగ్రెస్ పార్టీ గట్టిగా కౌంటర్ ఇచ్చుకుంటూ వస్తోంది. అయితే ఈసారి అమృత్ పథకంలో 8,888 కోట్ల అక్రమాలు జరిగాయని కేటీఆర్ ఆరోపించారు. ఈ ఆరోపణలు గల్లి స్థాయి నాయకుడు చేస్తే పెద్దగా పట్టించుకునేవారు కాదు. సాక్షాత్తు కేటీఆర్ అనడంతో సహజంగానే వీటికి ప్రాధాన్యం ఏర్పడింది. దీనికి కౌంటర్ గా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంచలన విషయాలు తెరపైకి తెచ్చారు.. ఒకవేళ కేటీఆర్ అన్నట్టుగా అక్రమాలు జరిగితే తాను మంత్రి పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. శ్రీనివాస్ రెడ్డి దీటుగా సమాధానం ఇచ్చిన నేపథ్యంలో కేటీఆర్ స్పందించక తప్పలేదు. ఒకవేళ అక్రమాలు జరగలేదని నిరూపిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని కేటీఆర్ ప్రతి సవాల్ విసిరారు. పేరుపొందిన నాయకులు సవాళ్లు, ప్రతి సవాళ్లు విసురుకోవడంతో సహజంగానే తెలంగాణలో చర్చ మొదలైంది.. అయితే వీరిద్దరూ రాజీనామా చేస్తారా?, రాజకీయ సన్యాసం తీసుకుంటారా? నెవ్వర్. ఇలాంటి పనులు జరగవు. ఇలా రాజకీయ నాయకులు మాటమీద నిలబడరు. ఎందుకంటే అప్పటికప్పుడు ప్రజల్లో సింపతి కోసం వారు ఏవేవో కామెంట్లు చేస్తుంటారు. అంత తప్ప అందులో అవినీతిని కేటీఆర్ నిరూపించలేడు. టెండర్లను రేవంత్ రద్దు చేయలేడు.. కాకపోతే కొద్ది రోజులపాటు మీడియాకు పతాక శీర్షికల స్థాయి వార్తలు లభిస్తాయి. సోషల్ మీడియాలో కొట్టుకోవడానికి ఉపకరిస్తాయి. అంతేతప్ప.. అంతకుమించి ఏమీ లేదు

రాజకీయ సన్యాసం చేస్తా

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక కుంభకోణాలు జరిగాయని భారత రాష్ట్ర సమితి నాయకులు ఆరోపిస్తున్నారు. ఇటీవల పెట్టుబడుల కోసం ముఖ్యమంత్రి అమెరికా వెళ్లి పలు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఇందులో స్వచ్ఛ్ బయో అనే కంపెనీ కూడా ఉంది. అయితే ఈ కంపెనీ ముఖ్యమంత్రి సోదరుడికి చెందిందని.. దానికి భారీగా వ్యాపారం నిర్వహించే స్థాయి లేదని.. ఉద్యోగాలు ఇచ్చే అర్హత లేదని .. తెరపైకి సంచలన విషయాలను తీసుకొచ్చింది. ఇది ప్రభుత్వానికి తీవ్ర ఇబ్బంది కలిగించడంతో కంపెనీల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాల వివరాలను జయేశ్ రంజన్ విలేకరుల ఎదుట చెప్పాల్సి వచ్చింది. అయితే ఇదే సమయంలో ఆలస్యంగా మేల్కొన్న కాంగ్రెస్ పార్టీ.. నాడు కేటీఆర్ పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు భువి బయో కెమికల్స్, ధాత్రి సిలికేట్స్ కంపెనీల వ్యవహారాలను వెలుగులోకి తెచ్చింది. దీంతో ఈ పంచాయితీ అటు కాంగ్రెస్, ఇటు భారత రాష్ట్ర సమితి మధ్య కొద్ది రోజులపాటు జరిగింది. ఆ తర్వాత హైడ్రా వ్యవహారం సంచలనం సృష్టించింది. ఇప్పుడు ఈ విషయాలు మొత్తం పాతవి అయిపోయాయనుకుంటా.. ఇప్పుడు కొత్తగా అమృత్ పథకానికి సంబంధించిన కాంట్రాక్టుల వ్యవహారం తెరపైకి వచ్చింది. అయితే ఇందులో పనులను ముఖ్యమంత్రి బావమరిది (సతీమణి సోదరుడు) సూదిని సృజన్ రెడ్డికి కేటాయించారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో రేవంత్ రెడ్డి తన ముఖ్యమంత్రి పదవిని కోల్పోతారని స్పష్టం చేశారు. దమ్ముంటే దర్యాప్తు జరిపించాలని, సీజే దగ్గరికి వెళ్దామని, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ నైనా ఆశ్రయిద్దామని కేటీఆర్ సవాల్ చేశారు. అంతకుముందు ఈ విషయంపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. అమృత్ పథకంలో అవినీతి జరిగిందని చెబితే తన మంత్రి పదవికి రాజీనామా చేస్తానని పొంగులేటి సవాల్ విసిరారు. పొంగులేటి సవాల్ విసిరిన ఒక్కరోజు తర్వాత కేటీఆర్ మీడియా ముందుకు వచ్చారు. అమృత్ పథకంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని.. రేవంత్ రెడ్డి తన సొంత బామ్మర్ది కి అక్రమంగా టెండర్లు కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యవహారం రేవంతం మెడకు చుట్టుకుంటుందని హెచ్చరించారు.. "సృజన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వయాన బావమరిది. ఆయన కంపెనీకి రెండు కోట్ల లాభం మాత్రమే ఉంది. అలాంటి కంపెనీకి వెయ్యి కోట్ల కాంట్రాక్టు ఎందుకు ఇచ్చారు? ఇలా ఎందుకు చేశారు? ఇందులో అవినీతి లేదని చెబితే ఎవరైనా నమ్ముతారా" అని కేటీఆర్ ఆరోపించారు.. తప్పుని ఒప్పుకొని టెండర్లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు."రేవంత్ టెండర్లను రద్దు చేయని పక్షంలో సోనియా గాంధీ, అశోక్ చవన్, యడ్యూరప్ప మాదిరిగా పదవులను కోల్పోవాల్సి ఉంటుందని" కేటీఆర్ అన్నారు.. కేటీఆర్ చేసిన ఆరోపణల నేపథ్యంలో.. కాంగ్రెస్ పార్టీ కూడా అలర్ట్ అయింది. కేటీఆర్ కు ధీటుగా సమాధానాలు ఇస్తోంది.

# పదవుల కోసం రేవంత్ రెడ్డి నీతిమాలిన రాజకీయాలు

-మొదటిపేజీ తరువాయి

వస్తాయి.. ప్రజలు బుద్ధి చెప్తారని రేవంత్ భయపడుతున్నాడని కేటీఆర్ పేర్కొన్నారు. పదవుల కోసం రేవంత్ రెడ్డి నీతిమాలిన రాజకీయాలు చేస్తున్నారు. దమ్ముంటే ఈయనను పార్టీలో చేర్చుకున్నామని చెప్పు.. కచ్చితంగా అనర్హత వేటు వేస్తామని చెప్పు. ఎన్నికల్లో కొట్లాడుతాం.. మంచి పనులు చేస్తున్నామని చెప్పి ప్రజల్లోకి రా. అలా రా ధైర్యంగా ప్రజలలోకి. హైదరాబాద్‌లో చేసిందేమీ లేదు.. గబ్బు రియల్ ఎస్టేట్ దందాలు చేస్తున్నారు. ఏదో ఒకటి చేసి ఎన్నికలు రాకుండా దిక్కుమాలిన రాజకీయాలు చేస్తున్నారు. దీన్ని గల్లీలో స్థానిక నేతలు.. ఢిల్లీలో నీ పార్టీ గమనిస్తుంది. ఎక్కువ కాలం డ్రామాలతో అటెన్షన్ డైవర్షన్ గేమ్‌లతో రాజకీయం నడవదు. ఎక్కువ కాలం ఈ దిక్కుమాలిన కార్యక్రమాలు నడవవు అని కేటీఆర్ పేర్కొన్నారు.

**బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసిన పేదవాళ్ళ మీద పగబట్టి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసిన పేదవాళ్ళ మీద పగబట్టి ఇవాళ రేవంత్ రెడ్డి వాళ్ళ వెంట పడుతున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం సోదరుడు తిరుపతి రెడ్డికి ఒక న్యాయం.. గరీబోళ్లకు ఒక



న్యాయమా..? అని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు చెరిగారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు రాకుండా క్లీన్ స్వీప్ చేశాం. ఏకపక్షంగా ఓటేసి భారీ మెజార్టీతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను గెలిపించారు. అందుకే హైదరాబాద్‌లో ఉంటున్న పేద ప్రజలపై సీఎం పగబట్టిండు. హైదరాబాద్‌లో ఉండే గరీబోళ్లు.. ఆటో డ్రైవర్లు, బస్తీల్లో ఉండే పేదోళ్ల వెంట పడ్డాడు. సీఎంకు చిత్తశుద్ధి, నిజాయితీ ఉంటే తన అన్నతో పాటు పేదోళ్లను కూడా సమానంగా చూడాలి. వాళ్ల అన్నకు ఒక న్యాయం ఉంటది.. గల్లీల ఉండే గరీబోళ్లకు ఒక న్యాయం ఉంటదా..? దుర్గం చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో తిరుపతి రెడ్డి ఇల్లు ఉంటది. తిరుపతి రెడ్డికి నోటీసులు ఇచ్చి.. కోర్టుకు పోయి కాగితం తెచ్చుకో నిన్ను ముట్ట అని చెప్తాడు. అదే గరీబోడి ఇంటికి తెల్లవారుజామున 3 గంటలకు బుల్డోజర్లు వస్తాయి. పుస్తకాలు తీసుకుంటాం అంటే దయ ఉండదు. బియ్యం తీసుకుంటాం అంటే దయ ఉండదు. చెప్పుల దుకాణంతో బతికేవారిని రోడ్డున పడేస్తారు. బిల్డింగ్‌లు నిర్దాక్షిణ్యంగా కూలగొడుతారు. తిరుపతి రెడ్డికి ఒక న్యాయం.. పేదోళ్లకు ఒక న్యాయమా..? కోర్టులు పని చేయని శని, ఆదివారాల్లో వచ్చి కూలగొడుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. మనం పదేండ్లలో కన్‌స్ట్రక్షన్ చేస్తే.. రేవంత్ రెడ్డి డిస్ట్రక్షన్ చేస్తుండు. ఒక్క శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 12 వేల కోట్ల రూపాయాలు పెట్టి ఫ్లై ఓవర్లు, లింక్ రోడ్లు, అండర్ పాస్‌లతో పాటు ఎస్టీపీలు కట్టాం. మనం మంచి పనులు చేసుకుంటూ పోయాం. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక 9 నెలల కాలంలో ఒక్క మంచి పని చేయలేదు. రియల్ ఎస్టేట్ దందా తప్ప ఒక్కటి మంచి పని చేయలేదని కేటీఆర్ ధ్వజమెత్తారు.

# విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేసిన బిఆర్ఎస్ నాయకులు

శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):



మంగళవారం తెలంగాణ భవన్ లో శేరిలింగంపల్లి నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశానికి హాజరై విజయవంతం చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులకు కార్యకర్తలకు విద్యార్థి నాయకులకు బిఆర్ఎస్ అభిమానులకు బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రవీందర్ యాదవ్ పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ... పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారని అతి తొందరలో వచ్చే ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ కాపాడుకుంటుందని భవిష్యత్తులో పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తకి సముచిత స్థానం ఇస్తామని ఏలాంటి ఇబ్బందులు ఎదురైన ...పార్టీ అండగా ఉంటుందని బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యల పైన పోరాటం చేయాలని కేటీఆర్ సూచించారని రవీందర్ యాదవ్ అన్నారు.

## చేవెళ్ల నూతన మార్కెట్ కమిటీకి సన్మానం

- నూతన ఏఎంసి చైర్మన్ వైస్ చైర్మన్ కు సన్మానించిన సమత సైనిక్ దళ్ నాయకులు




చేవెళ్ల సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి):

చేవెళ్ల నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి. పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములును సమతా సైనిక్ దళ్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవలే ప్రకటించిన నూతన వ్యవసాయ మార్కెట్ పాలక మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రైతుల సంక్షేమం కోసం పాటుపడాలన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇచేందుకు కృషి చేయాలన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్లో రైతులకు తగిన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమత సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు రామస్వామి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ రామచంద్రయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, కేసారం మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్, ఏర్పుల అంజయ్య, రవీందర్, నరేందర్ గౌడ్, రామచంద్రయ్య, ఖలీల్, మోషిన్, పాల్గొన్నారు.

# శాస్త్రీయ దృక్పథంతో 'స్వచ్ఛ భారత్' చేపట్టండి






-గీతం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు డబ్బింగ్ కళాకారుడు రాజు పిలుపు

-ఘనంగా 'ఎన్ఎస్ఎస్ డే'

పటాన్ చెరు/సెప్టెంబర్24 (ప్రజాజ్యోతి)

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని జాతీయ సేవా పథకం. (ఎన్ఎస్ఎస్) వాలంటీర్ లు శాస్త్రీయ దృక్పథంతో చేపట్టి, నిబద్ధతతో చురుకుగా పాల్గొనాలని ఐదు నంది అవార్డుల గ్రహీత, ప్రముఖ డబ్బింగ్ కళాకారుడు ఆర్.సీ.ఎం. రాజు పిలుపునిచ్చారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని జాతీయ సేవా పథకం మంగళవారం నిర్వహించారు 'ఎన్ఎస్ఎస్. ఎస్ దినోత్సవం'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని. జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన కళాశాల రోజులు, ఎన్ఎస్ఎస్, ఎన్ సీసీ లో తన అనుభవనాలను గుర్తుచేసుకున్నారు. వాలంటీర్ ల ను సమాజంలో ప్రత్యేకమైన వ్యక్తులుగా ఎన్ఎస్ఎస్ నిలబెడుతుంన్నదని అని అన్నారు. తాను డబ్బింగ్ చెప్పిన కల్కి తంగళన్ వంటి పలు సినిమాలలోని డైలాగ్ లను చెప్పి విద్యార్థులను ఉత్సాహపరిచారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని కోరారు. 'శుభ్రత నాగరికతకు చిహ్నమంటూ, దానిని మనమంతా పాటించాలని పిలుపునిచ్చారు.అనంతరం గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ మాట్లాడుతూ, ఎటువంటి. పరిస్థితులు, ఏ సమయం అనేది చూడకుండా, సమాజ సేవలో ఎల్లవేళలా గీతం న్ ఎస్ ఎస్ వాలంటీర్ లు ముందుంటారంటూ, సాధారణ ఎన్నికలలో వెబ్ క్యాస్టింగ్ వంటి కొన్ని సేవా కార్యక్రమాలను వాలంటీర్లు చేశారని పైనే అన్నారు ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# సురక్ష పోలీసు కళాబృందం

-జిల్లా ఎస్.పి. శ్రీమతి డి. జానకి ఆదేశాల మేరకు తేదీ: 24.09.2024 మంగళవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 01:30 గంటల వరకు

రాజాపూర్ సెప్టెంబర్ 24,(ప్రజాజ్యోతి ):-



మహబూబ్ నగర్ జిల్లా, రాజాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని రంగారెడ్డి గూడ గ్రామంలో గల "జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల"లో "సురక్ష పోలీసు కళాబృందం", "మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం(AHTU Team)మరియు SHE Team వారి సంయుక్త సామాజిక అవగాహన కార్యక్రమం. బాలబాలికలు చదువుపై దృష్టి పెట్టి క్రమశిక్షణతో కృషి చేయడం వలన ఉత్తమ భవిష్యత్తు లభిస్తుందని పోలీసు కళా బృందం సభ్యులు పాటలు, మాటలతో విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలు, గిఫ్ట్ లు వచ్చాయని, మీరు లక్కీ డ్రా లో గెలుపొందారని, ఆన్లైన్లో తక్కువ ధరకే వాహనాలు, వస్తువులు దొరుకుతాయని మోసం చేయడం జరుగుతుంది. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి మీ పేరు మీద మా యాప్ లో లోన్ వచ్చిందని లేదా మీకు QR కోడ్ పంపించి దానిని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయని చెప్పిన యెడల నమ్మకండి. అది సైబర్ మోసం అని తెలుసుకోండి. ఇంటర్నెట్లో ఓటీపీ నంబర్ గానీ బ్యాంక్ కార్డ్స్ నంబర్ గానీ ఎవరికీ పంపవద్దని, ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైనట్లయితే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కి లేదా మహబూబ్ నగర్ జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712659360 కి లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. గంజాయి మొదలగు మత్తు పదార్థాల అక్రమ రవాణా మరియు వినియోగం వలన భవిష్యత్తులో యువత ప్రమాదంలో పడుతుందని, మత్తు పదార్థాల బారిన పడి ఎంతోమంది యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని, కొంతమంది యువత జల్సా జీవితంతో పాటు సులభంగా డబ్బు సంపాదన కోసం అక్రమ మార్గంలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలను(Drugs) విక్రయిస్తూ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని తెలిపారు. అలాంటి నేరస్తులతో పాటు, మత్తు పదార్థాలను వినియోగించే వ్యక్తులకు చట్టపరమైన శిక్షలు తప్పవని, సమాజంలోని మనందరం కలిసికట్టుగా పనిచేస్తూ భవిష్యత్తులో మహబూబ్ నగర్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చాలన్న జిల్లా ఎస్.పి. శ్రీమతి డి.జానకి గారి సంకల్పాన్ని తెలియజేశారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు అమ్మకాల సమాచారాన్ని సంబంధిత పోలీసు స్టేషన్ కు గానీ, జిల్లా పోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 8712659360 కి గానీ మరియు drugfreembnr.police@gmail.com మెయిల్ కి సమాచారం ఇవ్వగలరని చెప్పారు. బాల్య వివాహాల వలన అనేక అనర్థాలు జరుగుతున్నాయని, ఎవరూ బాల్య వివాహాలు చేసుకోవద్దని, ఎవరైనా అలా చేయాలని ప్రయత్నించినచో చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్-1098 కు ఫోన్ చేయాలని కోరారు. అలాగే యువత సామాజిక మాధ్యమాలు, మొబైల్ ఫోన్లు, మద్యం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలియజేస్తూ మైనర్లు, లైసెన్సు లేనివారు, మద్యం తాగినవారు ఎలాంటి వాహనం నడిపకూడదని, రోడ్డు ప్రమాదాల వలన అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, వాటిని మనందరం నివారించేందుకు కృషి చేద్దామని తెలిపారు. రకరకాల పద్ధతులలో మాయమాటలు చెప్పి పిల్లలను, అమ్మాయిలను, యువతను, మహిళలను అక్రమ రవాణా చేసే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, అలాంటి అనుమానితులు ఉంటే వెంటనే సంబంధిత పోలీసులకు లేదా డయల్-100కు ఫోన్ చేసి తెలియజేయాలని తెలిపారు. మన జిల్లా ప్రజలు ముఖ్యంగా యువత, బాలబాలికలు గొప్పగా ఎదగాలన్న జిల్లా ఎస్.పి. శ్రీమతి డి.జానకి గారి సందేశాన్ని పోలీసులు ప్రజలకు వినిపించారు. కార్యక్రమంలో రాజాపూర్ పోలీస్ స్టేషన్ నుండి హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ తో పాటు వారి సిబ్బంది, పోలీసు కళా బృందం సభ్యులు డి.రాములు, బి.జగదీష్, కె.శ్రీనివాస్, శివరాములు, షీ టీం సభ్యుడు రఘువరణ్, ఏ.హెచ్.టి.యు సభ్యుడు వరప్రసాద్, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రఘునందన్ తో పాటు అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. పి.ఆర్.ఓ. యస్.పి కార్యాలయము

# సంప్రదాయాలు కాపాడుతూ పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించాలి

## శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**- ఘనంగా గ్రాండ్ గణేశా అవార్డ్స్ 2024**
**- అపర్ణా సిరీన్ పార్క్‌కు అత్యధిక అవార్డులు**
**- అపర్ణా సరోవర్, రెయిన్ ట్రీ పార్క్, మై హోమ్ జువెల్ కు అవార్డులు**
**- 63 గేటెడ్ కమ్యూనిటీస్ కు అవార్డులు**

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** పండుగ సంప్రదాయాలు కాపాడుతూ పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. పర్యావరణ అనుకూల పద్ధతులను ప్రోత్సహించడంలో రెసిడెన్షియల్ సొసైటీలు కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రతిష్టాత్మక గ్రాండ్ గణేశ అవార్డ్స్ 2024 ఈరోజు రెడ్ హిల్స్‌లోని ఎఫ్‌టీసీసీఐలో నిర్వహించారు. సంప్రదాయాలు, ఆధునికతతో గణేష్ ఉత్సవాలు నిర్వహించిన గేటెడ్ కమ్యూనిటీలలో ఉన్న వారికి ఈ అవార్డులు అందజేశారు. ఈ ఉత్సవాలను తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖతో కలిసి లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ యువ (జిల్లా 320%ూా%) నిర్వహించింది. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ అపార్ట్‌మెంట్లలో నివసించే కుటుంబాల మధ్య ఐక్యత, ఆప్యాయతలకు ఈ ఉత్సవాలు ఒక వేదిక అన్నారు. కాస్మోపాలిటన్ సిటీగా హైదరాబాద్ 'మినీ ఇండియా' లాంటిదన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలు విలక్షణమైన రీతిలో వినాయకుడిని పూజిస్తారని తెలిపారు. వినూత్న అలంకరణలు, డీజేల వినియోగంతో వేడుకల్లో ఆధునికత కనిపిస్తుందన్నారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ హైదరాబాద్ యువా అధ్యక్షుడు, ఈవెంట్ కన్వీనర్ లయన్ డాక్టర్ సౌరభ్ సురేఖ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలలో ఐక్యత, సంస్కృతికి నిదర్శనమన్నారు. గణేష్ ఉత్సవాలు సామూహిక శక్తికి ప్రతిరూపం అన్నారు. ఈ సంవత్సరం అవార్డు గ్రహీతలు సామూహిక సామాజిక స్ఫూర్తికి మచ్చుతునక అన్నారు. ఈ కార్యక్రమంలో భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, ప్రగతి గ్రూప్ చైర్మన్ డాక్టర్ జీబీకే రావు, స్పిరిచ్యువల్ మోటివేషనల్ స్పీకర్ డాక్టర్ అనంత లక్ష్మి, ప్రఖ్యాత న్యూమరాలజిస్ట్ దైవజ్ఞ శర్మ తదితరులు పాల్గొన్నారు.ఎస్ఎంఆర్ వినయ్ ఐకోనియా (కొండాపూర్) మోస్ట్ అప్ కమింగ్ సొసైటీ విభాగంలో అవార్డు దక్కింది.హొనర్ వివాంటిస్ (తెల్లాపూర్) అత్యంత ఉత్సాహపూరిత సంఘం (1000 కుటుంబాల వరకు) పొందింది. ఇతర విజేతలలో లోధా మెరిడియన్, మోస్ట్ హార్మోనియస్ సొసైటీగా కేపీహెచ్బీ, కీర్తి అపార్ట్‌మెంట్స్, మోస్ట్ హార్మోనియస్ సొసైటీ (500 కుటుంబాల వరకు) విభాగంలో అమీర్‌పేట, వరిష్ఠ మిత్ర సొసైటీగా గుర్తింపు పొందిన గ్రీన్ వ్యాలీ, కొండాపూర్ ఉన్నాయి. అశోక ఎ-లా-మైసన్, కొంపల్లి (మోస్ట్ డైనమిక్ సొసైటీ - హైదరాబాద్ నార్త్) వంటి డైనమిక్ కమ్యూనిటీల నుంచి గోల్ఫ్ వ్యూ, నానక్రామ్‌గూడ (మోస్ట్ డైనమిక్ సొసైటీ - 500 కుటుంబాలు) వరకు ఉన్నాయి.మై హోమ్ జ్యువెల్, చందానగర్, మోస్ట్ కల్చరల్ యాక్టివ్ సొసైటీగా ప్రతిష్టాత్మకమైన బిరుదును పొందింది. విభిన్న సాంస్కృతిక కార్యక్రమాలను అసాధారణమైన సమాజ స్ఫూర్తిని హైలైట్ చేస్తూ మోస్ట్ ఉత్సాహవంతమైన సొసైటీ, మోస్ట్ ఐడియల్ సొసైటీ (హైదరాబాద్ - వెస్ట్)గా కూడా గుర్తింపు పొందింది.ప్రావిడెంట్ కెన్‌వర్త్, రాజేంద్రనగర్ సామరస్యం, సృజనాత్మకతతో జ్యూరీని




ఆకట్టుకుంది, మోస్ట్ హార్మోనియస్ సొసైటీ, బెస్ట్ డెకర్ కాన్సెప్ట్, మోస్ట్ ఎవాల్వింగ్ సొసైటీ గెలుచుకుంది. పై కేటగిరీ అవార్డులు కాకుండా.. మరో నాలుగు ముఖ్యమైన అవార్డుల విభాగాలు కూడా ఉన్నాయి. గ్రాండ్ గణేశ విజనరీ అవార్డు సొసైటీలు రాజపుష్ప అట్రియా, అపర్ణ సెరీన్ పార్క్‌లకు దక్కింది. అసాధారణ ప్రణాళిక, దార్శనిక విధానంతో భవిష్యత్తులో జరిగే కమ్యూనిటీ పండుగలకు ఉన్నత ప్రమాణాలను ఏర్పరచడం ద్వారా ముందుకు ఆలోచించే నాయకత్వాన్ని చూపించారు.సాంస్కృతిక రాయబారులు, మోటివేషనల్ స్పీకర్స్, కమ్యూనిటీ నాయకులతో కూడిన జ్యూరీ వివిధ వర్గాలలో నామినీలను జాగ్రత్తగా పరిశీలించింది. వేడుకలను నిర్వహించడమే కాకుండా తమ కార్యకలాపాలలో ఆవిష్కరణ,ఉత్సాహాన్ని ప్రదర్శించిన సంఘాలను ఈ అవార్డులు గుర్తించాయి.లయన్ దిగ్గజం నరేష్ అగర్వాల్, ఎంకే పురోహిత్, మోహన్ దాస్, సంగీత వర్మ, ఎంఎన్ రావు, యాదయ్యగౌడ్, దేవేందర్ భండారి తదితరులు ఉన్నారు. లయన్ డాక్టర్ సౌరభ్ సురేఖ, ఎల్సీహెచ్ యువ ప్రెసిడెంట్, లయన్స్ డిస్ట్రిక్ట్ 320ఏ కోసం ఇన్నర్ క్యాబినెట్ (కల్చరల్) సభ్యుడు లయన్స్ క్లబ్ కార్యదర్శి లయన్ దీపక్ రోడే, క్లబ్ వీపీలు లయన్ విశేష్ సిన్హా, లయన్ డాక్టర్ తులసి కేబీ,సహ కన్వీనర్ లయన్ రూపా సురేఖ, లయన్ సభ్యులు చంచల్ శర్మ, జైన్ అరుణ్ లాల్వానీ,నేహా రోడే, మాధవి రెడ్డి, డాక్టర్ అపేక్ష, విజయేత టిర్కీ, పవన్ అగర్వాల్, లియో సభ్యులు సాయి రుచి,అదితి సాగర్, సాక్షం సురేఖ, ఛవి సిన్హా సమన్వయకర్త గీతికా లక్ష్మి. ఛాయా శర్మ, ప్రవీణా తోట,జాన్వీ బజాజ్, అమృతా నాయక్, టీనా సిక్వేరా, డాక్టర్ అర్చన ఆచార్య, డాక్టర్ బర్మా వెంకటేశ్వర్ రావు, అభిమానికా యాద్‌లతో కూడిన జ్యూరీ సభ్యులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డిని కలిసిన రావులపల్లి గ్రామస్తులు



**చేవెళ్ల సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి):** మాజీమంత్రి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డిని చేవెళ్ల మండలం రావులపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గోటూరి రామచంద్రయ్య గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ నరేందర్ గ్రామస్తులతో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పట్నం మహేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ వార్డ్ సభ్యులు పట్లోళ్ల హనుమంతు రెడ్డి, చందన వెల్లి అశోక్, రవీందర్, కౌకుంట్ల గోపాల్, పల్లే శ్రీశైలం, గోటూరి విజయ్ కుమార్, బుర్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నాలా పక్కన జీవనం సాగిస్తున్న అమృత్ నగర్ తండా వాసులకు ఇండ్లు కేటాయించాలి

**-జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే కృష్ణారావు**




**కూకట్ పల్లి, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజక వర్గంలోని ఫతే నగర్ అమృత్ నగర్ తండాలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తో కలిసి పర్యటించారు. ఎన్నో ఏళ్లుగా కూకట్ పల్లి నాలా పక్కన గుడిసెల్లో జీవనం సాగిస్తున్న తండా వసూలు గతంలో ఎంపీగా ఉన్నపుడు రేవంత్ రెడ్డి ఈ తండా ప్రాంతాన్ని పరిశీలించారు. కేసీఆర్ ప్రభుతంలో 130 మంది కుటుంబాలలో కొంత మందికి లాటరీ ద్వారా ఇండ్లు మంజూరు అయ్యాయి. మూసి పరివాహక ప్రాంతాల్లో నివాసం ఉంటే వాళ్లకు ఇండ్లు కేటాయించినట్లుగా తండాలో మిగిలిన కుటుంబాలకు ఇండ్లు ఇవ్వాలని అన్నారు. గతంలో కూకట్ పల్లి నియోజక వర్గంలో ఉన్న కైతలాపూర్ లో తండా వాసూలకు ఇండ్లు కేటాయించారు. అదే విధంగా తండాలో మిగిలిన కుటుంబాలకు కైతలపూర్ లో ఇండ్లు కేటాయించి ఆదుకోవాలి అని జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు ఎమ్మెల్యే కృష్ణారావు తెలిపారు.

## (HCU) విశ్వవిద్యాలయానికి ఎంపికైన విద్యార్థినీ

**కేశంపేట సెప్టెంబర్ 24( ప్రజా జ్యోతి)**



కేశంపేట మండల పరిధిలోని ఎక్లాస్ ఖాన్ పేట గ్రామానికి చెందిన మాధవరం ఆంజనేయులు, యాదమ్మ దంపతుల కుమార్తె మాధవరం నందిని. కొత్తపేట జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసింది ఎంతో పట్టుదలతో చదివి దేశంలోనే HCUవిశ్వవిద్యాలయంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన సెంట్రల్ యూనివర్సిటీ ఇంటి గ్రేడ్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఇంటిగ్రేడ్ డిగ్రీ మరియు పీజీ విద్యను అభ్యసించేందుకు అర్హత సాధించిన నందినీ ప్రిన్సిపల్ లెక్చరర్ మరియు గ్రామస్తులు అభినందించారు దేశంలోనే పేరుగాంచిన హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (HCU)లో సీటు పొందడం గర్వకారణం అని వారు అన్నారు.

## పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలి

**-కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి**



**బండి రమేష్...**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మంగళవారం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ని మూసాపేటలోని ఆయన కార్యాలయంలో స్థానిక నాయకులతోపాటు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రమేష్ మున్సిపాలిటీలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను జనరల్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. మున్సిపల్ పరిధిలో గతంలో అనుమతులు పొంది కొనసాగుతున్న పనుల తోపాటు కొత్తగా చేయాల్సిన పనులపైనా వాటి కోసం నిధుల విడుదల పైనా ఇరువురు చర్చించారు. కొనసాగుతున్న పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందులో బాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ భేటీపై రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో చేయాల్సిన పనులు కొన్ని ఉన్నాయని వాటిని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి

**-అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు,ఒంటరి మహిళలకు, వృద్ధులకు పెన్షన్**

**-గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో పేదలకు ఒరగబెట్టిందేమీ లేదు**

**-ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



**అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)**

రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే సర్వసభ్య సమావేశం ద్వారా తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని, సర్వసభ్య సమావేశంలో రైతులు మీ ఆలోచనలను నిర్ణయాలను ప్రణాళికలను సంఘం దృష్టికి తీసుకురావాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్మెట్ మండలం తుర్కయంజాల్ రోక్కం సత్తిరెడ్డి గార్డెన్ లో మంగళవారం డిసిసిబి చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య అధ్యక్షతన 51 వ సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులు సంతోషంగా ఉంటేనే సంఘం అభివృద్ధి చెందుతుందని, ఈ సంవత్సరం సంఘం ద్వారా నాలుగు కోట్ల రూపాయలు లాభం వచ్చిందని చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య చెప్పారని వచ్చిన లాభాల్లో రైతులకు 25 శాతం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.దేశానికి రైతు వెన్నుముక అని రైతు సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు 31 లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఇప్పటికే 18 లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీ చేయడం జరిగిందని, రైతులకు రెండు లక్షల రూపాయలకు పైన ఋణం ఉంటే రెండు లక్షలకు పైన ఉన్న డబ్బులు చెల్లిస్తే 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని తెలిపారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీలో కొందరు రైతులకు రుణమాఫీ జరగలేదని తన దృష్టికి వచ్చిందని వారికి త్వరలోనే రుణమాఫీ జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎవరికైనా రుణమాఫీ జరగకపోతే సంబంధిత అధికారులు బాధ్యత వహించాలన్నారు.గత ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేసేందుకు మీనా వేషాలు లెక్కించిందని ఎద్దేవ చేశారు. వచ్చే నెల నుండి అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఒంటరి మహిళలకు, వృద్ధులకు పెన్షన్ అందించేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. స్మార్ట్ కార్డు రూపంలో రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతుందని రాష్ట్రం నలుమూలల ఎక్కడ ఉన్నా స్మార్ట్ కార్డు ద్వారా రేషన్ సరుకులు తీసుకునే వెసులుబాటును తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అర్హులైన నిరుపేదలకు ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.గత ప్రభుత్వం ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి ఒక్కటి కూడా నెరవేర్చలేదని పేదల నెత్తిన అప్పులు వేయడం తప్ప అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతులమీదుగా రైతులకు వ్యవసాయ పనిముట్లను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షులు కొత్త కుర్మ శివకుమార్ మంగమ్మ, తుర్కయంజాల్ రైతు సేవ సహకార సంఘం అధ్యక్షులు కొత్త కురుమ సత్తయ్య, ఉపాధ్యక్షులు కొత్త రామ్ రెడ్డి, డైరెక్టర్లు చెక్క లక్ష్మమ్మ, సామ సంజీవరెడ్డి, కుతాడి నర్సింగరావు, వంగేటి లక్ష్మారెడ్డి, కొండ్రు స్వప్న, చాపల యాదగిరి, శీలం లక్ష్మమ్మ, జక్కా కృష్ణారెడ్డి, జక్కా రామ్ రెడ్డి, సీఈఓ వై. రామదాస్ తోపాటు కర్రె తిరుమలరెడ్డి,యంజాల శ్రీనివాస్ రెడ్డి,జంగారెడ్డి, కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త కార్యక్రమానికి శ్రీకారం

**హైదరాబాద్:సెప్టెంబర్ 24**




తెలంగాణ కాంగ్రెస్ సరికొత్త సాంప్రదాయానికి నాంది పలుకుతుంది, ఈనెల 25 నుంచి గాంధీభవన్ లో మంత్రులతో ప్రజలు ముఖాముఖి కార్యక్రమం ప్రారంభం కానుంది, వారంలో రెండు, మూడు రోజులపాటు గాంధీభవన్లో మంత్రులు అందుబాటులో ఉండేట్లు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ సరికొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు తీసు కున్న తర్వాత ప్రజాపాలన ఇందిరమ్మ పాలన సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు అడుగులు వేస్తున్నారు. పార్టీ, గాంధీభవన్, కార్యకర్తలు లేకుండా ప్రభుత్వమే లేదని, కార్యకర్తలకు మంత్రులు అందుబాటులో ఉండాలని చేసిన సూచనల మేరకు బుధవారం నుంచి మంత్రులు గాంధీభవన్‌లో కార్యకర్తలకు అందుబాటు లో ఉండబోతున్నారు. ప్రతి బుధ, శుక్రవారాలు మంత్రులు గాంధీభవన్ రానున్నారు. పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ప్రతి వారం ఇద్దరు మంత్రులు, నెలకోసారి ముఖ్యమంత్రి గాంధీభవన్‌కు వచ్చి ప్రజలు, పార్టీ కార్యకర్తల కష్టసుఖాలు తెలుసు కునేందుకు షెడ్యూల్ ఖరారుచేశారు. గత శుక్రవారం నుంచే ఈ ముఖాముఖి కార్యక్రమం ప్రారంభం కావాల్సి ఉండగా మంత్రి వర్గ సమావేశం ఉన్నందున వాయిదా పడింది. వాయిదా పడిన ఈ కార్యక్రమం ఈబుధ వారం నుంచే మొదలుకా నుంది. ఈ నెలతో పాటు అక్టోబర్ నెలలో మంత్రుల ముఖాముఖి షెడ్యూల్ కూడా ఖరారైంది. ఈ నెల 25న బుధవారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర సింహా ,రానున్నారు. 27న డి శ్రీధర్ బాబు, అక్టోబర్ 4న ఎన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి, 9న పొన్నం ప్రభాకర్, 11న డి అనసూయ సీతక్క, 16న కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పాటు... 18న కొండా సురేఖ, 23న పొంగులేటి శ్రీనివాసరెడ్డి, 25న జూపల్లి కృష్ణారావు, 30న తుమ్మల నాగేశ్వరరావు శు క్రవారం నీటి పారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు కార్యకర్తలతో, ప్రజల తో, మంత్రులు అందుబాటు లో ఉండనున్నారు.

# బినియోజకవర్గ అభివృద్ధి కోసం తపన ముందస్తు ప్రణాళికలతో కార్యాచరణ

**-నియోజకవర్గ అభివృద్దే నా ప్రథమ కర్తవ్యం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి )**

పేట్ బషీరాబాద్ లోని క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల పరిధిలో 93 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించడంతో పాటు 46 కోట్లతో చేపట్టనున్న పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. లింక్ రోడ్లతో ట్రాఫిక్ సమస్య పరిష్కారం. నగరంలో ట్రాఫిక్ రద్దీని పరిష్కరించడంలో భాగంగా నియోజకవర్గంలో చేపడుతున్న లింక్ రోడ్ల నిర్మాణ పనులలో భాగంగా భూదేవి హిల్స్ నుంచి లెనిన్ నగర్ , సూరారం జంక్షన్ నుంచి మెట్కానీగూడ మీద ఉషా ముల్లపూడి చౌరస్తా వరకు, స్కందానగర్ నుంచి రాజీవ్ గాంధీ నగర్ వరకు, ఫాక్స్ సాగర్ రోడ్డు, హెచ్ఆర్డిసిఎల్ తో సమన్వయం చేసుకుంటూ లింకు రోడ్డు పనులను చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. చెరువుల సుందరీకరణ .చెరువుల సుందరీకరణలో భాగంగా పెద్ద చెరువు, పరికిచెరువు, ఫాక్స్ సాగర్, వెన్నెలగడ్డ చెరువులను అభివృద్ధి పరిచి హైదరాబాద్ నగరంలోనే కుత్బుల్లాపూర్ నియోజకవర్గన్ని పిక్నిక్ స్పాట్ లాగా తీర్చిదిద్దాలి. వైకుంఠ ధామాలను మోడ్రన్ గ్రేవ్ యార్డ్ గా తీర్చిదిద్ది ఉద్యానవనంలా తీర్చిదిద్దాలి. వైకుంఠ ధామాలను మోడ్రన్ గ్రేవ్ యార్డ్ గా, ఉద్యానవనంలా మాదిరి తీర్చిదిద్దాలి. వైకుంఠ ధామాల అభివృద్ధిలో భాగంగా కళావతి నగర్, భగత్ సింగ్ నగర్, పద్మా నగర్ ఫేజ్ -2, అంబేద్కర్ నగర్, దేవేందర్ నగర్, చంద్రగిరి నగర్ ముస్లిం గ్రేవ్ యార్డ్, అయోధ్య నగర్ వైకుంఠ దామాలను మోడ్రన్ గ్రేవ్ యార్డ్ లుగా తీర్చిదిద్దడంతో పాటు నియోజకవర్గంలోని ప్రతిస్మశాన వాటికను అభివృద్ధి కై వ్యయ ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి పనులు చేపట్టాలి. వరద నీటి కాలువల నిర్మాణం చేపట్టాలి. వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలలో నీరు నిలవకుండా, నాలాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వర్షపు నీరు నిల్వ ఉండకుండా కాలువల నిర్మాణం చేపట్టాలి. క్రీడా మైదానాలను అందుబాటులో ఉంచాలి...యువతను ప్రోత్సహించాలి.. యువత విద్యకే పరిమితం కాకుండా శారీరకంగా దృఢంగా ఉండేందుకు క్రీడాలు ఎంతగానో ఉపయోగపడతాయి. క్రీడాభివృద్ధిలో భాగంగా గాజులరామారం, ఎస్.ఆర్.నాయక్ నగర్, గోదావరి హెూమ్స్ (బ్యాడ్మింటన్ కోర్ట్) గాయత్రి నగర్, ఆర్.కె. లేఅవుట్, మిథిలా నగర్ లలో (బాస్కెట్ బాల్, వాలీబాల్) లను నిర్మించడంతోపాటు వీలైనన్ని క్రీడా మైదానాలలో వాకింగ్ వాకింగ్ ట్రాక్ లను ఏర్పాటు చేయాలి. పార్కుల సుందరీకరణతో మెరుగైన జీవన ప్రమాణం.. నియోజకవర్గం లోని పార్కుల సుందరీకరణతో ఆహ్లాదకర



వాతావరణాన్ని రూపొందించి ప్రజల జీవన ప్రమాణాలను పెంచాలి. ఇందులో భాగంగా పార్కులలో వాకింగ్ ట్రాకులు, ఓపెన్ జిమ్ముల నిర్మాణంతోపాటు పాత పార్కుల నిర్వహణకు చర్యలు చేపట్టండి. జంక్షన్ల అభివృద్ధితో రహదారులకు ఆహ్లాదకరమైన రూపం... బాలానగర్ - నర్సాపూర్ ప్రధాన రహదారిలోని షాపూర్ నగర్ చౌరస్తా, సూరారం చౌరస్తా, కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం వద్ద గల చౌరస్తాలతో పాటు గాజుల రామారం చౌరస్తా, జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్ చౌరస్తాలను అభివృద్ధి పరచాలి. బతుకమ్మ ఘాట్ ల నిర్మాణంతో మరింత ఘనంగా పూల పండుగ... మహిళలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించే బతుకమ్మ పండుగలో భాగంగా బతుకమ్మ బండలో నిర్మించిన బతుకమ్మ ఘాట్ ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఇలాంటి బతుకమ్మ ఘాట్లను నియోజకవర్గం లోని నీ ప్రాంతాలలో వీలైనన్ని చోట్ల నిర్మించి మహిళా సోదరీమణులకు అందుబాటులో తీసుకురావాలి. రహదారుల అభివృద్ధి... నియోజకవర్గ అభివృద్ధికి సూచిక. రోడ్ల అభివృద్ధికై ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో జలమండలి శాఖ వారు పూర్తిచేసిన డ్రైనేజీ, తాగునీటి సరఫరా పైప్లైన్ రోడ్, రోడ్లను గమనించి వాటిని గుర్తించి తక్షణమే అక్కడ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆ శాఖతో సమన్వయ పరుచుకుంటూ ముందుకు వెళ్లాలని, రోడ్ల అభివృద్ధితోనే నియోజకవర్గ అభివృద్ధి సూచిస్తుందని నియోజకవర్గంలోని ముఖ్య దారులైన జగద్గిరిగుట్ట - షాపూర్ నగర్ పైప్ లైన్ రోడ్డు విస్తరణను 80 ఫీట్లకు విస్తరించదాంతో పాటు రోడ్డులో 30 ఫీట్ల కల్వర్టు నిర్మాణానికై ప్రణాళికలు రూపొందించాలని, సుభాష్ నగర్ పైప్ లైన్ రోడ్డు, కుత్బుల్లాపూర్ గ్రామం రోడ్డు త్వరగా చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఈఈలు లక్ష్మీ గణేష్, కిష్టప్ప, డిఈ రూపాదేవి, పాపమ్మ, శిరీష, ఏఈలు మల్లారెడ్డి, కల్యాణ్, తిరుపతి, స్వాతి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పుష్ప రెడ్డి నియామకం

**బాలానగర్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి) :**



తెలంగాణ రాష్ట్ర పరిధిలో పలు జిల్లాలలో వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చైర్మన్లు, వైస్ చైర్మనలను, కొత్త పాలకవర్గాలను నియమిస్తూ ప్రభుత్వం శు క్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ తో కలుపుకొని మొత్తం 18 మంది సభ్యులతో నూతన కమిటీని నియమించింది. ఇందులో భాగంగా కూకట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా కొండకింది పుష్ప రెడ్డి, వైస్-చైర్మన్ గా జి. ప్రకాష్ ముదిరాజ్ ను నియమించారు. వీరితో పాటు మరో 16 మంది పాలకవర్గ సభ్యులతో కూడిన జాబితాను ఏపీసి కార్యదర్శి రఘునందన్ రావు ప్రకటించారు. నూతన పాలక వర్గం నేటి నుండి రెండేళ్ల కాల వ్యవధిలో పని చేయనున్నారు. ఈ సందర్భంగాకూకట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా ఎన్నికైన కొండ కింది పుష్పారెడ్డి మంగళవారం బాలనగర్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందించాలని అన్నారు. నా కష్టాన్ని గుర్తించిన ప్రభుత్వం, నాకు ఈ పదవి బాధ్యతలు రావడానికి కృషిచేసిన కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్, ఇతర నాయకులకు, ప్రతినిధులకు కొండకింది పుష్ప రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆమె చెప్పారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో రోడ్డు ప్రారంభం



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ 128 డివిజన్ లోని భగత్ సింగ్ నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 28 లక్షలు మంజూరు చేయించి ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పండరి రావు, బల్ రెడ్డి, నాగా రాజు, సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, శివ మరియు మహిళ నాయకురాలు అంజలి యాదవ్, రజిని తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల కారణంగా చర్లపల్లి ఐజి కాలనీ ప్రధాన రహదారికి మరమ్మతులు





**-చర్ల పల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి రామ్మోహన్**

**ఉప్పల్ 24 ( ప్రజాజ్యోతి ప్రతినిధి)**

నిన్న రాత్రి కురిసిన వర్షానికి ఐజి కాలనీ వంతెన దగ్గర ఉన్న రోడ్డుకి ఇరువైపులా కల్వర్టులో నీటి ప్రెషర్ తట్టుకోలేక పైనుంచి నీరు రోడ్డుపైకి ప్రవహిస్తున్నది కావున స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ స్థానిక నాయకులు వెంటనే రంగంలోకి దిగి జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏఈ మరియు యుజిడి బృందంతో పనులు చేపట్టడం జరిగింది దీనివల్ల రోడ్డు 50 నుంచి 100 మీటర్ల రోడ్డు నది లాగా మారి రాకపోకలకు అంతరాయం కలిగి ప్రజలు ఉదయం నుంచి ఇబ్బందులు పడుతున్నారు కల్వర్టు లోని చెత్తాచెదారం జెసిబి సహాయంతో క్లీన్ చేయించి చుట్టుపక్కల ఉన్న చెట్లు మట్టి వ్యర్థాలను తొలగించి నాలాలో నీరు సాఫీగా పోవడానికి పనులు చేపట్టడం జరిగింది అదేవిధంగా వాహనదారులకు రోడ్డు దాటే సమయంలో ఇబ్బంది కలగకుండా బారికేడ్లు ఏర్పాటు చేయడం జరిగింది నీటి ఉధృతి తగ్గిన తర్వాత 50 నుంచి 100 మీటర్ల రోడ్డు ప్యాచ్ వర్క్ వేయిస్తానని ప్రజలకు తెలపడం జరిగింది మరి ఈరోజు కూడా వర్షం ఉంది కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి అని వారు తెలియజేశారు

# లోక్ అదాలత్ లో పెండింగ్ కేసులు పరిష్కరించుకోండి

- చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం
- డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 108 పరిష్కారం



**చేవెళ్ల సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి):** లోక్ అదాలత్ లో వాహనదారులు పెండింగ్ కేసులు ఉంటే పరిష్కరించుకోవాలని చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం అన్నారు. మంగళవారం చేవెళ్ల కోర్టు ఆవరణలో నిర్వహిస్తున్న లోక్ అదాలతో లో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 108 పరిష్కారం అయ్యాయని సీఐ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో బాధితులకు 2,93,000వేలు జరిమానాలు వేశామన్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ... ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి వాహనదారులపై నమోదైన కేసులను లోక్ అదాలత్ లో తక్కువ జరిమానాతో పరిష్కరించుకోవాలన్నారు. ఈ లోక్ అదాలత్ ఈనెల 28 వరకు కొనసాగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ శారదకు శుభాకాంక్షల వెల్లువ

- శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ జ్యోతి శ్రీనివాస్ నాయక్
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అమృత సాగర్



**యాచారం, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారదకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. మంగళవారం బుద్ధ భవన్ లో శారదను మాజీ ఎంపీపీ రమావత్ జ్యోతి శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు అమృత సాగర్ మర్యాదపూర్వకంగా కలసి సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో మహిళలు ఎక్కడో అక్కడ ఎప్పుడో అప్పుడు నిత్యం అనేక సమస్యలకు గురవుతూ ఇబ్బందులు పడుతున్నారని మహిళల సమస్యలు పరిష్కరించేలా దృష్టి సారించాలని చైర్మన్ కు వారు విన్నవించారు. ఇందుకు స్పందించిన చైర్మన్ మాట్లాడుతూ.. స్థానిక స్థాయి నుండి ప్రపంచ స్థాయి వరకు వివిధ అంతర్జాతీయ వేదికలలో రాష్ట్ర మహిళల ప్రాతినిధ్యం పెంచడంలో రాష్ట్ర మహిళా కమీషన్ ది ప్రధాన పాత్ర అన్నారు. మహిళల హక్కులను పరిరక్షిస్తూనే వారి పట్ల ఉన్న వివక్షను తొలగించడంతోపాటు మహిళల అభ్యున్నతికి కమిషన్ మెరుగైన సేవల్ని చేపడుతుందన్నారు. అత్యాచార రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.


# అండర్ 14 ఖో ఖో లో మోడల్ స్కూల్ విద్యార్థులకు ద్వితీయ బహుమతి

- జిల్లా స్థాయికి ముగ్గురు విద్యార్థినిలు సెలెక్ట్



**చేవెళ్ల సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి):** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో షాబాద్ మండలంలో పిఆర్ఎం స్టేడియంలో అండర్ 14 ఖో ఖో పోటీలు నిర్వహించారు. ఈ అండర్ 14 ఖో ఖో పోటీలో శంకర్పల్లి చేవెళ్ల షాబాద్ మూడు మండలాల విద్యార్థులు పాల్గొన్నారు. షాబాద్ కు సంబంధించిన స్కూలు మొదటి బహుమతి పొందగా చేవెళ్ల మోడల్ స్కూల్ విద్యార్థులు ద్వితీయ బహుమతిని సాధించారు. సాధించిన షీల్డ్ ను మంగళవారం విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపాల్ చిన్నపు రెడ్డికి అందించారు. ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులను ప్రిన్సిపల్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... క్రీడలు విద్యార్థుల జీవితాలలో ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు. క్రీడల వలన ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడలు మానసిక శారీరక దృఢత్వానికి దోహదపడతాయన్నారు. క్రీడలలో గెలుపోటములు సమానంగా స్వీకరించాలన్నారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లా స్థాయిలో జరిగే ఖో ఖో పోటీలకు స్కూల్ నుండి మీనా నందిని స్నేహిత ముగ్గురు విద్యార్థినిలు ఎంపిక కావడం గర్వకారణం అని పాఠశాల పిడి ఆంజనేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల ప్రత్యేక అధికారికి సమ్మె నోటీస్ ను అందజేసిన మిషన్ భగీరథ కార్మికులు



**సంగారెడ్డి సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** రాయికోడ్ మండలంలో గల పంపాడు ప్రాజెక్టు మహాబాత్పూర్ ఫిల్టర్ హౌస్ మిషన్ భగీరథ కార్మికులు మంగళవారం మండల ప్రత్యేక అధికారి జగదీష్, ఎంపీడీవో గారికి మెమోరండం అందజేశారు. మండల ప్రత్యేక అధికారి జగదీష్ స్పందిస్తూ మీ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని కార్మికులకు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. గత సంవత్సరం వేతనాల కోసం బకాయి 3 నెలల 18 రోజుల వేతనాలు ఇవ్వకపోవడంతో, పలుమార్లు మిషన్ భగీరథ అధికారుల చుట్టూ, కార్యాలయాల చుట్టూ కొన్ని నెలల నుండి తిరిగిన తమ సమస్య పరిష్కారం కావడం లేదని, పలుమార్లు అధికారులు కార్మికులతో సమావేశాలు ఏర్పాటు చేసి త్వరలోనే వస్తాయని మాటలు చెప్పి మభ్య పెట్టడం తప్ప ఫలితం లేదని మిషన్ భగీరథ కార్మికులు తెలిపారు. వారం రోజుల మూగిసే లోగా పాత బకాయి వేతనాలు ఇవ్వని ఎడల నిరవధిక మెరుపు సమ్మె కార్యక్రమాన్ని చేపడతామని మండల అధికారులకు తెలియపరిచారు. మిషన్ భగీరథ మహాబత్పూర్ ఫిల్టర్ పంప్ హౌస్ ద్వారా మినీమం 40 గ్రామాలకు పైగా త్రాగునీరు అందుతుంది. కార్మికులు సమ్మెను ప్రారంభించినట్లయితే రాయికోడ్, మునిపల్లి మండల గ్రామాలలో త్రాగునీరు నిలిచిపోనుందని మిషన్ భగీరథ కార్మికులు తెలియజేశారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్టు కామినేని హాస్పిటల్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ వారి సౌజన్యంతో దేవుని పడకల్ గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం





**ప్రజాజ్యోతి సెప్టెంబర్24/ తలకొండపల్లి)** వర్షకాలం సీజనల్ వ్యాధులు గ్రామాలలో వ్యాపిస్తున్నాయి అని గ్రహించి ప్రజలందరూ బాగుండాలని రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం దేవుని పడకల్ గ్రామంలో మంగళవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్,ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.డాక్టర్ అఖిల్ డాక్టర్ అనిల్ కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో 207మందికి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ బిపి షుగర్ జలుబు దగ్గు వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల బారిన వారికి మందులు అందజేసీ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిబీ.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్ గ్రామ మాజీ ఎంపీటీసీ మూడవత్ రఘు నాయక్ మాజీ సర్పంచ్ శంకర్ నాయక్,కుమ్మరి మల్లేష్,వెంకటేష్, గణేష్, లింగయ్య,స్వామి గౌడ్, సత్యం నరసింహ, జంగయ్య,విజయ్ కుమార్, జంగయ్య, లక్ష్మయ్య,యాదయ్య, బాల కిష్టయ్య,అంజయ్య, రవి, దేవేందర్,మహేష్, రాజు,సాయి నాయక్, అశోక్ గౌడ్,బుచ్చిబాబు, వినోద్ కుమార్ శ్రీశైలం, అఖిల్,గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అదృశ్యమై యువకుడు శవమై తేలాడు

**కల్హేర్ 24 సెప్టెంబర్ ప్రజాజ్యోతి** సంగారెడ్డి జిల్లా లోని కల్హేర్ మండలం లో కనిపించకుండా పోయిన వ్యక్తి చెరువులో శవమై తేలాడు. సిర్గాపూర్ పోలీసులు తెలిపిన వివరాలు.. సిర్గాపూర్కు చెందిన శేఖర్ మతిస్థిమితం కోల్పోయి మూడు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దాంతో మిస్సింగ్ నమోదయింది. గ్రామానికీ దగ్గర లోని సఖి చెరువులో శవమై కనిపించిన వ్యక్తి తప్పిపోయిన శేఖర్ గుర్తించారు. మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి తరలించినట్లు పోలీస్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి తెలిపారు.



# నల్సార్ యూనివర్సిటీ 21వ స్నాతకొత్సవనికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాక





**-మేడ్చెల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ గౌతం ఏర్పాట్లు**

**ఉప్పల్ 24 ( ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మల్కాజిగిరి జిల్లా లోని నల్సార్ యూనివర్సిటీ 21వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ విచ్చేయుచున్న సందర్భంగా అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ విసి హాల్ లో నిర్వహించిన సమీక్షా సమావేశానికి అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డిలతో కలిసి కలెక్టరు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఈ నెల 28న నల్సార్ యూనివర్సిటీ 21వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా భారత రాష్ట్రపతి విచ్చేయున్న సందర్భాన్ని పురస్కరించుకొని సంబంధిత శాఖల అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రాష్ట్రపతి ప్రత్యేక విమానంలో జిల్లాలోని హకీంపేట్ ఎయిర్పోర్టుకు ముందుగా చేరుకొంటారని అక్కడ అవసరమైన ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు కలెక్టరు సూచించారు. నల్సార్ యూనివర్సిటీలో నిర్వహించే కార్యక్రమంలో ప్రతి విభాగానికి ఒక అధికారిని నియమిస్తూ ఏర్పాట్లను పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని కీసర ఆర్డీఓను సూచించారు. రోడ్లు మరమ్మత్తులు, రెడ్ కార్పెట్లు, నిరంతరాయ విద్యుత్తు, పుష్పలంకారణ, వైద్య శిబిరాలు, అంబులెన్సు, సీటింగ్, మొబైల్ టాయిలెట్స్, పాసులు వంటి ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేస్తుకుంటూ సకాలంలో పనులు పూర్తి చేయాలని కలెక్టరు ఆదేశించారు. నల్సార్ యూనివర్సిటి అధికారులను సమన్వయం చేస్తుకుంటూ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఏలాంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను పరిశీలిస్తూ పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టరు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా అధికార యంత్రాంగం అవసరమైన జాగ్రత్తలు, చర్యలు తీసుకోవాలని అలాగే భారత రాష్ట్రపతి తిరిగి వెళ్ళే వరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు కలెక్టర్ గౌతమ్ చేశారు. ఈ సమావేశంలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, అర్ అండ్ బి జిల్లా అధికారి శ్రీనివాసులు, పోలీసు, వైద్య, విద్యుత్తు, పర్యాటక శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి నియోజకవర్గం గ్రామ ప్రజలకు లయన్స్ క్లబ్ సేవలు మరువలేనివి





**-కమిటీ సభ్యులు రూరల్ క్లబ్ లకే ఆదర్శం లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు**

**-రీజియన్ చైర్మన్ తేప్ప శ్రీను**

**-నిరుపేదలకు సేవలందించడమే లక్ష్యంతో ఏర్పడ్డ లైన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అని రీజియన్ చైర్మన్ తిప్ప శ్రీను అన్నారు**

**.(ప్రజా జ్యోతి సెప్టెంబర్24/ తలకొండపల్లి)**

మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో లైన్స్ క్లబ్ సభ్యులు కీర్తిశేషులు కొత్త శంకరయ్య గారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ జనార్దన్ రెడ్డి క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి గారితో కలిసి రీజియన్ చైర్మన్ ప్రారంభించారు. లైన్స్ క్లబ్ అంతర్జాతీయ స్థాయిలో అగ్రభాగన ఉంటుందని రీజియన్ చైర్మన్ తేప్ప శ్రీను అన్నారు. సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న సమయంలో మెగా హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ శిబిరంలో డాక్టర్ల బృందం వి. దామోదర్ రెడ్డి, డాక్టర్ కృష్ణ, డాక్టర్ సి. వెంకట్ రెడ్డి, కంటి వైద్యులు ఎం చంద్రశేఖర్, ల్యాబ్ టెక్నీషియన్ డాక్టర్ సంపత్ ల ఆధ్వర్యంలో యశోద ఆసుపత్రి వైద్యుల బృందం డాక్టర్ మానస రెడ్డి,డాక్టర్ అమీరా,మార్కెటింగ్ మేనేజర్ శ్రీధర్,డెంటల్ డాక్టర్ స్నేహలత రెడ్డి,కొత్త శంకరయ్య కుటుంబ సభ్యులు లయన్ కొత్త సాయి కళ్యాణ్,లయన్ కొత్త సాయి రాధాకృష్ణ, రాజేష్,గీతా,క్యాంపుల చైర్మన్ ఓంకారం, అంజిరెడ్డి, పాల్గొన్నారు. ఈ శిబిరంలో 250 మంది టు డి ఈకో పరీక్షలు 250 మందికి కార్డియాల్ పరీక్షలు 300 మందికి జనరల్ పరీక్షలు 50 మందికి ఉచిత కంటి వైద్య శిబిరాలకు సంబంధించి పరీక్షలు చేసినట్లు పిఆర్ఓ పాషా తెలిపారు. రక్తదాన శిబిరం విజయవంతం తలకొండపల్లి మండల కేంద్రంలో స్థానిక ఎంఈ ఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని లైన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ తేప్ప శ్రీను, జోన్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి లు సందర్శించి క్యాంపులో రక్తదానం చేసిన యువతి యువకులను ఆయన అభినందించారు. లైన్స్ క్లబ్ సభ్యులు ,శేఖర్ రెడ్డి, కర్నాటి కొండల్ రెడ్డి, లైన్స్ కార్యదర్శి దోనాదుల మహేష్,కోశాధికారి గుజ్జరి నరసింహ,మోహన్ రెడ్డి, పండుగ అంజయ్య, రక్తదాత మిట్టపల్లి అంజయ్య, వెంకట్, బాలకృష్ణ, జూలూరు రమేష్, క్లబ్ పిఆర్ఓ పాషా తదితరులు పాల్గొన్నారు

# పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్య పరీక్షల్ని వినియోగించుకోవాలి

**- ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఎంపీఓ శ్రీలత**

**- స్వచ్ఛత హి సేవలో భాగంగా కార్మికులకు ఆరోగ్య పరీక్షలు**

**- 5 క్లస్టర్లలో ఒక్కో రోజు కార్మికుల కుటుంబాలకు పరీక్షలు**



**యాచారం, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):**

నిత్యం గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తున్న పారిశుధ్య కార్మికుల కుటుంబాలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఎంపీఓ శ్రీలత మంగళవారం పేర్కొన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికుల కుటుంబాలకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని 24 గ్రామాలను 5 క్లస్టర్లుగా విభజించి ఒక్కో రోజు ఆయా గ్రామాల్లో పారిశుధ్య కార్మిక కుటుంబాలకు వైద్య ఆరోగ్య పరిక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాగా మంగళవారం 1వ క్లస్టర్ లో మాల్, మంతన్ గౌరెల్లి, నల్లవెల్లి, తమ్మలోనిగుడా, కేసీ తండాల్లో వైద్య బృందం పరీక్షలు నిర్వహించారని అన్నారు. ఈనెల 26న 2వ క్లస్టర్ గుణగల్, గడ్డమల్లయ్యగూడ, తులేఖుర్దు, ధర్మన్నగూడలో వచ్చేనెల 1న 3వ క్లస్టర్ లో యాచారం, తక్కల్లపల్లితండా, చౌదర్పల్లి, చింతపట్ల, మొండిగౌరెల్లి, 3న 4వ క్లస్టర్లోని కొత్తపల్లి, మల్కీజుగూడ, మేడిపల్లి, నానక్ నగర్, తక్కల్లపల్లి, 6న 5వ క్లస్టర్లో అయ్యవారిగూడెం, కురుమిద్ద, నందివనపర్తి, నజ్దిక్ సింగారం, తాడిపర్తిలలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడునని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# నగర అభివృద్ధికి పాటుపడతా

**- బోడుప్పల్ నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్.**

**- ఒకటో డివిజన్లో పర్యటించిన నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ,కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్.**



**మేడిపల్లి (ప్రజాజ్యోతి) :**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్లో మేయర్ తోటకూర అజయ్ యాదవ్,స్థానిక కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ తో కలిసి ద్వారకా నగర్ ఫేజ్ 1 లో స్థానిక సమస్యలపై పర్యటించారు. ఈ మేరకు మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ స్థానిక లో ఉన్నటువంటి ఎలాంటి సమస్యలు ఉన్న కార్పొరేటర్ కి తెలిపితే త్వరగా పూర్తయ్యాలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త కిషోర్ గౌడ్, కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

# నిండు వర్షం లో కూడా ట్రాఫిక్ నియంత్రణ కోసం నిబద్దతతో పని చేస్తున్న సిబ్బంది



**ఉప్పల్ 24 ( ప్రజాజ్యోతి ప్రతినిధి)**

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఈరోజు ఉప్పల్ పరిధిలోని రోడ్లను స్వయంగా పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది మరియు అధికారులతో కలిసి ట్రాఫిక్ తీరును పర్యవేక్షించారు. రోడ్లమీద నీరు అధికంగా చేరిన చోట వాహనదారులు ఇబ్బందులు పడకుండా మరియు ట్రాఫిక్ జాములు వంటి వాటిని మెరుగుపరచడానికి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఉప్పల్ నుంచి బోడుప్పల్ వరకు గల రోడ్లను కమిషనర్ స్వయంగా పరిశీలించి రోడ్ల పరిస్థితిని సమీక్షించారు . నిండు వర్షంలో కూడా రోడ్ల మీద ట్రాఫిక్ నియంత్రణ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న ట్రాఫిక్ సిబ్బందిని కమిషనర్ అభినందించారు.

## మహిళాలకు ఆపదలో అస్త్రా లు



**కల్హేర్ 24 సెప్టెంబర్ ప్రజాజ్యోతి**

ఉమ్మడి మెదక్ సంగారెడ్డి జిల్లాలో పోకిరీలు రెచ్చిపోతున్నారు. జిల్లాలో ఎక్కడో ఒకచోట అత్యాచారాలు, లైంగిక వేధింపు కేసులు నమోదవుతూనే ఉన్నాయి. వీటికి చెక్ పెట్టేందుకు పోలీసు అధికారలు చర్యలు చేపట్టారు. అత్యవసర సమయాల్లో మహిళాలకు రక్షణ గా టోల్ ఫ్రీ నంబర్లను, యాప్లను పోలీసు అధికారులు తీసుకొచ్చారు. చైల్డ్ హెల్ప్లైన్-1098, షీ టీం-8712657963, భరోసా-08457293098, మహిళా హెల్ప్ లైన్-181, మిషన్ పరివర్తన-14446, పోక్సో ఈ బాక్స్, 112 యాప్ల ఉన్నాయి. సందర్శించండి వేటిని ఉపయుగించండి అని పోలీసు అధికారులు తెలియజేసారు

# మొక్కల పెంపకం మరింత బేషుగ్గా ఉంది



- పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ అధికారులు
- ఉపాధి హామీ పథకంలో మొక్కల పెంపకం పరిశీలన
- మొక్కల్లో రకాలు, పరిమాణం కోసమే పైలెట్ సర్వే
- కార్బన్ క్రెడిట్ ద్వారా ఆదాయం సమకూర్చుకునే అవకాశం

**యాచారం, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):**

మండలంలో ఆయా గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా చేపట్టిన మొక్కల పెంపకం మరింత బేషుగ్గా ఉందని రాష్ట్ర ప్రభుత్వ కమిషనర్ అండ్ పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ అధికారులు అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలోని గున్గల్, గడ్డమల్లయ్యగూడ, చౌదర్పల్లి, యాచారం గ్రామాలలో పైలెట్ సర్వే కోసం అవెన్యూ, హార్టికల్చర్, బృహత్ పల్లె ప్రకృతి వనం, పల్లె ప్రకృతి వనం, కమ్యూనిటీ



ప్లాంటేషన్ లలో చేపట్టిన వివిధ మొక్కల పెంపకాన్ని రాష్ట్ర ప్రభుత్వ కమిషనర్ అండ్ పంచాయతీరాజ్, రూరల్ డెవలప్మెంట్ అధికారులు.. ఐరా ఎకలాజికల్ సొల్యూషన్స్ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. మొక్కల పెంపకంలో వాతావరణంలో వెలువడిన ఆక్సిజన్ తో పాటు నాటిన మొక్కల రకాలు, చెట్ల పరిమాణం, ఇతర అన్ని విషయాల సేకరణ కోసమే పైలెట్ సర్వే నిర్వహిస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు. సర్వే ఆధారంగా ఉద్యానవన తోటల్లో మొక్కల పెంపకాన్ని చేపట్టిన యాజమాన్యాలకు కార్బన్ క్రెడిట్ ద్వారా ఆదాయం సమకూర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ శరత్ బాబు, శిల్ప, ఆకృతి, విధిప్త, ఇతర అధికారులతో పాటు ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఏపీ డి సక్రియ నాయక్, ఈసీ శివశంకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రజా పాలనలో దళిత రైతులపై దాడులు



-ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బి.ఎస్.పి పార్టీ అధ్యక్షులు గ్యార మల్లేష్

**అబ్దుల్లాపూర్ మెట్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)**

ప్రజా పాలనలో దళిత రైతుల ప్రాణాలకు రక్షణ కరువైందని, దళిత రైతులపై భౌతిక దాడులకు పాల్పడడం హేయమైన చర్య అని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు గ్యార మల్లేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం పిగ్లీపూర్ గ్రామంలో మంగళవారం తీవ్ర ఉద్రిక్తత చోటు చోటుచేసుకుందని, పిగ్లిపూర్ గ్రామ సర్వే నం 17 ప్రభుత్వ భూమి అని,ఈ భూమిలో దళితులకు గతంలో పట్టాలు ఇవ్వడం జరిగిందని, ఈ ప్రభుత్వ భూమిలో మెరుగు గోపాల్ యాదవ్ అతని అనుచరులు కబ్జా చేసి వెంచర్ చేస్తుండగా అడ్డుకున్న దళిత రైతులను మెరుగు గోపాల్ యాదవ్ గుండాలను పంపి దళిత రైతులపై కర్రలు, రాళ్లతో దాడులు చేయించారని,ఈ దాడిలో దళిత



రైతులు తీవ్రంగా గాయపడ్డారన్నారు. దళిత రైతులపై అక్రమ దాడులకు పాల్పడిన భూ కబ్జా గుండాలపై కఠిన చర్యలు తీసుకోనీ వారిపై ల్యాండ్ గ్రాఫింగ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దళితుల భూములు దళితులకే దక్కేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కమిటీ తరపున డిమాండ్ గ్యార మల్లేష్ డిమాండ్ చేశారు.

# సమాజం లో అన్ని వర్గాలకు సత్వర న్యాయం అందించేది పోలీస్ ఉద్యోగం





**-నూతన అధికారులు విధి నిర్వహణకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలి**

**-ఫ్రెండ్లీ పోలీసింగ్ భావనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి**

**-సి పి సుదీర్ బాబు**

**ఉప్పల్ 24 ( ప్రజాజ్యోతి ప్రతినిధి)**

తెలంగాణ పోలీసు శాఖలో నూతనంగా ఎంపికై శిక్షణలో ఉన్న 56 మంది ట్రైనీ సబ్ ఇన్స్పెక్టర్ అధికారులకు కమిషనర్ సుధీర్ బాబు రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో దిశానిర్దేశం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ ట్రైనీ సబ్ ఇన్స్పెక్టర్ అధికారులకు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు వ్యవస్థ యొక్క ప్రాధాన్యత, గొప్పదనాన్ని వివరించి, పలు విలువైన సూచనలు ఇచ్చారు. పోలీసు శిక్షణ జీవితంలో గొప్ప అవకాశం అని, శిక్షణ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, శిక్షణాధికారులు, అధ్యాపకులు నేర్పే అంశాలను శ్రద్ధాసక్తులతో నేర్చుకోవాలని సూచించారు. నూతన నేర న్యాయ చట్టాల పైన పూర్తి స్థాయి పరిజ్ఞానం, అవగాహన పెంచుకోవాలని, తద్వారా విధి నిర్వహణ సులభతరం అవుతుందని పేర్కొన్నారు. పోలీసు ఉద్యోగం ద్వారా సమాజంలో వివిధ వర్గాల ప్రజలకు సత్వర న్యాయం అందించే గొప్ప అవకాశం లభిస్తుందని, అది గొప్ప సంతృప్తిని ఇస్తుందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో నిబద్ధతతో వ్యవహరించాలని, పౌరసేవలకు అంకితం కావాలని, పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించాలని సూచించారు. ప్రజలతో మమేకమై పని చేయాలని, బాధితులు ధైర్యంగా స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసే విధంగా పని వాతావరణం ఉండాలని సూచించారు. సివిల్ వివాదాలకు దూరంగా ఉండాలని, పోలీస్ స్టేషన్కు వస్తే న్యాయం జరుగుతుందనే ఫ్రెండ్లీ పోలీసింగ్ భావనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా పని చేయాలని, కింది స్థాయి సిబ్బందితో స్నేహపూర్వకంగా మెలగాలని, కలసికట్టుగా పని చేస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ ఇందిర, ఎసిపి నరేందర్ గౌడ్, ఎసిపి రమేష్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్యమ్ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి తోనే సాధ్యము




**-మేడ్చెల్ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్**

**ఉప్పల్ 24 ( ప్రజా జ్యోతి ప్రతినిధి)**

మేడ్చల్ మున్సిపల్ జనరల్ బాడీ మీటింగ్ కి హాజరైన తర్వాత మీడియాతో మాట్లాడిన మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ గ్రామాలలో ఉండే సమస్యలు సర్పంచ్లకి వార్డు మెంబర్లకు మున్సిపాలిటీలలో ఉండే సమస్యలు కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు తెలిసినంతగా ఎమ్మెల్యేలకు, ఎంపీలకు తెలిసే అవకాశం ఉండదు. నిత్యం ప్రజల మధ్య ఆ వార్డులోనే ఉంటూ సమస్యలను ప్రతిక్షంగా చూసేవారు వీరు. కానీ స్థానిక సంస్థలకు నిధులు లేకపోవడం వల్ల అనుకున్న స్థాయిలో ప్రజా సమస్యలు తీర్చలేక పోతున్నారు. ఒకవేళ నిధులు ఖర్చుపెట్టినప్పటికీ బిల్లులు రాక కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో నిధుల కొరత, ఖర్చు చేసిన నిధులు డబ్బులు రాక పనులు ఆలస్యం అవుతున్నాయి. టెండర్లు పిలిస్తే కూడా ఎవరూ రావడం లేదు. ప్రభుత్వం దీని మీద దృష్టి పెట్టి పాత బకాయిలు విడుదల చేయాలి. స్థానిక సంస్థలకు సంబంధించిన నిధులన్నీ విడుదల చేయాలని కోరుతున్నాము. గ్రామ స్వరాజ్యం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పట్టణాల అభివృద్ధిని మాట్లాడుతున్నాము మాటలు కాదు చేతల్లో అమలు కావాలంటే దృష్టి పెట్టాల్సిన అవసరమ్ ఉంది. రూపాయి ఖర్చు కాకుండా అద్దంలాగా ఉండాలంటే అయ్యే పని కాదు. ఖచ్చితంగా నిధులు ఇస్తేనే ఇవి బాగుపడే ఆస్కారం ఉంటుంది. ఈ మధ్యకాలంలో హైదరాబాద్ చుట్టుపక్కల పట్టణం విస్తరిస్తున్న క్రమంలో కొత్తగా ఏర్పడుతున్న ఏరియాలో చెరువులు పొల్యూట్ అయ్యాయి. డ్రైనేజీ పైపుల వ్యవస్థ లేకపోవడం వల్ల ఉన్న డ్రైవజ్ అంతా చెర్లల్లకే రావడం వల్ల మంచినీళ్లలా ఉన్న చెరువులు మురికి కూపాలుగా మారాయి. ఈగలు, దోమలు, గుర్రపుడెక్కలతో దుర్మార్గమైన వాసన మధ్యలో విలవిలలాడుతున్నారు. హైడ్రా పేరిట ఎంత చేసినప్పటికీ కూడా వీటి మీద ప్రభుత్వం దృష్టి పెట్టకపోతే పట్టణాలలో రోగాలు పెరిగి అనారోగ్యం పెరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం భేషజాలకు పోకుండా ఇలాంటి వాటి మీద దృష్టి పెట్టాలని కోరుతున్నాను.

# మృతి చెందిన రైతు కుటుంబానికి ఆర్థిక సాయం

**యాచారం, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):**

పాడి రైతు కుటుంబానికి అండగా ఉంటామని మదర్ డైరీ మేనేజర్ పి. వెంకటయ్య అన్నారు. మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామానికి చెందిన పాడి రైతు కళ్లేపల్లి లింగమయ్య గత మూడు రోజులక్రితం అనారోగ్యంతో మరణించాడు. గ్రామ మదర్ డైరీ చైర్మన్ బందే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం డైరీ తరుపున 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. పాడి రైతుందరికి ఎల్లప్పుడూ మదర్ డైరీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జంగయ్య,



సొసైటీ డైరెక్టర్లు నర్సింహా, బైకని శ్రీనివాస్, వీరయ్య, శంకరయ్య తదితరులున్నారు.

## ఇంజనీరింగ్, డిగ్రీ విద్యార్థులకు గుడ్ న్యూస్



**ఉప్పల్ 24 ( ప్రజాజ్యోతి ప్రతినిధి)**

ఇంజనీరింగ్, డిగ్రీ విద్యార్థులకు గుడ్ న్యూస్ బ్యాంకింగ్, ఫైనాన్స్, సర్వీసెస్, బీమా రంగాల్లో ఇంజనీరింగ్, డిగ్రీ విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఏడాది 10 వేల మందికి నైపుణ్య శిక్షణ ఇచ్చేలా దేశంలో తొలిసారిగా ఓ కోర్సును తీసుకొస్తోంది. దీనిని రేపు (బుధవారం) సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారు. 18 ఇంజనీరింగ్, 20 డిగ్రీ కాలేజీల్లో అమలు చేసి కోర్సు పూర్తైన వారికి సర్టిఫికెట్, ఇంటర్న్ షిప్ తో పాటు ఉద్యోగమూ పొందేలా చూస్తారు.

# 600 గజాల ఇంటి స్థలం ధ్రువపత్రాలు అందజేత

**-సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రముఖ కిన్నెర వాయిద్య కారుడు పద్మశ్రీ దర్శనం మొగిలయ్య ఇంటి స్థలం ధ్రువపత్రాలను అందజేశారు. ప్రభుత్వం హయత్ నగర్ లో 600 చ. గజాల స్థలాన్ని కేటాయించగా, అందుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి సీఎం అందించారు. స్థలం పత్రాలను అందించినందుకు ఈ సందర్భంగా కిన్నెర మొగిలయ్య నూతన ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నిధుల సమీకరణలో ఎవెక్సియా లైఫ్‌కేర్ లిమిటెడ్

**– కన్వర్టిబుల్ వారెంట్ల ద్వారా నిధుల సేకరణకు ఆమోదం**

**జూబ్లీహిల్స్, సెప్టెంబర్24(ప్రజాజ్యోతి) :**

రసాయనాలు, వ్యవసాయోత్పత్తులు, ఇతర వినియోగ వస్తువుల ఉత్పత్తుల్లో అగ్రగామిగా నిలిచిన ఎవెక్సియా లైఫ్‌కేర్ లిమిటెడ్ రూ.24కోట్ల కన్వర్టబుల్ వారెంట్ల జారీకి ఆమోదం తెలిపినట్లు ప్రకటించిందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కంపెనీ ధర రూ. 3.60/- వారెంట్‌కి మొత్తం రూ. 86.40కోట్లు ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా, కంపెనీ సభ్యులు ఇతర నియంత్రణ అధికారుల ఆమోదానికి లోబడి నిధుల సమీకరణకు బోర్డు ఆమోదించిందని పేర్కొన్నారు. 9జూలై2022న జరిగిన కంపెనీ వార్షిక సాధారణ సమావేశంలో విదేశీ కరెన్సీ కన్వర్టిబుల్ బాండ్ల జారీని ఆమోదించినట్లు కంపెనీ ప్రకటించిందని గుర్తుచేశారు. బోర్డు నిబంధనల ప్రకారం 25 బాండ్‌లను ఈక్విటీ షేర్లుగా మార్చడాన్ని పరిశీలించి ఆమోదించిందని, 17జూన్ 2024న జరిగిన సమావేశంలో డైరెక్టర్ల బోర్డు కూడా ఎఫ్ సిసిబి ఇష్యూ నిబంధనలు షరతుల ప్రకారం 75 బాండ్లను ఈక్విటీ షేర్లుగా మార్చడాన్ని పరిశీలించి ఆమోదించిందని తెలిపారు. ఇంతకుముందు, ఎవెక్సియా లైఫ్‌కేర్ లిమిటెడ్ ఇంగ్లాండ్, వేల్స్ కోసం రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌తో నమోదు చేయబడిన ఎవెక్సియా లైఫ్‌కేర్ లిమిటెడ్ అనే అనుబంధ కంపెనీని విలీనం చేసినట్లు ప్రకటించిందని పేర్కొన్నారు. ఇంగ్లాండ్ వేల్స్ కోసం రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ దీని కోసం సర్టిఫికేట్ ఆఫ్ ఇన్కార్పొరేషన్ జారీ చేసిందని, ఎవెక్సియా లైఫ్‌కేర్ ఆఫ్రికాలో పాథాలజీ ల్యాబ్‌లను ఏర్పాటు చేయడానికి కొత్త అనుబంధ సంస్థను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు.

## ఘనంగా మాజీ సర్పంచ్ గృహంలో భజన

**-మండలి భక్తులు భజన కార్యక్రమం**



**జహీరాబాద్, సెప్టెంబర్ 24( ప్రజా జ్యోతి న్యూస్ )**

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం మేదపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ గృహంలో సోమవారం సాయంత్రం గ్రామ హనుమాన్ భజన మండలి భక్తులు మరియూ దుర్గామాత భజన మండలి భక్తురాలు భజన కార్యక్రమం చేపట్టడం జరిగింది. వారి వంశ పెద్దల ఆత్మశాంతి కోసం ఇట్టి అధ్యాత్మిక కార్యక్రమం చెయ్యడం జరిగింది. భజన మానవ జీవితం లో భగవంతుడి పట్ల ఎంతో భక్తి ఆధ్యాత్మి కత మరియూ సంతోషం దయ ప్రేమ చూపే మార్గాలనీ చూపిస్తాయని భజన కార్యక్రమం వల్ల మానవులలో దేవుడి పట్ల భక్తి భావన పెరిగి సుఖ శాంతులతో సోదర భావంతో గడుపుతారని ఇట్టి దైనందింత జీవితంలో భజన అనే భక్తి కార్యక్రమంతో కర్మలను తొలగించుకొని భగవంతుడిని చేరుకో వచ్చని నిత్యం భజన అనే కార్యక్రమంతో భగవనామస్మరణ దైవ కార్యక్రమాలతో శారీరకంగా ఆరోగ్యంగా ఉండటంతో పాటు భగవంతుడి యందు భక్తితో లీనమై సుఖ సంతోషాలతో దైనందిన జీవితం గడపొచ్చనీ భజనలోని మాధుర్యం భక్తులకె ఎరుక అని సనాతన దర్మంలో భగవన్నామ స్మరణలో భాగంగా భజన అనే కార్యక్రమం ద్వారా కుడా భగవంతుడిని ఆరాధిస్తు భగవంతుడి కృప కటాక్షాలు పొందవచ్చు అని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

# చిల్కానగర్ డివిజన్ లో 2 కోట్ల 90 లక్షల వ్యయంతో సి సి రోడ్డు పనుల శంకుస్థాపన





**ఉప్పల్ 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

40 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన చిల్కానగర్ డివిజన్లోని కళ్యాణ్పురి మెయిన్ రోడ్డు టర్నింగ్ పాయింట్ హోటల్ నుండి టీచర్స్ కాలనీ వరకు సుమారు 1.5 కిలోమీటర్ల పొడవు సుమారు 2 కోట్ల 90 లక్షల వ్యయంతో సిఆర్ఎంపి సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి అదేవిధంగా చిల్కానగర్ గవర్నమెంట్ స్కూల్ పక్కన పాండు వీధిలో అదేవిధంగా మస్జిద్ వీధిలో నూతన సిసి రోడ్లను మరియు ఉప్పల్ గౌడ సంఘం స్మశానవాటికలో కాంపౌండ్ వాల్, గేట్ మరియు బోరుకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది అనంతరం శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో గత మూడు సంవత్సరాల నుండి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని ,ప్రజల సౌకర్యార్థం దశలవారీగా అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని చిల్కానగర్ డివిజన్లో ప్రణాళికాబద్ధంగా కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు అదేవిధంగా ఇందిరానగర్ మర్రిచెట్టు ప్రాంతంలో బ్లైండ్ కరవ్ కూడా రోడ్డు వెడల్పు చేసి ప్రజలకు సౌకర్యార్థంగా ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇదే కాకుండా ప్రజల అభ్యర్థన మేరకు పలు వీధుల్లో సీవరేజ్ లైన్లు మరియు సిసి రోడ్ల పనులను కూడా దశలవారీగా పూర్తి చేస్తానని తెలిపారు, అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ డివిజన్ ని ప్రణాళిక బద్ధంగా ముందుచూపుతో పనులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని అభినందించారు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రోత్సాహంతో వారి సహకారంతో డివిజన్ ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని అభివృద్ధిలో వారి సహకారం నిధుల సేకరణలో వారు చిలుకానగర్ డివిజన్ పై ప్రత్యేక చొరవ చూపించి చిల్క నగర్ డివిజన్ కి పెద్ద పీఠం వేస్తున్నందుకు వారికి మరొక్కసారి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో ఈ ఈ నాగేందర్, యె ఈ రాజ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వి బి నరసింహ, ఎదుల కొండల్ రెడ్డి, పల్లె నర్సింగ్ రావు, కోకుండా జగన్, పల్లె రాజ్ కుమార్, బాణాల నారాయణరెడ్డి, మాస శేఖర్, పిట్టల నరేష్, ఈరేలి రవీందర్ రెడ్డి, జల్లి మోహన్ , ముద్దం శ్రీనివాస్ యాదవ్, ఫోటో బాలు, బాల్ రెడ్డి ,రామాంజనేయులు, పరమేష్, రమేష్ గౌడ్, బలరాం, యాదగిరి ,పోచయ్య, బాలేందర్ షఫీ , హనీఫ్,గౌస్, నర్సింగ్ నేత,కుమార్, తిరుపతి, బొమ్మల శ్రీకాంత్, ప్రవీణ్, అబ్బో భాయ్, సుందర్, మహమ్మద్ ,బాబా, రాజు, మహిళ నాయకురాలు షేనాజ్, అనసూయ, కాలనీ మరియు గౌడ సంఘం అసోసియేషన్ సభ్యులు బజార్ జగన్, సూపర్ కృష్ణరంగ భాస్కర్ నవీన్ బింగి జగదీష్, పాండు, అల్తాఫ్, వికాస్, శివరామరాజు, రాజు యాదవ్, వివిధ పార్టీ నాయకులు దాసరి కృష్ణ, బురుగుల రమేష్, బాలచందర్, సింగ్ ఈ స్వామి యాదవ్, డాక్టర్ అశోక్, చోటే, బస్తీ వాసులు ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నూతన అధికారులు విధి నిర్వహణకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలి సీపీ సుధీర్ బాబు ఐపిఎస్

**-ఫ్రెండ్లీ పోలీసింగ్ భావనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి**

**హైదరాబాద్ ప్రజా జ్యోతి ప్రతినిధి**




తెలంగాణ పోలీసు శాఖలో నూతనంగా ఎంపికై శిక్షణలో ఉన్న 56 మంది ట్రైనీ సబ్ ఇన్స్పెక్టర్ అధికారులకు కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో దిశానిర్దేశం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ ట్రైనీ సబ్ ఇన్స్పెక్టర్ అధికారులకు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు వ్యవస్థ యొక్క ప్రాధాన్యత, గొప్పదనాన్ని వివరించి, పలు విలువైన సూచనలు ఇచ్చారు. పోలీసు శిక్షణ జీవితంలో గొప్ప అవకాశం అని, శిక్షణ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, శిక్షణాధికారులు, అధ్యాపకులు నేర్పే అంశాలను శ్రద్ధాసక్తులతో నేర్చుకోవాలని సూచించారు. నూతన నేర న్యాయ చట్టాల పైన పూర్తి స్థాయి పరిజ్ఞానం, అవగాహన పెంచుకోవాలని, తద్వారా విధి నిర్వహణ సులభతరం అవుతుందని పేర్కొన్నారు. పోలీసు ఉద్యోగం ద్వారా సమాజంలో వివిధ వర్గాల ప్రజలకు సత్వర న్యాయం అందించే గొప్ప అవకాశం లభిస్తుందని, అది గొప్ప సంతృప్తిని ఇస్తుందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో నిబద్ధతతో వ్యవహరించాలని, పౌరసేవలకు అంకితం కావాలని, పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించాలని సూచించారు. ప్రజలతో మమేకమై పని చేయాలని, బాధితులు ధైర్యంగా స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసే విధంగా పని వాతావరణం ఉండాలని సూచించారు. సివిల్ వివాదాలకు దూరంగా ఉండాలని, పోలీస్ స్టేషన్ కు వస్తే న్యాయం జరుగుతుందనే ఫ్రెండ్లీ పోలీసింగ్ భావనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా పని చేయాలని, కింది స్థాయి సిబ్బందితో స్నేహపూర్వకంగా మెలగాలని, కలిసికట్టుగా పని చేస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ ఇందిర, ఎసిపి నరేందర్ గౌడ్, ఎసిపి రమేష్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హోంగార్డుల సమస్యలపై మంత్రి శ్రీధర్ బాబుకు వినతి





**-మరణిస్తే ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్థిక సహాయం అందడంలేదు**

**-ఎస్.పి.ఏ 2017 ఉత్తర్వులను అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి**

**-హోంగార్డుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుప్పాల అశోక్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ శాఖకు అనుబంధంగా విధులు నిర్వహిస్తున్న హోంగార్డుల కష్టాన్ని గుర్తించి, వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర హోంగార్డుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుప్పాల అశోక్ కోరారు. హోంగార్డుల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుతో పాటు డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ కి, హోంగార్డ్స్ చైర్మన్, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిలకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. హోంగార్డులు అనేక సమస్యలతో బాధపడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి నేటి వరకు అనేకమంది అధికారులకు ప్రజా ప్రతినిధులకు హోంగార్డుల ప్రధాన సమస్యలపై వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు. చాలామంది హోంగార్డులు అనారోగ్య కారణాలతో మరణిస్తున్నారని, వారికి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి ఆర్థిక సహాయ సహకారాలు అందడం లేదన్నారు. కావున ఆరోగ్య భద్రతా కార్డు సౌకర్యం కల్పించడంతో పాటు మరణించిన పదవి విరమణ పొందిన హోంగార్డు కుటుంబాలకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తూ ఎస్.పి.ఏ 2017 ఉత్తర్వులను అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కేవలం వేతనంపై ఆధారపడే కిందిస్థాయి ఉద్యోగులైన హోంగార్డులు అనేక బందోబస్తు డ్యూటీలు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సమర్థమైంతమైన విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. తమ కష్టాన్ని గుర్తించి ప్రతి నెల గౌరవ వేతనం సకాలంలో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల అశోక్, ఉపాధ్యక్షులు మహమ్మద్ తాహిర్, హనుమంత్ రెడ్డి, పిఆర్ఓ రాజేందర్ ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ మోహన్ నాయక్, హైదరాబాద్ సిటీ హోంగార్డ్స్ ఏడుకొండలు, శ్రీనివాస్ రెడ్డి, సోమనాథ్ మహబూబాబాద్ ప్రెసిడెంట్ జంపయ్య, వరంగల్ కమిషనరేట్ ప్రెసిడెంట్ రమేష్, సైబరాబాద్ హోంగార్డు బొక్క గోపాల్, బాలకృష్ణ, రామ్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అభివృద్ధిలో రాజీపడే ప్రసక్తే లేదు



**-ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్**

**ఘట్కేసర్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):**

ఘట్కేసర్ మున్సిపల్ అభివృద్ధిలో రాజీపడే ప్రసక్తే లేదని మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ పరిధి మూడో వార్డులో మంజీరా నీటి పైప్ లైన్ శంకుస్థాపనకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో నీటి సమస్య ఉండకుండ చూసుకుంటామని తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చొరవ తో స్పెషల్ బడ్జెట్ కింద రూ.5 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. 20 రోజులలో పని పూర్తి అవుతుందని తెలిపారు. చాలా రోజుల నుండి ఉన్న నీటి సమస్య తీరుతుందని స్థానిక కౌన్సిలర్ బొక్క సంగీత రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు వెంకట్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, బేతాళ నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్క సుధాకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బొక్క ప్రభాకర్ రెడ్డి, కో-ఆప్షన్ మెంబర్ షౌకత్ మియా, మాజీ ఉప సర్పంచ్ వెంకటేష్ ముదిరాజ్, కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ సంజీవరెడ్డి, మాజీ ఎంపిటిసి గోపాల్ రెడ్డి, సిరాజ్, సునీల్, స్థానిక వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ గుండ జనార్ధన్ స్మారకోత్సవం సందర్భంగా రాఘవ హాస్పిటల్ వద్ద అన్నదానం



**అందోలు, సెప్టెంబరు24 (ప్రజాజ్యోతి):**

డాక్టర్ గుండ జనార్ధన్ స్మారక కోత్సవం పురస్కరించుకొని మంగళవారం రాఘవ హాస్పిటల్ వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. డాక్టర్ గుండ జనార్ధన్ 4వ వర్ధంతి సందర్భంగా జోగిపేట పట్టణంలోని శ్రీ రాఘవ ఆసుపత్రిలో మంగళవారం ఆయన కుమారుడు డాక్టర్ జగదీశ్వర్ గుండ జనార్ధన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ అన్నదాన కార్యక్రమంలో జోగిపేట పట్టణ పరిసర గ్రామాల ప్రజలు దాదాపుగా 500 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ దాకూరి వెంకటేశం మాట్లాడుతూ డాక్టరుగా గుండ జనార్ధన్ సమాజానికి అందించిన సేవలు మరువలేనివని వారి వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ పితృ పక్షంలో అన్నదాన కార్యక్రమం చేయడం మంచిదని అన్నారు. ఈ సందర్భంగా వారు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సాయిదీప్ లకు ఘనంగా శాలువలతో సత్కరించారు. మా పెద్దలను స్మరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని డాక్టర్ జగదీశ్వర్ అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వర్ధంతి సందర్భముగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ దాకూరు వెంకటేశం, మున్సిపల్ కౌన్సిలర్లు, కోరాబోయిన నాగరాజు, చందర్ నాయక్, మాజీ కౌన్సిలర్ పట్లోళ్ల ప్రవీణ్, కుమార్,తుపాకుల సునీల్ నాయకులు చిట్యాల మధు, గుర్రపు కృష్ణ, అనీల్, మురళీ, మోదిని రాజు, గుండ శ్రీనివాస్, సత్యసాయి సేవా కమిటీ సభ్యులు, మరియు ప్రముఖులు పాల్గొని గుండ జనార్ధన్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## పొంగుతున్న ప్యాలారం వాగు



**జహీరాబాద్, సెప్టెంబర్ 24( ప్రజా జ్యోతి న్యూస్ )**

పొంగుతున్న ప్యాలారం వాగు ఝురాసంగం మండల ప్యాలారం గ్రామంలో బ్రిడ్జి లేక గ్రామస్తుల రాకపోకలు ఇబ్బంది కరంగా మారింది ప్రతి వర్షాకాలం గ్రామస్తు లను వేరే గ్రామానికి వెళ్లాలంటే చాలా ఇబ్బందికరంగా మారింది వర్షం పడితే చాలు గ్రామంలో ఉన్నవారు ఏ పనికైనా మండలంలోని ఇరు గ్రామాలకు వెళ్లాలంటే వర్షాకాలం వాగుతో ఇబ్బంది పడుతున్నారు అధికారులు నాయకులు వెంటనే స్పందించి గ్రామస్తులను బ్రిడ్జి ఏర్పాటు చేసి ఆదుకో వాలని కోరుచున్నారు ఏమైనా కష్టాలు ఉన్నప్పుడు రాకపోకలు వర్షపు నీరు వల్ల ఇబ్బందికి గురవుతున్నారని గ్రామస్తుల ఆరోపణ వెంటనే ఈ సమస్య లను స్పందించి పరిష్కరించాలన్నారు.

# శ్రీ సహకార ఆంజనేయస్వామి హుండీ ఆదాయం 6 లక్షల 77,000




శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్ 24

శ్రీ సహకార ఆంజనేయ స్వామి వారి హుండీ (5 నెలల 24 రోజుల) ఆదాయము లెక్కింపు చేయగా రూ. 6,77,762/- వచ్చింది,దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు రంగారావు,దేవస్థానం ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ,ఏ ఈ సారా శ్రీనివాస్,చిన్నగొట్టి ముక్క గ్రామ ప్రజలు నారాయణ రావు,భ్రమరాంభ సేవా సమితి వారు మరియు భక్తుల. సమక్షంలో మంగళవారం నాడు హుండీ లెక్కించడం జరిగింది.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ ను ఘనంగా సన్మానించిన

-రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు!

-మైనంపల్లి హనుమంతరావు!!

-నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్ 24

శివంపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా షేక్ అబ్దుల్ అజీజ్ ఎన్నికైన సందర్భంగా మెదక్ మాజీ ఎమ్మెల్యే,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనంపల్లి హనుమంతరావు శాలువాతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు, అలాగే నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తన స్వగృహంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షునికి శాలువా కప్పి సన్మానం చేశారు,అలాగే ప్రెస్ క్లబ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మాజీఎమ్మెల్యే మదన్ రెడ్డి,తూముకుంట నర్సారెడ్డి,నర్సాపూర్ తాలూకా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే సుదర్శన్ గౌడ్,ఎస్ రవీందర్ రెడ్డి,మన్సూర్ బాయ్,చంద్ర గౌడ్,యాద గౌడ్,వీరేశం,మహేందర్ రెడ్డి,బిక్షపతి రెడ్డి,చింతల కర్ణాకర్ రెడ్డి,గోమారం మాజీ సర్పంచ్ పి లావణ్య మాధవరెడ్డి,మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి,చెరుకుపల్లి నర్సింహారెడ్డి,పి బుచ్చిరెడ్డి,పి వెంకటరెడ్డి,కొడకంచి శ్రీనివాస్ గౌడ్,బండారు గంగాధర్,కాముని శ్రీనివాస్,బాలకృష్ణ,హనుమంత్, రెడ్డి,తలారి శివులు,నర్సింగ్,రమేష్,ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాపతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి



-చీఫ్ ఎలెక్టోరల్ అధికారి సి. సుదర్శన్ రెడ్డి

మెదక్ (ప్రజాజ్యోతి )

రాష్ట్రంలో ఓటరు నమోదు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని చీఫ్ ఎలెక్టోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నాడు, రాష్ట్ర ప్రధాన ఎన్నికల కార్యాలయం, హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో స్పెషల్ సమ్మరీ రివిజన్ (ఎస్ఎస్ఆర్), ఈఆర్ఓ నెట్ 2.0 పై చీఫ్ ఎలెక్టోరల్ అధికారి సి. సుదర్శన్ రెడ్డి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మెదక్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు , సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్, రాహుల్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ ఎలెక్టోరల్ అధికారి మాట్లాడుతూ.. గత వారం రోజులుగా నూతన ఓటర్ నమోదుపై చేపట్టిన ఇంటింటి సర్వే పని తీరు చాలా మెరుగుపడిందని, ఇప్పటి వరకు 90 శాతంపైగా ఇంటింటి సర్వే పూర్తయిందని, సెప్టెంబర్ 28 నాటికి ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటింటి సర్వే వంద శాతం పూర్తి చేయాలన్నారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు పెండింగ్ లో ఉన్న ఓటర్ల నమోదుకు సంబంధించి ఫార్మ్ 6, 7, 8 దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంటింటి సర్వేలో ఆధార్ నంబర్ సేకరణ తప్పనిసరి కాదని, ఓటర్లు ఇష్టం ఉంటే ఇవ్వవచ్చని, బలవంతం చేయరాదన్నారు. ఇంటింటి సర్వేకు సంబంధించి వచ్చిన నూతన ఓటర్ నమోదు దరఖాస్తుల వివరాలను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలన్నారు. యాప్ వినియోగంపై బూత్ స్థాయి అధికారులకు అవసరమైన శిక్షణ అందించాలన్నారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ ప్రక్రియ, డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురణ అక్టోబర్ 29లోపు పూర్తి చేయాలని సీఈఓ అధికారులను ఆదేశించారు. ఒకే కుటుంబానికి చెందిన వారి ఓట్లు దగ్గరలో ఉన్న పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సంబంధిత ఎన్నికల ఏఆర్ఓలు చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రతి ఓటరుకు ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు క్షేత్రస్థాయిలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులతో




సమావేశమై ఓటరు నమోదు, సవరణ ప్రక్రియపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నియోజకవర్గాల్లో బీఎల్ఓలు ప్రతి ఇంటిని సందర్శించి, ఓటరు జాబితాకు సంబంధించి మార్పులు, చేర్పుల గురించి ఓటర్లకు వివరించాలన్నారు. మరణించిన ఓటర్లను తొలగించడం, ఫొటో గుర్తింపు కార్డుకు సంబంధించి సరిగాలేని ఫొటోలను సేకరించాలన్నారు. ఇంటి నంబర్, ఇతర సవరణ కోసం ఫార్మ్-8 ద్వారా ఓటర్ల నుంచి తీసుకోవాలన్నారు. అదే విధంగా 1-1-2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరి ఓటరు నమోదుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ప్రజలు, విద్యార్థివిద్యార్థినిలు, యువకులు, మహిళా సంఘాలు, ఎన్జీవోలు, పూర్తిస్థాయిలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, అన్ని మండలాల తహసీల్దార్ లు, ఎన్నికల సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులే




-నిజాం దొరలకు వ్యతిరేకంగా పోరాడింది కమ్యూనిస్టులే

-జోగిపేటలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట నాటిక ప్రదర్శన సందర్భంగా..

-ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు వి.ఆనంద్

అందోలు, సెప్టెంబరు24 (ప్రజాజ్యోతి):

ప్రజానాట్యమండలి శౌర్య యాత్రలో భాగంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట నాటిక జోగిపేటలో మంగళవారం ప్రదర్శించారు. తొలి ఆంధ్ర మహాసభ జరిగిన జోగిపేట క్లాక్ టవర్ వద్ద భారీ జన సందోహము నడుమ ఈ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు వి.ఆనంద్ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో విరోచితంగా పోరాడింది కమ్యూనిస్టులే అని గుర్తు చేసారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య లాంటి ఉద్యమ నాయకులు దొరలకు, నిజాముకు, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసి ప్రాణాలు అర్పించారన్నారు. పేద ప్రజలకు భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టులదని గుర్తుచేసారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులే అంటూ తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యునిష్టులు పోషించిన పాత్రను కళ్లకు కట్టినట్లు వివరించారు. రైతన్నల పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా.. ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా.. పోరాటం చేయడానికి యువత ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు సాయిలు, పివిఎమ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగభూషణం, ఆంజనేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకన్న, రాష్ట్ర సహాయ కార్యదర్శి వినోద్, చంద్రమౌళి, శివ, అందోల్ డివిజన్ నాయకులు విద్యాసాగర్, విద్యార్థులు, కార్మికులు తధితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే బీఆర్ఎస్ పార్టీ ఖాళీ





**-సంచలన వ్యాఖ్యలు చేసిన మైనంపల్లి**

**శివంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్ 24**

శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు మనోధైర్యం తెలిపి నేనున్నానని భరోసా కల్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు!మైనంపల్లి హనుమంతరావు!! శివంపేట మండల కేంద్రంలోని గోమారంలో జరిగిన సంఘటన పై మంగళవారం నాడు మాజి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు శివంపేటలో విలేకరుల సమావేశం నిర్వహించి. సంచలన వ్యాఖ్యలు చేశారు,,,,తెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి బిఅర్ ఎస్ పార్టీ పది సంవత్సరాలలొ చేసిన అరాచకాలపై పోరాటం చేసి బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడని చమత్కరించారు.రాష్ట్ర నలుమూలల తిరిగి బిఆర్ఎస్ పార్టీని కోలుకోలేని పరిస్థితికి తీసుకొచ్చాడని మైనంపల్లి హనుమంతరావు మండిపడ్డారు.గత రెండు రోజుల క్రితం శివ్వంపేట మండలం గోమారం గ్రామంలో జరిగిన వినాయక నిమజ్జనంలో ఎలాంటి గొడవ జరగలేదని,ఇరు పార్టీల నాయకులు కార్యకర్తల మధ్య తోపులాట మాత్రమే జరిగిందని ఆయన అన్నారు.ఈ చిన్న విషయాన్ని కొన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన మీడియా భూతద్దంలో పెట్టి చూపిచ్చిందని ఆయన పేర్కొన్నారు.అలాంటి యూట్యూబ్ ఛానల్స్ కి,రాజకీయ పార్టీల తొత్తు చానల్స్ కి జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.ఇకపోతే సిద్దిపేటలో హరీష్ రావు, సిరిసిల్లలో కేటీఆర్ బావ బామ్మర్దులు జాగ్రత్త ఉండాలని హెచ్చరించారు.సీఎం రేవంత్ రెడ్డి పైన లేని పోని ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తిరగబడితే బావ బామ్మర్ది బజార్లలో తిరగలేరని ఆయన హెచ్చరించారు.నిన్న హైదరాబాదులో హరీష్ రావు మాట్లాడిన సందర్భంలో వల్గర్ లాంగ్వేజ్ మాట్లాడారని అలాంటి మాటలు మాట్లాడడం రాజకీయ నాయకులకు శ్రేయస్కరం కాదని ఆయన హిత బోధ చేశారు. గోమారంలో జరిగిన చిన్న విషయాన్ని రాష్ట్ర మొత్తం మారు మోగే విధంగా మీడియా బిఆర్ఎస్ పార్టీకి సహకరించిందని పరొక్షంగా అన్నారు.నమస్తే తెలంగాణ పేపర్ ఫ్రంట్ పేజీలో చాట భారతం రాసిందని అదొక సమస్యనా అని ఆయన ప్రశ్నించారు.ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలొ పెట్టి పెద్ద సమస్యగా చేయాలని చూస్తున్నారని విమర్శించించారు. హరీష్ రావు కి చెప్తున్నా అరేయ్ హరీష్ రావు చిన్న విషయానికి గోమారం కి వచ్చే అవసరమా అని ఘాటైన వ్యాఖ్యలు చేశారు.మాధవరెడ్డి ఎవరయ్యా నీ పార్టీలో పనిచేసి నిన్నటిదాకా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా చేశాడు కదా,సుధీర్ రెడ్డి ఏమో బిఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షునిగా పనిచేశాడు కదా వీరిద్దరు పార్టీ మారగానే గూండాలు గా అయిపోయారా ఏం మాట్లాడుతున్నావ్ అని ప్రశ్నించారు,నర్సాపూర్ ఏరియా ఫీస్ ఫుల్ గా ఉంది రాజకీయాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి సహకరించిందని అన్నారు. సిద్దిపేటలో గత 40 సంవత్సరాలుగా వారే పరిపాలిస్తున్నారని తాను సిద్దిపేట మీద దృష్టి పెట్టానని ఆయన అన్నారు.ఇలాగే కొనసాగితే బావా, బామ్మర్దుల ను టార్గెట్ చేయ వలసిందిగా కాంగ్రెస్ కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్రంలో బిఆర్ఎస్ పడవ మునిగిపోయే పరిస్థితి ఏర్పడిందని,ఇంకో ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తామంటే బిఆర్ఎస్ పార్టీ మొత్తం ఖాళీ అయిపోతుందని ఆయన చమత్కరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను స్టార్ట్ చేసినమా లేదా అని ప్రశ్నించారు. అందులో ఏదైనా సమస్య ఎదురైతే ప్రశ్నించేది మీరే కదా అని ఆయన అన్నారు.చిన్న మండలాలు,చిన్న జిల్లాలు చేశారు ఎక్కడికి అక్కడ లీడర్లను అనుగదొక్కే ప్రయత్నం చేసింది మీరే కాదా అని ప్రశ్నించారు.ఖమ్మం లో ఉన్న లీడర్లు ఇద్దరు కష్టపడ్డారు రా బై నువ్వు ఖమ్మం పోయినప్పుడు రైస్ మిల్లర్ దగ్గర డబ్బులు వసూలు చేసి మీటింగ్ పెట్టిన పరిస్థితి మీది అని ఘాటుగా విమర్శించారు.ఖమ్మంలో మాట్లాడి కాంగ్రెస్ పార్టీలో ఇద్దరి పెత్తనం అంటావ్,అటు నల్గొండలో పోతే కోమటిరెడ్డి బ్రదర్స్ పెత్తనం సాగిస్తున్నారు అంటావు,అరే మీ కుటుంబమే కదరా బై నాయకులను చీల్చింది అని విమర్శించారు.దానం నాగేందర్ దీనికి ఉదాహరణ అని ఆయన అన్నారు.దానం నాగేందర్ తాను అన్నదమ్ముల్లాగా ఏ పార్టీలో ఉన్నా కలిసిమెలిసి పనిచేస్తాం కలిసే ఉంటాం,మదన్ రెడ్డి ని తండ్రి లాగా భావిస్తాం అని చెప్పారు. రాహుల్ గాంధీని ఒక వెధవ ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడుతున్నాడు వారి ఫ్యామిలీ చేసిన త్యాగం మరువ లేనిదని తెలియజేశారు.ప్రియాంక గాంధీ , సోనియాగాంధీ వారెప్పుడో ప్రధాని కావాలనుకుంటే అయ్యేవారని అలాంటి పదవులను తృణప్రాయంగా వదిలిపెట్టిన ఫ్యామిలీ అది అని ఆయన తెలిపారు.ఇప్పటికైనా లేనిపోని ఆరోపణలు చేయకుండా ప్రజా సమస్యల మీద కార్యక్రమాలు చేసుకోవాలని ఆయన హితబోధ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ.

# తరలి వెళ్లిన రేషన్ డీలర్ లు



**పాపన్నపేట,సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరువు లోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి సభకి పాపన్నపేట మండల రేషన్ డీలర్లు తరలి వెళ్లారు.డీలార్లకి గౌరవ వేతనం రూ.5.000,కమిషన్ రూ.300 ఇవ్వాలని రేవంత్ సర్కార్ ని వారు కోరారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అల్ ఇండియా అధ్యక్షుడు మురళి,రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజు,డీలర్ల గౌరవ రాష్ట్ర అధ్యక్షుడు,పఠాన్ చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విచ్చేసి సభనుద్దేశించి మాట్లాడారు.డీలర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారిస్తామని పేర్కొన్నారు.ఇందులో భాగంగా మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్,మండల అధ్యక్షుడు అర్కేల శ్రీనివాస్,రాజ్ కుమార్,దశరథ్,నవీన్ గౌడ్,శంకరయ్య తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు ఫ్రీ డెంటల్ క్యాంప్



**శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్ 24**

విద్యార్థిని విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ గ్రేటర్ బంజారా వారిచే ఫ్రీ డెంటల్ క్యాంపు నిర్వహించారు,శివంపేట మండలం కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్లో బాల బాలికలకు ఫ్రీగా డెంటల్ చెక్ అప్ చేసి, దంతాలను శుభ్రపరచి మందులు అందజేశారు,దంతాలను శుభ్రంగా ఉంచుకోవడానికి కావలసిన జాగ్రత్తలు పిల్లలకి చెప్పారు,సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ క్యాంపు నిర్వహించారు,వీర కళ్యాణ్ గౌడ్,ఫ్రీ డెంటల్ చెక్ అప్ చేశారు,ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం ఉపాధ్యాయులు ఉన్నారు,

# అప్పాజీపల్లి స్వచ్ఛతాహి సేవా

**కొల్చారం (ప్రజాజ్యోతి )**

స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం అప్పాజీ పల్లి గ్రామ పంచాయతీ పాఠశాల నందు స్వచ్ఛత, పరిసరాల శుభ్రత పాటించాలని ఎంపీడీవో కృష్ణవేణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మన్ కీ స్వచ్ఛ్ భారత్ మిషన్ యొక్క మూడవ వార్షికోత్సవం గాంధీ జయంతి వచ్చే అక్టోబర్ 2వ తేదీన సముచితమైన రీతిలో జరుపుకునేందుకు వీలుగా దేశవ్యాప్తంగా పరిశుభ్రతతో కూడిన వాతావరణాన్ని సృష్టించాలని ప్రజలకు సూచించారని. సెప్టెంబర్ 15- అక్టోబర్ 2 మధ్య కాలంలో స్వచ్ఛతా కళాశాలలో, స్వచ్ఛంద సంస్థలు , పాఠశాలలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ నారాయణ , గ్రామ పంచాయతీ సెక్రటరీ ఫణీంద్ర , స్కూల్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చదువుతోపాటు సేవా అలవర్చుకోవాలి

**-ప్రిన్సిపాల్ డా. జి. సునీత**



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి:**
సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో మంగళవారం ఎన్.ఎస్.ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథక దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి సునీత మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని తద్వారా వ్యక్తిత్వ వికాసంతో పాటు సామాజిక సమస్యలు తెలుస్తాయని తద్వారా సామాజిక సంబంధాలు మెరుగు అవుతాయని.తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఉత్తమ పాత్ర పోషించిన వాలంటీర్లకు సర్టిఫికెట్ లు ప్రిన్సిపాల్ అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు డా. సి హెచ్. మధుసూదన్, డా. ఎం. శ్రద్ధానందం, డా. కె. రాని, కె. విశ్వనాధం,డా పుణ్యమ్మ, జి. బాలకిషన్, వైస్ ప్రిన్సిపాల్ డా. పి అయోధ్య రెడ్డి వాలంటీర్లు పాల్గొన్నారు.

## సిపిఎం నాయకుల మీద అసత్య ఆరోపణలు మానుకోవాలి



**సెప్టెంబర్ 24 చేర్యాల:**
ప్రజల కోసం పనిచేస్తున్న సిపిఎం పార్టీ నాయకులను విమర్శించే అర్హత లేదన్నారు.సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు రేపాక కుమార్, ముస్త్యాల సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి గుండ్ర రవీందర్ లు డిమాండ్ చేశారు. మంగళవారం రోజున ముస్త్యాల గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రేపాక కుమార్, గుండ్ర రవీందర్ లు మాట్లాడుతూ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆక్రమించిన భూదాన్ భూమిని ప్రభుత్వానికి అప్పగించాలని, ఎలాంటి అనుమతులు లేకుండా దేవాదుల కాలువ పై చేసిన ఇంటి నిర్మాణాన్ని,984 985 987 సర్వే నంబర్లలోని వెంచర్ లో10 శాతం భూమిని మునిసిపాలిటీకి అప్పజెప్పకుండా సబ్ రిజిస్ట్రార్ ను బెదిరించి అమ్ముకుంటున్నరు అని ఆరోపించారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ బైరగోని భాను గౌడు ముస్త్యాల గ్రామంలో అవినీతికి,అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో చింతకింది దానయ్య, యాడారం బ్రహ్మయ్య, కర్ణ కంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయవద్దు

**-రోడ్డు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి**
**-చేర్యాల సిఐ శ్రీను**



**చేర్యాల ప్రజాజ్యోతి :**
చేర్యాల పట్టణ కేంద్రం లో మంగళవారం మోటార్ సైకిల్ వాహనదారులకు హెల్మెట్ వినియోగం గురించి అవగాహన కల్పించారు చేర్యాల సిఐ శ్రీను, ఎస్ఐ నరేష్ ఈ సందర్బంగా చేర్యాల సిఐ శ్రీను మాట్లాడుతూ మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరించకుండా ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్మెట్ మన ప్రాణానికి రక్షణగా నిలుస్తుందని తెలిపారు. వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. రోడ్లకుఇరువైపులా ఏర్పాటుచేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు సలహాలు పాటిస్తూ సేఫ్టీ గా డ్రైవింగ్ చేసి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని సూచించారు. వాహనదారులలో ప్రజలలో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రాంగ్ రూట్లో ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపవద్దని తెలిపారు. పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేసుకోవాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయవద్దని తెలిపారు. జరిమానా ఫైన్లు వేయడం మా అభిమతం కాదని ప్రమాదాల నివారణ గురించి రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై మాత్రమే జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

## సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం ఎమ్మెల్సీ యాదవరెడ్డి



**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :**
సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం లాంటిదని, అనారోగ్య సమస్యలతో నిరుపేదలు ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకుంటే సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ది పొందే అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ డా. యాదవరెడ్డి అన్నారు. కొండపాక మండలానికి చెందిన అయిదుగురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండపాక మండలానికి చెందిన ఐదుగురు నిరుపేదలు గతంలో అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకోగా వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా దుద్దెడ గ్రామానికి చెందిన కాట కిష్టయ్య కు ఇరవై మూడు వేల ఐదు వందలు, పెద్ది రాజమణికి 5 వేలు, జప్తి నాచారం గ్రామానికి చెందిన ముత్యాల లింగవ్వకు 9 వేలు, చింతల రాములు కి 7 వేల ఐదు వందలు, ముత్యాల కనకయ్యకు 60 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జప్తి నాచారం మాజీ ఉప సర్పంచ్ నర్సింలు, పెద్ది మల్లేశం, కాట కిష్టయ్య, ముత్యాల రాజు, గాదగోని రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గుండా రాజకీయాలను బిఆర్ఎస్వి తీవ్రంగా ఖండిస్తుంది



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :**
సిద్దిపేట జిల్లా కేంద్రంలో మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బి ఆర్ఎస్వి సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షులు పయ్యావుల శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని విమర్శించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఇంటి మీద కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విద్యార్థులకు హాస్టల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అన్నకు ఒక న్యాయం ప్రజలకు మరొక న్యాయం అని విమర్శించారు. కార్యక్రమంలో నంగునూరు మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు గోవిందారం రవి నారాయణరావుపేట విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆకుల సతీష్, పట్టణ అధికార ప్రతినిధి మెరుగు మాధవ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పడిగే ప్రశాంత్ ముదిరాజ్. రూరల్ మండల కార్యదర్శి పిట్ల వంశీ టౌన్ ప్రధాన కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు

# వంగ రాజేశ్వర్ రెడ్డి ను బీఆర్ఎస్ నాయకులు





**సిద్దిపేట(నంగునూరు) ప్రజాజ్యోతి:**

వంగ రాజేశ్వర్ రెడ్డి ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నంగునూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు. కలిసిన వారిలో ఖాతా గ్రామ మాజీ సర్పంచ్ చల్ల దశమంత రెడ్డి, కోలకని సంపత్, భాస్కర్,ప్రవీణ్, యాట మహేష్ , సాయి రెడ్డి, మనోజ్, అనిల్, అభి వంశీ ,అంక్షాపూర్ గ్రామానికి చెందిన బూసిరెడ్డి నరోత్తం రెడ్డి, అనంతరాజయ్య నరసింహారెడ్డి బూసిరెడ్డి ,తిమ్మయిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నర్సింహులు, శ్రీనివాస్, పి కృష్ణ, సతీష్, రాజశేఖర్ రెడ్డి సురేందర్ రెడ్డి మహేందర్ రెడ్డి నరసింహారెడ్డి శ్రీకాంత్ రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మినీ స్టేడియాన్ని సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్







**-విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలి**
**-స్టేడియంలో ప్రారంభించిన కబడ్డీ కోర్టు**
**-క్రీడాకారులతో స్వచ్ఛ హి సేవ ప్రతిజ్ఞ**
**-పరిసరాల పరిశుభ్రత పర్యావరణాన్ని కాపాడాలి**
**-మోడల్ స్కూల్, డిగ్రీ కళాశాల, గిరిజన బాలికల వసతి గృహాన్ని సందర్శించారు**
**-విద్యార్థుల సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తామని హామీ**

**హుస్నాబాద్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):**

హుస్నాబాద్ పట్టణంలోని మినీ స్టేడియాని మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించారు. హుస్నాబాద్ క్రీడల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై క్రీడాకారులు, పీఈటి ల నుండి సలహాలు, సూచనలు స్వీకరించారు. స్టేడియంలో కబడ్డీ కోర్టు ను ప్రారంభించి మ్యాచ్ లు ప్రారంభించారు.క్రీడాకారులు ఆడుతున్న కబడ్డీ మ్యాచ్ ను వీక్షించారు. అనంతరం క్రీడాకారుల తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ బ్యాడ్మింటన్ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. క్రీడాకారులతో స్వచ్ఛతా హీ సేవా ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. మినీ స్టేడియన్ని క్రీడాకారులు, ప్రభుత్వ పాఠశాల, జూనియర్, డిగ్రీ కాలేజి విద్యార్థిని, విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు క్రీడల్లో రాష్ట్ర, దేశ స్థాయిలో మంచి ప్రతిభ కనబరిస్తే వారిని మంచి పారితోషికం అందిస్తామని తెలిపారు. అనంతరం బాస్కెట్ బాల్ కోర్టులో కూర్చుండి క్రీడాకారులతో ముచ్చటించి క్రీడాకారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చదువుల్లో, ఆటల్లో రాణించాలని సూచించారు. అనంతరం పక్కనే ఉన్న మోడల్ స్కూల్ ను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మోడల్ స్కూల్ ఇంకా అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులను బాగా చదువుకోవాలని సూచించారు.పదవ తరగతిలో రాష్ట్రంలోనే హుస్నాబాద్ ప్రథమ స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజి రొడ్డును, ప్రాంగణాన్ని పరిశీలించారు. వర్షానికి డిగ్రీ కాలేజి భవనం ముంపుకు గురవుతుండడంతో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. అనంతరం గిరిజన బాలికల వసతిగృహన్ని సందర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ కు కాంపౌండ్ కావాలని విద్యార్థులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. త్వరలోనే సమస్య పరిష్కారం చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మున్సిపల్ ఛైర్మన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, ఆర్డీవో రామ్మూర్తి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, ఎమ్మార్వో రవీందర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్త్యాలలో ప్రభుత్వ భూముల ఆక్రమించిన వెంకట్ మావో

**-మీడియా సమావేశంలో ముస్త్యాల కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక**



**చేర్యాల ప్రజాజ్యోతి :**

జనగామ నియోజకవర్గ ప్రజల పేదల పెన్నిధి డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని విమర్శిస్తే సిపిఎం నాయకులను గ్రామాల్లో తిరుగనివ్వకుండా తరిమికొడతామని ముస్త్యాల గ్రామ కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. మంగళవారం మండలంలోని ముస్త్యాల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రామ కాంగ్రెస్ గౌరవాధ్యక్షులు కొంగరి వెంకట స్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు గూడెపు మైసయ్య లు మాట్లాడుతూ.. చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామానికి చెందిన సీపీఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట్ మావో సీపీఎం పేరుతో 75,76 సర్వే నెంబర్ లో 1-20 గుంటలు, పోస్టు ఆఫీసుకు సంబంధించిన 5గుంటల భూమి, 38సర్వే నెంబరులో 5ఎకరాలు, ఇందిరమ్మ ఇండ్లల్లో 2ప్లాట్లు దౌర్జన్యంగా కబ్జాలు చేశాడని విమర్శించారు. కమ్యూనిస్టు పార్టీ పేరుతో బ్లాక్ మెయిల్ చేస్తూ చందాల వసూళ్లకు పాల్పడుతూ గ్రామంలో కలిసి ఉన్న అన్నదమ్ములమధ్య చిచ్చుపెట్టి పంచాయతీలను పెంపు చేస్తూ నీచపు రాజకీయాలకు పాల్పడుతున్నాడని, భూమి లేని నిరుపేదలకు భూస్వాముల నుంచి భూమి ఇప్పిస్తామని ఎస్సీలను తన స్వార్థంగా అన్ని విధాల వాడుకుని వదిలేశారని విమర్శించారు. వెంకట్ మావో చేస్తున్న అరాచకాలను, భూ కబ్జాలను త్వరలోనే బయటికి తీసి ప్రజా క్షేత్రంలో బయటపెడుతామని స్పష్టం చేశారు. ప్రజల అభివృద్ధి కోసం పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల జోలికి వస్తే తరిమేస్తావని హెచ్చరించారు. ఈ సమావేశంలో గూడెపు భూపతి, సలహాదారులు బూరుగు నాగయ్య గౌడ్, బీసీ సెల్ అధ్యక్షుడు ఆలేటి మురళి, యూత్ కాంగ్రెస్ నాయకుడు చింతల వెంకటేష్, కీసర నాగరాజు, గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లింగాల కృష్ణను పరామర్శించిన

**- చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

**తోగుట సెప్టెంబర్24 (ప్రజా జ్యోతి ).**



కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షడు లింగాల కృష్ణ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల కాలంలో సిద్దిపేటలోని ఆదిత్య న్యూరో హాస్పటిల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పరామర్శించారు. అనంతరం మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గాంధారి నరేందర్ రెడ్డి. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి.యెన్నం భూపాల్ రెడ్డి బుస నీరంజన్ రెడ్డి తోగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షడు సాయి తోపాటు తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ బాలుర కళాశాల వసతి గృహాన్ని మంజూరు చేయాలి

**-రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి**



**హుస్నాబాద్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):**

హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఎస్సీ బాలుర కళాశాల వసతి గృహాన్ని మంజూరు చేయాలని కోరుతూ సోమవారం హుస్నాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ కు ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ టీపీసీసీ సభ్యులు కేడం లింగమూర్తి తోకలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రితో మాట్లాడుతూ హుస్నాబాద్ లో ఎస్సీ బాలుర కళాశాల వసతి గృహం లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో సుమారుగా 350 మంది విద్యార్థులు చదువుతున్నారని, బీసీ, ఎస్టీ హాస్టళ్లలో పరిమిత సీట్లు ఉండటం వల్ల ఎస్సీ విద్యార్థులను తీసుకోవడం లేదన్నారు. గతంలో చాలా సార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఈ విషయాన్ని దృష్టి కి తీసుకెళ్లిన పట్టించుకోలేదని విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వసతి గృహాన్ని మంజూరు చేపించాలని కోరారు. మంత్రి స్పందిస్తూ త్వరలో హాస్టల్ ను మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన

**హుస్నాబాద్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):**







తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశానుసారం సిద్దిపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఐఇసి క్యాంపెయిన్ 2024 లో భాగంగా మీర్జాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సదా కృష్ణ హెచ్ఐవి ఎయిడ్స్, సుఖ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనుమానిత కేసులకు టెస్టింగ్ క్యాంపు నిర్వహించారు. ఐసిటిసి కౌన్సిలర్ తిరుపతి హెచ్ఐవి ఎయిడ్స్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించారు. వ్యాధిగ్రస్తులు సమాజంలో చిన్నచూపు చూడకుండా వారి వివరాలను గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. ఏఆర్టి ట్రీట్మెంట్ తీసుకున్నవారి జీవిత కాలం పొడిగించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్జాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# గుంటిపెల్లి దుర్గేశ్ ఆశయాలను సాధిస్తాం

**-పేదల రాజ్యం కోరకు పోరాటమే మార్గం**

**-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్**



**హుస్నాబాద్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):**

నమ్మిన సిద్ధాంతం కోసం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన గొప్ప వ్యక్తిత్వం కలిగిన నాయకుడు అమరజీవి గుంటిపెల్లి దుర్గేశ్ అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి, సింగిరెడ్డి అమరుల భవన్ లో ఏర్పాటు చేసిన గుంటిపెల్లి దుర్గేశ్ 5వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఐ నాయకులు దుర్గేశ్ కుటుంబ సభ్యులతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం గడిపె మల్లేశ్ మాట్లాడుతూ దుర్గేశ్ అంటే ఒక ధైర్యం కొండంత బలం అని ఆయన మరణం సిపిఐకి అత్యంత తీరనిలోటని అన్నారు. దుర్గేశ్ కన్న కలలు నిజం చేయడం కొరకు ప్రతి సిపిఐ కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. పేదలకు న్యాయం కొసం పోరాడేది, ప్రజలకు అన్యాయం జరిగితే ముందుండి అడిగి న్యాయం కోసం నిలబడేది సిపిఐ ఎర్రజెండా ఒక్కటేనని అన్నారు. దుర్గేశ్ ఆశించిన స్థాయిలో పాలకుల వివక్ష వల్ల సంక్షేమ పథకాలు అందడం లేదని దుర్గేశ్ ఆశయాల పోరాట బాటలో కార్యకర్తలు, నాయకులు, యువతి యువకులు, మహిళలు, రైతులు, కూలీలు, శ్రమజీవులు ఏకమై పేదల రాజ్యం కోసం ఉద్యోగ ఉపాధి కల్పన కొసం సిపిఐ నిర్వహించే ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజు కుమార్, సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి, పొదిల కుమారస్వామి, మౌటం బాలయ్య, గుంటిపెల్లి దుర్గేశ్ సతీమణి మాజీ సింగిల్ విండో డైరెక్టర్ గుంటిపెల్లి లక్ష్మి, కుటుంబ సభ్యులు గుంటిపెల్లి అజయ్, శైలజ, శ్రీనివాస్, సమతరాణి, పట్టెం వెంకటేశం, ముద్రకోల శ్యామల, పన్నీరు లక్ష్మి, భాస్కర్, సిపిఐ నాయకులు కాల్వల ఎల్లయ్య, దొంతరవేని రాజవ్వ, మేకల విజయ, కొడముంజ వెంకటయ్య, కొడముంజ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీ విగ్రహ ఏర్పాటుకు స్థలం పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**-తన స్వంత ఖర్చులతో విగ్రహం ఇస్తానన్న మంత్రి**

**-పర్మిషన్ ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశం**

**-ఈ నెల 27 న పనులు ప్రారంభం చేయాలని సూచన**



**హుస్నాబాద్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):**

హుస్నాబాద్ పట్టణం కరీంనగర్ రోడ్డు లో మహమ్మదాపూర్ ఎక్స్ రోడ్ కూడలిలో స్వర్గీయ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ నిలువెత్తు విగ్రహ ప్రతిష్టాపన కోసం మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్ స్థల పరిశీలన చేశారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ ను సంబదించిన పర్మిషన్ ఇవ్వాలని ఆదేశించారు. బాపూజీ 109 జయంతి ఈనెల 27 వ తేదీన వున్నదని అదే రోజున పనులు ప్రారంభించాలని పద్మశాలి కుల సంఘ నాయకులకు తెలిపారు. గతములో హామీ ఇచ్చిన ప్రకారం నిలువెత్తు కాంస్య విగ్రహం తన స్వంత ఖర్చులతో చేయించి ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కు పద్మశాలి కులస్థులందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోవిందు రవి, వడ్డేపల్లి వెంకట రమణ, గాజుల భగవాన్ నేత, చింతకింది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు వల్ల చాలా ఉపయోగం

**-మండల వ్యవసాయాధికారి డాక్టర్ నాగేందర్ రెడ్డి**





**మర్కూక్ సెప్టెంబర్ 24(ప్రజాజ్యోతి)**

రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేయడం వల్ల మర్కూక్ మండల ప్రాంత రైతులకు చాలా ఉపయోగాలు ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి డా.నాగేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మర్కూక్ మండల కేంద్రంలో గల రైతు ఉత్పత్తి దారుల సంఘం కార్యాలయంలో ఎఫ్.పి.సి కమిటీ నాయకులతో ఆయన సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కొరత లేకుండా ఎరువులు చౌక ధరలకే అందుబాటులో ఉంటున్నాయంటే దానికి ప్రధాన కారణం రైతు ఉత్పత్తిదారుల సంఘమనే చెప్పొచ్చనీ అంతేకాకుండా నాణ్యమైన విత్తనాలు తక్కువ ధరలకే దొరుకుతున్నాయంటే కూడా ఫర్టిలైజర్ లో ఎలాంటి కల్తీ లేని మందులు ఎరువులు విత్తనాలు ప్రభుత్వ సమన్వయంతో మార్క్ఫెడ్ ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అందుబాటులో ఉంచడం శుభ పరిణామమన్నారు.ఈ ఎఫ్ పి. సి ఏర్పాటు వల్ల రైతులకు అన్ని విషయాల పట్ల అవగాహన కల్పించడంతోపాటు స్వయంగా వారే యజమానులుగా భావించి ఆనందంగా ఆత్మగౌరవంతో ఉన్నారని అన్నారు ఈ కార్యక్రమంలో రైతులు మంద నాగిరెడ్డి, హనుమంత రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, సంతోష్ పాల్గొన్నారు.

# ఎల్లమ్మ చెరువు వద్ద స్వచ్ఛత హి సేవ -2024 కార్యక్రమం





-స్వచ్ఛత హి సేవలో గాంధీజీ సూత్రాలను పాటించాలి
-స్వచ్ఛ హుస్నాబాద్ లో తీర్చిదిద్దడానికి మున్సిపల్ సిబ్బంది కృషి
-అక్టోబర్ 2న శానిటేషన్ సిబ్బందికి ఘన సన్మానం
-ప్రతి ఒక్కరూ స్వచ్ఛతలో భాగస్వామ్యం కావాలి
-గణేష్ నిమజ్జన వ్యర్థాలను స్వయంగా తొలగించిన మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):
హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువు వద్ద మంగళవారం నిర్వహించిన స్వచ్ఛత హి సేవా 2024 కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని గణేష్ నిమజ్జనం తర్వాత చెరువులో ఉన్న వ్యర్థాలను స్వయంగా తొలగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గణేష్ నవరాత్రి వేడుకలు భక్తి శ్రద్ధలతో అత్యుత్సాహంగా ఘనంగా జరుపుకున్నం అన్నారు. నవరాత్రుల తరువాత ఊరేగింపులుగా నిమజ్జనం జరిగిందన్నారు.నిమజ్జనంతో కార్యక్రమం ముగియలేదని నిమజ్జనం తరువాత మనం ఏ చెరువులో అయితే గణేష్ లను వేసినమో వ్యర్థాలను తొలగించిన తరువాతనే గణేష్ ఉత్సవాలకు పరిపూర్ణత వస్తదన్నారు. తెలంగాణ వ్యాప్తంగా గణేష్ నిర్వాహకులు గణేష్ ఉత్సవాలో క్రియాశీలకంగా ఉన్నవారు స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ లో మీ వాడ, మీ ఊరు లలో బాగుండే విధంగా మీరే స్వయంగా



పూనుకొని జలాశయాల్లో గణేష్ నిమజ్జనం జరిగిన దగ్గర వ్యర్థాలను తొలగించాలని అన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ఉండడానికి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అందరూ స్వచ్ఛత హి సేవ లో పాల్గొని గాంధీజీ ఇచ్చిన సూత్రాలను పాటించాలన్నారు. హుస్నాబాద్ ను స్వచ్ఛ హుస్నాబాద్ గా మార్చుకోవడానికి మున్సిపల్ సిబ్బంది పని చేస్తున్నారని తెలిపారు. శానిటేషన్ సిబ్బందికి గతంలో అక్టోబర్ 2న సన్మానం చేసుకున్నాం ఇలాంటి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రతి ఒక్కరు స్వచ్ఛత లో భాగస్వామ్యులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్మన్ అనిత, ఆర్డీవో రామ్మూర్తి, ఎమ్మార్వో రవీందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బషీరాబాద్ మండల్ పిఆర్ టియు టీఎస్ అధ్యక్షుడు ఎన్నికలో



-హ్యాట్రిక్ విజయం సాధించిన కందనెల్లి నరసింహారెడ్డి
-ప్రధాన కార్యదర్శిగా రవీందర్

బషీరాబాద్ సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి
బషీరాబాద్ మండల కేంద్రంలో సోమవారం రోజు రాధాకృష్ణ కళ్యాణ మండపంలో పి ఆర్ టి యు టీఎస్ మండల శాఖ 2024- 26 సంవత్సరానికి గాను ఎన్నికలు నిర్వహించడం జరిగింది పి ఆర్ టి యు సంఘంలోని రెండు గ్రూపులుగా విడిపోయారు ఒక ప్యానల్ నరసింహారెడ్డి ముస్తాఫా, రెండో ప్యానల్ నాగరాజ్ రవీందర్ ఈ ఎన్నికల్లో నువ్వా నేనా అన్నట్టు హోరాహోరిగా పోటీ జరిగింది ఈ పోటీలో మూడోసారి (హ్యాట్రిక్) విజయం కందనెల్లి నరసింహారెడ్డికి 97 ఓట్లురాగ, నాగరాజు69 ఓట్లు వచ్చాయి, నాగరాజు పై 28 ఓట్లతో నరసింహారెడ్డి విజయం సాధించారు, ఈ కార్యక్రమంలో పలువురు



టీచర్స్ సంఘ అధ్యక్షులు నరసింహారెడ్డిని ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు. టపాకాయలు కాల్చిస్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రధాన కార్యదర్శి రవీందర్ కు 85 ఓటు వచ్చాయి,ఎండి ముస్తాఫాకు 78 వచ్చాయి, ఎండి ముస్తాఫా పై ఏడు ఓట్లతో రవీందర్ విజయం సాధించారు వీరిని కూడా శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. మొత్తం సభ్యుల సంఖ్య 187, పోలైన ఓట్ల సంఖ్య 165, రెండు ఓట్లు చెల్లకపోయాయి, ఈ సందర్భంలో పిఆర్ టి యు టీఎస్ బషీరాబాద్ మండల శాఖ హ్యాట్రిక్ విజయం సాధించిన కందనెల్లి నరసింహారెడ్డి మాట్లాడుతూ నాకు మూడవసారి పి ఆర్ టి యు మండల శాఖ అధ్యక్షుడు మళ్ళీ అవకాశం ఇచ్చినందుకు ప్రతి ఒక్క ఉపాధ్యాయులకు టీచర్లకు సంఘం అధ్యక్షులకు ప్రత్యేక ధన్యవాదాలు మండల టీచర్ సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే జిల్లా పి ఆర్ టి యు సంఘం అధ్యక్షులతో సభ్యులతో మాట్లాడి టీచర్స్ సమస్యలు తీరుస్తామని పేర్కొన్నారు. పి ఆర్ టి యు డిస్టిక్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు, పలు మండలాల అధ్యక్షులు కార్యదర్శులు, బషీరాబాద్ మండల్ పి ఆర్ టి యు సంఘము ఉపాధ్యాయులు టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్



హుస్నాబాద్, సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి):
బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును తెలంగాణ భవన్ హైదరాబాద్ లో హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రస్తుతం నియోజకవర్గంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై అనుసరించాల్సిన వ్యూహం పార్టీకి క్యాడర్ ను చేయాల్సిన సమాయత్తంపై మాజీ మంత్రి కేటీఆర్ తో చర్చించినట్లు మాజీ ఎమ్మెల్యే సతీష్ తెలిపారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎక్కువ మంది పట్టభద్రులను ఎన్రోల్ చేయించాలని, పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకున్న విధంగా పనిచేయాలని, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం శ్రమించాలని పలు కీలక అంశాలను మాజీ మంత్రి కేటీఆర్ దిశా నిర్దేశం చేసినట్లు వెల్లడించారు.

# నేడు కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

-బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు హనుమండ్ల రాజి రెడ్డి

రాయపోల్ సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి.



సిద్దిపేట జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ కార్యక్రమం ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు హనుమండ్ల రాజి రెడ్డి తెలిపారు. ఉదయం 10:30 నిముషాలకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. రాయపోల్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన133 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు నేరుగా పంపిణీ చేయడం జరుగుతుందని, లబ్ధిదారులు సకాలంలో హాజరై చెక్కులు తీసుకోగలరని ఆయన పేర్కొన్నారు. మండల పరిధిలో వివిధ గ్రామాల నుండి కల్యాణలక్ష్మి పథకంలో ఎంపికైన లబ్ధిదారులు సకాలంలో జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకోవాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు హనుమండ్ల రాజిరెడ్డి తెలిపారు.

## డీకే శివకుమార్ ని కలిసిన చక్రధర్ గౌడ్



సిద్దిపేట ప్రజాజ్యోతి: కాంగ్రెస్ పార్టీ కీలక నేత, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ను బెంగళూరులో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదగోని చక్రధర్ గౌడ్

## అలుగు దాటుతుండగా నీటిలో పడి ఓ యువకుడు మృతి

మోమిన్ పేట్ సెప్టెంబర్24( ప్రజా జ్యోతి)



చెరువు అలుగు దాటుతుండగా జారి నీటిలో పడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మోమిన్ పెట్ పరిధిలోని టేకులపల్లి గ్రామంలో చోటు చేసుకుంది మోమిన్పేట్ ఎస్ ఐ అరవింద్ తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి మంగళవారం మోమిన్పేట్ మండలం టేకులపల్లి గ్రామానికి చెందిన మన్నె రాములు 53 కులము బిసి లేబర్ పని నిమిత్తం ఇంటి నుండి వెళ్లగా చెరువు యొక్క అలుగు దాటుతున్న క్రమంలో జారీ నీళ్లలో అకస్మాత్తుగా పడటం తో ఈత రాక నీటిలో మునిగిఆ యువకుడు మృతి చెందాడు అతని భార్య మన్నె లక్ష్మి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

## అంగవైకల్యత గుర్తించిన బాలల పర్యవేక్షణ

బొమ్రాస్ పేట సెప్టెంబర్ 24 ప్రజా జ్యోతి: బొమ్రాస్‌పేట కేంద్రంలోని రైతు వేదిక వద్ద మంగళవారం రోజు గౌరవ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ డిఎంహెచ్ఓ డాక్టర్ పల్వాన్ మరియు ఆకార్ ఆశా ఫౌండేషన్ -కూకట్పల్లి హైదరాబాద్ కు చెందిన వైద్యుల బృందం ఆగస్టు 2024 లో రిస్క్గా గుర్తించబడిన పిల్లలను తిరిగి పరీక్షించడానికి వచ్చి వారికి చికిత్సా విధానాలకు సంబంధించిన సూచనలను ఉంచారు. వారు నేటి శిబిరంలో వారి వారి యొక్క చికిత్స నిమిత్తం ప్రవేశానికి సంబంధించిన తేదీలు వైద్యశాల వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిహెచ్ఎంఓ రవీందర్ యాదవ్, మండల విద్యాధికారి హేమంత్ కుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ మండల్ పి ఆర్ టి యు టీఎస్ సర్వసభ సమావేశం






బషీరాబాద్ సెప్టెంబర్ 24 ప్రజాజ్యోతి

బషీరాబాద్ మండల కేంద్రంలో పిఆర్టియు సర్వసభ సమావేశం సోమవారం రోజు రాధాకృష్ణ మందిరంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ పి ఆర్ టి డిస్టిక్ అధ్యక్షులు గౌరవ అధ్యక్షులు పాల్గొనడం జరిగింది. వీరికి ఘనంగా శాలువా పూలమాలతో మండల పిఆర్టి సంఘం అధ్యక్షులు సభ్యులు సన్మానించారు ఈ సందర్భంలో డిస్టిక్ పి ఆర్ టి యు అధ్యక్షులు గౌరవ అధ్యక్షులు వారు మాట్లాడుతూ పిఆర్టియు సంఘం 1971 రోజున సంఘాన్ని స్థాపించారు సుమారు 53 సంవత్సరాలుగా ఉపాధ్యాయ సమస్యల సాధనలో ముందుండి ఎన్ని ప్రభుత్వ ఉత్తర్వులు సాధించిన ఉపాధ్యాయ ల ఆత్మగౌరవం నిలబెట్టిన సంఘమే పి ఆర్ టి యు నిలబడిందని అన్నారు.రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పదోన్నతులు,బదిలీలు,చక చక జరిగిపోవడం శుభపరిణామని పెండింగ్ డీఏలు, మంచి పిఆర్సి త్వరలో రావాలని కోరుకుంటున్నామని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల కొన్ని సమస్యలు ఉన్నాయి ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు మంజూరు చేయించడం పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను విడుదల చేయించడం, సిపిఎస్ విధానాన్ని రద్దు పరుస్తూ 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింప చేయుట గురించి పిఆర్టి సంఘం ఎంతో ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు. మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ, బషీరాబాద్ మండల్ బ్యాక్వర్డ్ కాబట్టి ఇక్కడ ఉన్న విద్యార్థులు చాలా పేద విద్యార్థులు ఉన్నారు కాబట్టి వారికి చక్కటి బోధన అందించాలనిఅన్నారు, అదేవిధంగా పిఆర్టియు మండల అధ్యక్ష ఎన్నికలు జరుగుతున్నాయి ఈ సంఘం అధ్యక్షుల్లో మహిళా అధ్యక్షులను కూడా ఎన్నుకోవాలని ఉపాధ్యాయులు మొత్తం సగం మంది టీచర్స్ ఉన్నారు కాబట్టి అవకాశం ఉంటే మహిళా టీచర్లకు కూడా అధ్యక్ష పదవికి అవకాశం ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ సంవత్సరం బషీరాబాద్ మండలంలో పదవ తరగతి పరీక్ష ఫలితాలు 80% పై రావాలని పేర్కొన్నారు, ఏఎంసి చైర్మన్ మాధవరెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో ప్రతి ఒక్కరికి ఉపాధ్యాయుడు ఉంటేనే చక్కటి పరిపాలన, ఉపాధ్యాయుడు లేకుంటే ఏ వ్యవస్థ ముందుకు రాదని, తెలంగాణ విషయంలో టీచర్స్ పాత్ర ఎంతో ఉందనిఅన్నారు, గురువులు నేర్పిన విద్యతోనే ఈరోజు ఈ స్థాయిలో ఉన్నామని మరియు బషీరాబాద్ మండలంలో విద్యాపరంగా ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేయండి ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పేద విద్యార్థులు చదువుకు సహకరిస్తామని పేర్కొన్నారు, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ గత పోయిన సంవత్సరాల్లో బషీరాబాద్ మండలంలో టీచర్స్ కొరత ఉండేది ఇప్పుడు ఆ సమస్య లేదు పాఠశాలలకు వచ్చేది నిరుపేద కుటుంబాలు కాబట్టి వారికి మంచి చదువులు చెప్పి ఉన్నత శిఖరాన్ని అందించాలని ఇక్కడ లాస్ట్ బార్డర్ ఉన్నదని ఉపాధ్యాయులు ఎటువంటి బాధపడొద్దు ఏవైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఇప్పుడు జరిగే పిఆర్టి ఎలక్షన్ లో అందరూ కలిసిమెలిసి పని చేసుకోవాలి గెలుపోటములు సహజమే వాటిని మనసులో పెట్టుకోవద్దు, మా రాజకీయాలు వేరు మీ రాజకీయాలు వేరు మీరు ఉపాధ్యాయులు కాబట్టి వాటిని ఇంతవరకే వదులు పెట్టుకోవాలి చక్కటి బోధన అందించాలని ఉపాధ్యాయులను కోరుకుంటున్నానే అన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ పి ఆర్ టి సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షులు వెంకటరెడ్డి రవికాంత్, ఈశ్వర్ గౌడ్, విజయ్ కుమార్, నర్సిరెడ్డి, నాగరాజ్ సాజిత బెగం, పార్వతి దేవి, రాములు, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్, రవి,గెజిటెడ్ హెచ్ఎంస్ వివిధ మండల పిఆర్టియు మండల అధ్యక్షులు, కార్యదర్శులు, బషీరాబాద్ మండల పిఆర్టియు సంఘం ఉపాధ్యాయులు, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పరిగి మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం





- పట్టణ అభివృద్ధి తోపాటు శానిటేషన్ పారిశుద్ధ్యం, విధి దీపాలు, మంచినీటి సరఫరా పై చర్చ
- రూ. 75 లక్షలతో అభివృద్ధి కొరకు వివిధ పనులు చేయుటకు కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం
- మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, కమిషనర్ వెంకటయ్య

పరిగి, సెప్టెంబర్ 24 (ప్రజాజ్యోతి):

పరిగి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ అధ్యక్షతన కౌన్సిల్ సభ్యులు, అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం సాదరణ సమావేశం నిర్వహించారు. ఈ సాధారణ సమావేశంలో భాగంగా పరిగి పట్టణ అభివృద్ధి తోపాటు శానిటేషన్ పారిశుద్ధ్యం, విధి దీపాలు, మంచినీటి సరఫరా, కుక్కల నివారణ తదితర అంశాలపై చర్చించి 75 లక్షల రూపాయలతో 14వ,15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా పట్టణ అభివృద్ధి వివిధ పనులు చేయుటకు కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానా ఆమోదం తెలిపారు. ఈ సాధారణ సమావేశంలో కౌన్సిల్ అలాగే కోఆప్షన్ సభ్యులు పురపాలక అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చౌడపూర్ మండల కేంద్రంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు





చౌడపూర్ మండల్ ( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్ 24 :

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో చాకలి ఐలమ్మ జయంతి జ్ఞాపకర్థం మండల స్థాయి క్విజ్ టాలెంట్ టెస్ట్ పరీక్ష నిర్వహించడం జరిగింది.మండలంలోనివివిధ గ్రామాల అన్ని స్కూల్లా నుంచి విద్యార్థులు ఈ పోటీ పరీక్ష లో పాల్గొనడం జరిగింది.ఈ పోటీ పరీక్ష లో ప్రతిభ కనభరిచిన విద్యార్థులకు తేదీ 26.09.2024 రోజు గురువారం రోజు వీరనారి చాకలి ఐలమ్మ జయంతి రోజున గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వటం జరుగుతుంది.అని యువజన సంఘాల నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్.పి హెచ్.ఎస్ పాఠశాలలో హెచ్.ఎం భాగ్యమ్మ మరియు స్కూల్ ఉపాధ్యా బృందం గ్రామపంచాయతీ కార్యదర్శి రాజీ రెడ్డి వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు కులకచర్ల సొసైటీ పి.ఎస్.సి.ఎస్ చేర్మెన్ నాగరాజు,మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు ఉమాపతి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్,యువజన సంఘాల నాయకులు బి. వెంకటేష్,చాకలి యాదయ్య,ఎరుకలి కృష్ణయ్య,స్కూల్ మాజీ చేర్మెన్ పుట్ట యాదయ్య,పరిగి రాములు,మణికంఠ,బోయిని బాల్ రాజు,సైదుపల్లి అంజి,రాములు,సేవ్య యాదయ్య,గ్రామ మాజీ ఉపసర్పంచ్ శివకుమార్,గ్రామ పెద్దలు పాల నర్సింలు,గిరి,చెందు,బాలు,బాల్ రాజ్ గౌడ్,స్కూల్ చేర్మెన్ అలవేలు,గోపాల్,సలీం,నర్సింహా గ్రామ యూవకులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం






చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 24 :

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ చౌడాపూర్ ప్రాథమిక పాఠశాలలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు, బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు రాములు,శశిధర్,వసంతకుమార్,శ్వేత,రామారావు,ప్రభాకర్,సునీత,బది లీపై వెళ్లిన సందర్భంగా మండల విద్యాధికారి హబీబ్ అహ్మద్,మండల నోడల్ అధికారి రామచందర్,ఉపాధ్యాయులు నరసింహులు,పాఠశాల చైర్మన్ స్వప్న,పాఠశాల ఉపాధ్యాయుల బృందం,విద్యార్థులు ప్రజాప్రతినిధులు పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ వారితో ఉన్న అనుబంధాన్ని స్మరిస్తూ ఒక్కింత ఉద్వేగానికి గురయ్యారు.విద్యార్థులు బాధాతప్త హృదయాలతో వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఎం.ఈ.ఓ హబీబ్ అహ్మద్ మాట్లాడుతూ.ఉపాధ్యాయులకు బదిలీ అనివార్యమే అని,ఉపాధ్యాయ జీవితంలో బదిలీలు అనేది సర్వసాధారణమని వారు ఎక్కడ పని చేసిన వారి సేవలు,జ్ఞాపకాలు మాత్రమే మదిలో శాశ్వతంగా నిలిచిపోతాయని,పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ హబీబ్ అహ్మద్,మండల నోడల్ అధికారి రామచందర్,ఉపాధ్యాయులు నరసింహులు,పాఠశాల చైర్మన్ స్వప్న,పాఠశాల ఉపాధ్యాయుల బృందం,ప్రజాప్రతినిధులు,పాల నరసింహులు,బి. వెంకటేష్,ఉమాపతి రెడ్డి,ఎరుకల కృష్ణయ్య,కావాలి గోపాల్,మణికంఠ,విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

– ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లికార్జున్

వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి):

వికారాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పొరుగు సేవల పద్ధతిలో ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లికార్జున్ ఒక ప్రకటనలో తెలిపారు. ల్యాబ్ అటెండెంట్ – 15 పోస్టులు, డాటా ఎంట్రీ ఆపరేటర్ – 07 పోస్టులు, రేడియో గ్రాఫిక్ టెక్నీషియన్ – 03 పోస్టులు, సిటీ స్కాన్ టెక్నీషియన్ %-% 03 పోస్టులు, ఈసీజీ టెక్నీషియన్ – 02 పోస్టులు, అనస్థీషియా టెక్నీషియన్ – 04 పోస్టులు, దోబి – 04 పోస్టులు, ఎలక్ట్రిషన్ %-% 02 పోస్టులు, ప్లంబర్ – 01 పోస్టు, డ్రైవర్ (హెవీ వెహికల్) – 01 పోస్టు, థియేటర్ అసిస్టెంట్–04 పోస్టులు, గ్యాస్ ఆపరేటర్ – 02 పోస్టులు, వార్డ్ బాయ్ – 04 పోస్టులు, మొత్తం (52) పోస్టులు పొరుగు సేవల పద్ధతిలో భర్తీ చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 27, 28, 30వ తేదీలలో కళాశాల కార్యాలయంలో దరఖాస్తులుస్వీకరించబడతాయనిఆప్రకటనలోపేర్కొన్నారు.పూర్తివివరాల కు www.gmcvikarabad.org వెబ్ సైట్ ను సందర్శించవలసిందిగా సూచించారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి):

శీరంగపురం మండలం నాగరాల గ్రామం సెంటర్ 1కు చెందిన పులేందర్ కుటుంబం రోడ్డు ప్రమాదానికి గురై ఇద్దరు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం కుటుంబం అధైర్య పడకూడదని కుటుంబానికి తను ఎల్లవేళలా అండదండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా కల్పించారు.చిన్నారుల విద్యాభ్యాసం ఇందిరమ్మ ఇల్లు కుటుంబానికి కావాల్సిన అందే సదుపాయాలను ఏర్పాటు చేయిస్తామని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.కార్యక్రమంలో శ్రీ రంగపురం, పెబ్బేరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లాలో మంత్రుల బృందం పర్యటన

-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

సెప్టెంబర్ 25న బుధవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, రాష్ట్ర ఆరోగ్యశాఖ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, జిల్లా మంత్రివర్యులు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లతో కూడిన మంత్రుల బృందం నాగర్ కర్నూలు జిల్లాలోని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా కొల్లాపూర్ మండలం ఏల్లూరు రిజర్వాయర్, బిజినపల్లి మండలం వట్టెం వద్ద నిర్మిస్తున్న వెంకటాద్రి రిజర్వాయర్లను సందర్శించి అక్కడ కొనసాగుతున్న పనులను పరిశీలించి, అనంతరం నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజా ప్రతినిధులు, ఆయా జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

# బదిలీ అయిన ఆరోగ్య సిబ్బందికి సన్మానం



నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 24 సెప్టెంబర్ :

బిజినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయుర్వేద వైద్యశాలలో పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లిన పలువురు ఆరోగ్య సిబ్బందిని మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా సన్మానం నిర్వహించారు.బదిలీ అయిన నర్సింగ్ అధికారి మానస,మహిళ ఆరోగ్య కార్యకర్త కే.మంగ,ఆయుర్వేదిక్ ఫార్మసిస్ట్ పి. మురళీకృష్ణ గౌడ్ లతో పాటు బదిలీపై వచ్చిన ఆరోగ్య విస్తరణ అధికారి అశోక్ కుమార్,ఆరోగ్య సూపర్వైజర్ కే.గంగ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ హాజార్ అహ్మద్,ఆయుర్వేద ఫార్మసిస్ట్ వెంకటస్వామి,సీనియర్ అసిస్టెంట్ అవనిజ లను వైద్యాధికారి డాక్టర్ ఎం.శివకుమార్ ఘనంగా శర్మానించారు.ఈ సందర్భంగా ఆయన శివకుమార్ మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీ సహజమేనని నిబద్ధతతో పనిచేసే వారికి ఎప్పుడు గుర్తింపు ఉంటుందని అన్నారు.బదిలీపై వెళ్ళిన వారు ఇక్కడ సుదీర్ఘకాలం పనిచేసి ప్రజలకు అన్నీ వేళలా అందుబాటులోఉండి మెరుగైన వైద్య సేవలను అందించి మంచి పేరు తెచ్చుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అశోక్,ల్యాబ్ టెక్నీషియన్ అంజనేయులు,హెల్త్ అసిస్టెంట్ యాదగిరి, మహిళా ఆరోగ్య కార్యకర్తలు బేబీ ఉమా,శ్వేత, విజయలక్ష్మి,సౌమ్య,రమా,మీనా,తామర ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జోనల్ లెవెల్ కు ఎంపికైన సరస్వతి విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు



అల్లంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి)సెప్టెంబర్ 24)

:జోగులంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం శాంతినగర్ సరస్వతి హై స్కూల్ పాఠశాల నుండి అండర్ 14 కబడ్డీ బాలికల విభాగంలో జోనల్ లెవెల్ లో సెలెక్షన్ శిరీష,సోనిప్రియ వడ్డేపల్లి ఎస్.జి.ఎఫ్. మండల స్థాయ్ లో గెలుపొంది,జిల్లా స్థాయ్ లో మంగళవారం గద్వాల ఇండోర్ గ్రౌండ్లో జరిగిన పోటీలలో అండర్ 14 కబడ్డీ బాలికల విభాగంలో జోనల్ లెవెల్ లో సెలెక్ట్ కావడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ మమత తెలిపారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ మమత మాట్లాడుతూ..పోటీ ఏదైనా తనదైన ముద్రను సరస్వతి విద్యానికేతన్ హై స్కూల్ వేసుకుంటుందని చదువుతోపాటు అన్నింటిల్లో ముందుండాలని విద్యార్థులను అభినందించడం జరిగింది.

# మర్పల్లి పోలీస్ స్టేషన్ లో దళిత యువకులపై థర్డ్ డిగ్రీ



- విచారణ పేరుతో చిత్రవధ
-పోలీసుల దెబ్బలు తట్టుకోలేక స్టేషన్లో నుంచి పరారైన యువకుడు
-ఎస్సై పై చర్య తీసుకోవాలని బాధిత కుటుంబాలు పోలీస్ స్టేషన్ ముందు ధర్నా
- మాజీ ఎమ్మెల్యే ఆనంద్ పోలీసుల వైఖరిని ప్రశ్నించారు
- దళిత యువకులను చిత్రవధ చేసిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని ఎస్పీకి ఫిర్యాదు చేశారు

వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబరు 24(ప్రజా జ్యోతి):

విచారణ పేరుతో ఇద్దరు దళిత యువకులను అదుపులోకి తీసుకొని మర్పల్లి పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. స్టేషన్ లో పోలీసుల దెబ్బలకు తట్టుకోలేక ఒక యువకుడు పోలీస్ స్టేషన్ నుంచి పరారీ అయ్యాడు. ఈ విషయమై బాధిత కుటుంబాలు పోలీస్ స్టేషన్ ముందు ధర్నాకు దిగారు. వారికి మద్దతుగా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆందోళనకు దిగడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో జరిగింది వివరాల్లోకి వెళితే. ఒక కేసుల విచారణ కోసం మర్పల్లి ఎస్సై సురేష్ కొందరు పోలీసులతో మంగళవారం తెల్లవారుజామున మర్పల్లి మండలం పట్లూరు గ్రామానికి చెందిన మర్పల్లి ప్రవీణ్ కుమార్, నవీన్ కుమారులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం పోలీసులు ఆ దళిత ఇద్దరి యువకులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. పట్లూరు గ్రామ శివారులో ఒక గుర్తు తెలియని శవం దొరికింది. ఈ విషయమై మర్పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదే క్రమంలో పట్లూరు గ్రామానికి చెందిన మర్పల్లి రాములు అనే మతి స్థిమితం సరిగ్గా లేని అవివాహిక వ్యక్తి గత వారం రోజుల క్రితం నుంచి కనిపించకుండా పోయాడు. ఈ విషయమై ఆ వ్యక్తి కుటుంబ సభ్యులు వెతికినా ప్రయోజనం లేకపోయింది. పట్లూరు శివారులో గుర్తు తెలియని వ్యక్తి శవం లభించడంతో ఎవరో వ్యక్తులు మర్పల్లి రాములు మిస్సింగ్ విషయమై పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఇదే కేసు విషయమై అనుమానితులుగా ఇద్దరు దళితుల యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణ పేరుతో కాళ్లపై చేతులపై తోలు బెల్టుతో కొట్టారు. పోలీసుల దెబ్బలకు





తట్టుకోలేక మర్పల్లి ప్రవీణ్ కుమార్ పోలీసులను నెట్టివేసి స్టేషన్ నుంచి పరారీ అయ్యాడు. పోలీసులు వెంబడించి పట్టుకునే ప్రయత్నం చేసినా దొరకలేదు. స్టేషన్ లో ఉన్న మరో దళిత యువకుడు నవీన్ కుమారును పోలీసులు చేతులపై తోలు బెల్టుతో కొట్టి చిత్రవధ చేశారు. వాళ్ల కాళ్లు చేతులు పోలీసులు కొట్టిన దెబ్బలకు వాచిపోయి పోయాయి. అంతేకాకుండా ఇదే కేసు విషయమై దళిత యువకుల తల్లిదండ్రులు మర్పల్లి మొగులయ్య శ్యామలమ్మలను పోలీసులు విచారణ పేరుతో స్టేషన్ కు పిలిపించి కూర్చో పెట్టారు. ఇలా పోలీసులు మానసికంగా వేధించారు. ఈ విషయమై పోలీస్ స్టేషన్ నుంచి పరారీ అయినా మర్పల్లి ప్రవీణ్ కుమార్ మీడియాకు పోలీసు ఉన్నతాధికారులకు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు సమాచారం అందించారు. దీంతో వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ దళిత యువకులపై పోలీసుల వైఖరిని ప్రశ్నించడానికి మర్పల్లి పోలీస్ స్టేషన్ కు రావడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు ఉద్దేశపూర్వకంగా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై వేధింపులకు పాల్పడుతున్నారని పోలీసులను ప్రశ్నించడంతో పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ. తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. తమకు న్యాయం చేయాలంటూ దళిత కుటుంబాలు పోలీస్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగారు. పరిస్థితి చేయి జారిపోకుండా మోమిన్ పేట సిఐ నవీన్ కుమార్, నవాబుపేట మోమిన్ పేట ఎస్ఐలను కొందరు పోలీసులను మర్పల్లికి రప్పించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. బాధితులకు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మద్దతు పలకడంతో వారంతా పోలీస్ స్టేషన్ ముందు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేయడంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ఈ విషయం తెలియగానే వికారాబాద్ డిఎస్పి హుటా హుటిన మర్పల్లి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఈ కేసు విషయమై మోమిన్ పేట సిఐ నవీన్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ఒక కేసు విషయంలో ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకొని విచారించామని పోలీసులు వారిని కొట్టలేదని తెలియజేశారు. ఇందులో నుంచి ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి పరారీ అయ్యాడని వివరించారు. ఇదే విషయమై వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ బాధిత కుటుంబాలతో వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి కి మర్పల్లి ఎస్ఐ సురేష్ పనితీరుపై ఫిర్యాదు చేశారు. మర్పల్లి ఎస్సై సురేష్ అధికార పార్టీ నాయకులకు కొమ్ము కాస్తూ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలను వేధింపులకు గురి చేస్తూ అక్రమ కేసులు వేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై విచారణ జరిపి దళిత యువకులను దండించిన ఎస్సై పై చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# పోలీసు ఉద్యోగం ప్రజలకు సేవ చేసే అదృష్టంగా భావించాలి

- శిక్షణలో నేర్చుకున్న విషయాలు సర్వీస్ లో ఉపయోగపడతాయి
- నూతన సబ్ ఇన్స్పెక్టర్ లతో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి):



నూతన సబ్ ఇన్స్పెక్టర్లు పోలీసు ఉద్యోగం ప్రజలకు సేవ చేసే అదృష్టంగా భావించాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ కే.నారాయణరెడ్డి అన్నారు. ఇటీవల టీఎస్పీఏ లో శిక్షణ పూర్తి చేసుకొన్నా 17 మంది సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ అధికారులు జిల్లా నందు రిపోర్ట్ చేయడం జరిగింది. ఈ అధికారులతో జిల్లా ఎస్పీ సమావేశం నిర్వహించారు. ప్రజలకు సేవ చేయడానికి పోలీస్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం రావడం అనేది చాలా మంచి విషయంని ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రతి ఒక్కరు పోలీస్ డిపార్ట్మెంట్ కు మంచి పేరు వచ్చే విధంగా పని చేసి ఒక మంచి పోలీస్ అధికారిగా గుర్తింపు తెచ్చుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో శిక్షణ పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు సంతస్థలానికి త్వరలోనే కంపౌండ్ ఏర్పాటు





-రైతు రుణమాఫీ పై మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ నాయకులకు లేదు

-మార్కెట్ యార్డును అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందాం

-ఇంతగా అభిమానం చూపే పెబ్బేరు మండల ప్రజలను గుండెల్లో పెట్టి చూసుకుంటా

-వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 24(ప్రజా జ్యోతి):

తనపై ఇంత అభిమానం చూపి వనపర్తి ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజలందరికీ రుణపడి ఉండి పనిచేస్తానని వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.మంగళవారం వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై అధ్యక్ష ఉపాధ్యక్షులతో పాటు డైరెక్టర్లు అందరినీ సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా పెబ్బేరు పట్టణానికి వచ్చిన ఎమ్మెల్యేకు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు డప్పు వాయిద్యాల మధ్యన బాణాసంచా కాల్చుతూ ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పెబ్బేరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తాను ఎల్లవేళలా కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన మార్కెట్ యార్డ్ కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు డైరెక్టర్లు అందరూ మార్కెట్ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.కబ్జాకు గురైన పెబ్బేరు సంత స్థలానికి తాను కావలదారుడుగా ఉండి 30 ఎకరాల 22 కుంటలకు దగ్గరుండి కంపౌండ్ వాల్ ఏర్పాటు చేయిస్తారని ఆయన అన్నారు.రైతు రుణమాఫీ పై మాట్లాడి నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదని లక్ష రుణమాఫీ చేస్తామని విడతల వారీగా అన్నదాతలను ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని ఎమ్మెల్యే విమర్శించారు.రైతు భీమా, రైతు భరోసా పథకాలను పక్కాగా అమలు చేసి రైతు శ్రేయస్సు ప్రభుత్వ శ్రేయస్సుగా నిలిపేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోందని పేర్కొన్నారు.2014లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అప్పుడు గెలుపొందిన బిఆర్ ఎస్ పార్టీకి 69 వేల కోట్లు అప్పు చూయిస్తే కేవలం 10 సంవత్సరాలలో %ఎతీం% పార్టీ ఆరు లక్షల 80 వేల కోట్ల రూపాయలను అప్పుగా చూపించి రాష్ట్రాన్ని దివాలా తీయించిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ అని అన్నారు.రానున్న గాంధీ జయంతి నుంచి రాష్ట్రంలోని ప్రజలందరికీ డిజిటల్ రేషన్ కార్డులు అందజేస్తామని తెలిపారు.ఈ డిజిటల్ రేషన్ కార్డు తో పాటు ఆరోగ్యశ్రీ కార్డు సైతం ఉంటుందని ఆయన వివరించారు.గతంలో కాంగ్రెస్ పార్టీ అందించే తొమ్మిది రకాల రేషన్ సరుకులను అందించనున్నట్లు పేర్కొన్నారు.కొంతమంది బిఆర్ఎస్ నాయకులు పని లేక పాత పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారని విమర్శిస్తున్నారని,2009లో ప్రారంభించిన కల్వకుర్తి ఎత్తిపోతులకు అక్కడక్కడ బొక్కలు పెట్టి తామే సాగు నిరంధించామని ప్రగల్బాలు పలికే వీరు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.ఇండ్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అర్హతలైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు త్వరలోనే అందుతాయని తెలిపారు.పెబ్బేర్ పట్టణంలోని ప్రతి వార్డును అన్ని విధాల బాగు చేస్తామని అభివృద్ధి చేసేందుకు తను వెళ్లవెల్ల కృషి చేస్తానని పెబ్బేరు ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఎల్లవేళలా ఆదరించాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ ఫోన్లలో మంచి విషయాలను గ్రహించాలి

-ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పుట్ట మౌనిక

నాగర్ కర్నూల్ప్రజా జ్యోతి 24 సెప్టెంబర్:



విద్యార్థులు మొబైల్ ఫోన్ల ద్వారా మంచి విషయాలను గ్రహించాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పుట్ట మౌనిక అన్నారు.రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశానుసారం మంగళవారం తాడూర్ మండల పరిధిలోని ఐతోల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పుట్ట మౌనిక ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పిల్లలకు చదువు తప్ప వేరే ఆలోచన ఉండకూడదని, ఉపాధ్యాయులు చెప్పిన ప్రతి విషయాన్ని అవగాహన చేసుకుని కష్టం తో కాకుండా ఇష్టం తో చదివి ఉన్నత భవిష్యత్తును సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.పాఠశాల పిల్లలు మొబైల్ వాడే సందర్భంలో మంచి విషయాలను గ్రహించాలని,చెడు విషయాల జోలికి వెళ్ళొద్దని తల్లిదండ్రుల ఫోన్ వాడే సందర్భంలో మెసేజ్ లు గాని వస్తే వాటిపైన క్లిక్ చేయరాదని అన్నారు.ఈనెల 28న మెగా లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసులను కక్షి దారులు రాజీమార్గంలో ఎలాంటి రుసుము లేకుండా పరిష్కరించుకోవచ్చు అన్నారు.కోర్టులో క్రిమినల్ కేసులు ఉన్నవారు న్యాయవాదిని నియమించుకునేందుకు స్తోమత లేకపోయినా వారికి పొందడానికి ఉచితంగా న్యాయవాదిని నియమించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మధుసూదన్ రావు,బాబు పియర్స్,శ్యాం ప్రసాద్ రావు, రామచందర్,సిఐ గారు కనకయ్య గౌడ్, ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి కోర్టు సిబ్బంది కేశవరెడ్డి,రాజు,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హి సేవ పట్టణ పరిశుభ్రత మనందరి బాధ్యత. పురపాలక కమిషనర్ వి. శ్యాంసుందర్.



అచ్చంపేట సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)

స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా అచ్చంపేట పట్టణంలోని పురపాలక శాఖ ఆధ్వర్యంలో పురపాలక శాఖ కార్యాలయం నుండి లింగాల చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం లింగాల చౌరస్తాలో మానవహారం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. స్వచ్ఛత కీ ప్లేట్స్ తడి చెత్త,పొడి చెత్త అవగాహన కార్యక్రమం కల్పించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణ ప్రజలు చెత్తను బహిరంగ ప్రదేశాలలో వేయకూడదని, తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి మున్సిపాలిటీ చెత్త వాహనాలలో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సిబ్బంది, జడ్.పి.హెచ్.ఎస్ సిబ్బంది, విద్యార్థులు, మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

-జిల్లా అధ్యక్షుడు సాదిఖ్ పాష



నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 24 సెప్టెంబర్ :

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షుడు సాదిఖ్ పాషా ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు.డీలర్లకు గౌరవ వేతనం 5000 అందించి కమిషన్ పెంచే ప్రతిపాదనను అమలులోకి తెచ్చేలా ముఖ్యమంత్రి,పౌరసరఫల శాఖ మంత్రితో చర్చించి డీలర్ల సమస్య పరిష్కారానికి సహకరించాలని కోరారు.ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రకారం రేషన్ షాపులలో మరిన్ని నిత్యావసర సరుకులు అందించాలని అన్నారు,రేషన్ డీలర్ల దీర్ఘ కాలిక సమస్యల పారష్కారానికి చొరవ చూపాలన కోరారు.గత ప్రభుత్వం హయాంలో పలుమార్లు ఆందోళన చేసినా పట్టించుకోలేదని,ప్రజా ప్రభుత్వం ఏర్పాటులో ప్రత్యక్ష, పరోక్షంగా డీలర్ లు భాగస్వాములు అయ్యారని అన్నారు.ప్రజాభిప్రాయం మేరకు రేషన్ షాపులలో జనవరి 2025 నుండి సన్న బియ్యం అందించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల డీలర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పరిపాలన వల్లనే కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధి:మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సిములు

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి సెప్టెంబర్24:



నారాయణపేట జిల్లా మద్దూరు తెలంగాణ రాష్ట్ర సీఎంగా ప్రాతినిథ్యం వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం నుండి గెలుపొందడం వల్లనే రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలతో పాటు ప్రత్యేకంగా కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సిములు ఫోన్ ద్వారా విలేకరులతో చిట్ చాట్ గా మాట్లాడారు.మద్దూరు పట్టణ కేంద్రానికి డిగ్రీ కళాశాల,ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల ఏర్పాటు మరియు 6 కోట్లతో పట్టణ కేంద్రంలో డివైడర్ రోడ్డు, 25 కోట్లతో గురుకుల పాఠశాల,8 కోట్ల రూపాయలతో మద్దూరు నుండి నారాయణ పేట వెళ్లే రోడ్డు విస్తీర్ణం అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు.మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి గత 5 సంవత్సరాలు ఎమ్మెల్యేగా కొనసాగిన నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులకు శ్రీకరం చుట్టూ లేదని అన్నారు. కొమ్మూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాల నందు ముక్కిన బియ్యంతో మధ్యాహ్న భోజనం పెట్టడం అనే అంశం అవాస్తవమని రాజకీయ కోణంతో నిలువ ఉన్న బియ్యాన్ని ప్రత్యేకంగా భూతద్దంతో చూసి ఈ ప్రాంతంలో రాజకీయలజడి కొనసాగించాలనే కోణంలో ఉన్నారని ఎద్దేవా చేశారు. కొడంగల్ నియోజకవర్గం అన్నది మరికొన్ని రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శనీయవంతంగా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. మద్దూరు మండల కేంద్రంలో అన్ని గ్రామాలను అభివృద్ధికి సూచికగా మారుస్తామని ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రతిపక్ష పార్టీలు,సహచరులు సహకరించాలని కోరారు.

## ఘనంగా ఎన్ఎస్ఎస్ డే వేడుకలు



నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో ఎన్ఎస్ఎస్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వివిధ నాటక ప్రదర్శనలతో బస్టాండ్లో ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ కళ్ళ ముందు ఏదైనా సంఘటన జరిగినప్పుడు ప్రతి ఒక్కరం మానవతా దృక్పథంతో స్పందించి సహాయం చేయాలని తెలిపారు. మరోవైపు ఈ కార్యక్రమంలో ప్రధాన రహదారి గుండా బస్టాండ్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యొక్క గొప్పతనం అవసరం గురించి విద్యార్థులు నినాదాలతో అవగాహన కల్పించారు. అనంతరం కళాశాలలో విద్యార్థులు ఎన్ఎస్ఎస్ పేరుతో ప్రదర్శన కల్పించి ముగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కమర్ షాజహాన్ సుల్తానా మరియు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రామకృష్ణ ఇతర అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి దరఖాస్తులను ఈ నెల 30 లోగా పరిష్కరించాలి





-జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్

నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 24 సెప్టెంబర్

ధరణి పోర్టల్ లో పెండింగ్ దరఖాస్తులను ఈనెల 30లోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భదామత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ సీతారామారావు, దేవ సహాయం,ఏవో చంద్రశేఖర్,ఆర్డీవోలు తహసీల్దారులతో ధరణిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పోర్టల్ లో భూములకు సంబంధించిన దరఖాస్తులు పెండింగ్ మ్యూటేషన్లు,ఆధార్ సీడ్డింగ్,సక్సేషన్,ప్రొహిబిటరీ ప్రాపర్టీ తదితర అన్ని రకాల దరఖాస్తులను పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆర్డీఓ లు, ఎమ్మార్వోలను ఆదేశించారు.ముఖ్యంగా ముఖ్యమంత్రి ప్రజావాణి,కోర్టు ప్రజావాణి కేసుల అంశాలపై వచ్చే దరఖాస్తులను,స్పెషల్ ట్రిబ్యునల్ కు సంబంధించిన అంశాలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని,ధరణిలో ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా వ్యాప్తంగా ధరణి పోర్టల్ లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరత గతిన పూర్తి చేయాలని అదేవిధంగా రెవెన్యూ కు సంబంధించిన అంశాలపై దృష్టి సారించాలని షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలకు ప్రత్యేక చొరవ చూపాలని ప్రతి రోజూ రెవెన్యూ ధరణి సమస్యలపై ఉదయం 10:30 గంటలకు సమగ్ర సమాచారాన్ని వెల్లడించాలని,ధరణి దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించిన ప్రగతి గురించి రోజువారిగా పరిశీలన జరపాలని ఆర్డీవోలను సూచించారు.ఈ సమావేశంలో ఆర్డీవోలు సురేష్,శీను,మాధవి, నాగరాజు,చంద్రశేఖర్,యూసుఫ్ అలీ,మసూద్, తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# మాకు మాత్రం ప్రాణాంతకమైన గదుల్లో విద్యలు





ఎంఈఓ ఉన్నట్టా? లేనట్టా?

ఉంటే ఎందుకు పట్టించుకోవడం లేదు?

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 24:

జోగులాంబ గద్వాల జిల్లా ఐజ సంతబజార్ లోని బీయుపిఎస్ పాఠశాలలో ఒకవైపు గదులు దాదాపు పది సంవత్సరాల నుండి రోజురోజుకు పతనమై పోతున్నాయి.ఎప్పుడో 100 సంవత్సరాల క్రితం నిర్మించిన పాత భవనం పిల్లలకు చదువులు చెప్పాలాలేక కూలుతున్న భవనానికి భయపడి చావుకొని తెచ్చుకోవాలో తెలియని అయోమయ పరిస్థితి ఉపాధ్యాయులది. కూలుతున్న భవనం కింద కూర్చుని చదువులు చెప్పించుకుంటున్నాము ఎప్పుడు ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసి పోతాయో కూడా తెలియని పరిస్థితి మరియు ఆ భవనం ఎందుకు కులుతుందో కూడా తెలియని అమాయకపు దుస్థితి విద్యార్థులది.గతంలో తమిళనాడులో పాఠశాల కూలి ఎంతో మంది విద్యార్థులు మృత్యువాత పడ్డారని పత్రిక కథనాలు విన్నాము.అధికారులకు నాయకులకు ఎన్నిసార్లు విన్నవించిన చెవిటి వాని ముందు శంఖం ఊదినట్టుగానే ఉంది పరిస్థితి.అధికారులకు జీతాలు చాలకపోతే ధర్నాలు చేస్తారు, రాస్తారోకోలు చేస్తారు. నాయకులు తమ స్వార్థం కోసం బందులు ధర్నాలు రాస్తారోకలు చేస్తారు.ఇది పసిపిల్లలు కాబట్టి అడిగే నాథుడు లేదని పిల్లలు ఏమైపోతే మాకు ఏమిటి అనే నిర్లక్ష్య భావనతో వ్యవహరిస్తున్నారా,అని పిల్లల తల్లిదండ్రులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండల అధికారి ఉన్నాడో లేడో కూడా తెలియని పరిస్థితి ఎందుకంటే అతనికి ఎంఈఓ రెండు మూడు మండలాలు ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నాడు. కనీసం పాఠశాలకు వచ్చి పాఠశాల యొక్క స్థితిగతులను చూసుకునే సమయము కూడా దొరకదా ఈ మండల అధికారికి అంటూ పిల్లల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.ఇక పాలకులతీరు ఇక ప్రస్తుత పాలకుల పరిస్థితి విద్య వైద్యం గూర్చి ఏనాయకుడైన పట్టించుకుంటున్నాడా పుట్టినరోజ,వివాహ వేడుకలకు ప్రతి వేడుకలకు హాజరయ్యే నాయకులకు వాటికి సమయ సందర్భం ఉంటుందే కానీ పతనమవుతున్న పాఠశాలల గురించి వైద్యశాల గూర్చి సమయం దొరకదేమో అన్న రీతిగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితిలో ఏ నాయకుడైనా శిథిలమవుతున్న పాఠశాలలు కానీ వైద్యశాలలు గాని సందర్శించి వాటి గురించి చర్యలు తీసుకుంటారా లేదా? ప్రజలకు కనీస అవసరాలు విద్య వైద్యం వీటి గురించి ఏ నాయకుడు పట్టించుకోవడంలేదని ప్రజల్లో విమర్శలు వెలువెత్తుతున్నాయి.ఇవి ఏ ప్రభుత్వానికైనా పెట్టుబడి పెట్టేదే కానీ ఆర్థిక వనరులు సమకూర్చే వ్యవస్థలు కావని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా ? నేటి బాలలే రేపటి పౌరులని ఆ పౌరులే ఆరోగ్యపరంగా చితికిపోయిన విద్యా వ్యవస్థ దారుణంగా పడిపోతుందని మేధావి వర్గం అంటున్నారు.ఏది ఏమైనా పేద ప్రజలకు ప్రభుత్వ విద్యాలయాలే విద్య ఆలయాలని అటువంటి విద్య వసతులు కుంటు పడకుండా చూడాలని కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకొంటున్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది కూడా కూల్చేస్తాం!

-హైడ్రా కమీషనర్ రంగనాథ్ సంచలన కామెంట్స్!
-మాకు ప్రభుత్వం ఫుల్ ఫ్రీడమ్, రైట్స్ అనేవి ఇచ్చింది
-ఇందులో ఎలాంటి రాజకీయ బేధాలు చూపడం లేదు
-హైడ్రా ఎవరిపై కక్షచర్యలకు పాల్పడటం లేదు.

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి




ప్రస్తుతం నగరంలో అక్రమ నిర్మాణల పై ఏ స్థాయిలో కొరడా ఝుళిపిస్తుందో? ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ముఖ్యంగా నగరంలోని చెరువులు, నాలాలు, బఫర్ జోన్ లో ఉన్న అక్రమ స్థలాలను కబ్జాలు చేసి నిర్మించిన భవనాలను హైడ్రా నిర్ధాక్ష్యంణంగా కూల్చేస్తుంది. ఇక ఈ విషయంలో సామాన్యులు, ధనికులు అనే తేడా లేకుండా రూల్స్ కు భిన్నంగా ఉన్న అక్రమ నిర్మాణాలను గుర్తించి తమ తన బుల్డోజర్లతో విరుచుకుపడుతుంది. అయితే ఈ చర్యలపై ఇప్పటికే నగర వ్యాప్తంగా పలు విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే హైడ్రా కావలనే ఈ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని కొందరంటే హైడ్రా దూసుకుపోతూ తీసుకుంటున్న నిర్ణయాలపై ప్రశంసలు కురిపిస్తున్నారు. కానీ, కొన్ని చోట్ల హైడ్రా రాజకీయ నేతలు అక్రమించే నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదని, హైడ్రా ఉక్కుపాదం పేదవారు, మధ్యతరగతి కుటుంబాలపైనే అని తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. అంతేకాకుండా ప్రభుత్వంలో ఉన్నవారికి చెందిన భవనాలను కూలుస్తారా వారు అక్రమించిన ఇళ్ల స్థలాలపై చర్యలు తీసుకుంటారా? అనే ప్రశ్నలు తలెత్తున్నాయి. ఇక ఇదే విషయం పై తాజాగా ఓ ఇంటర్వ్యూ లో పాల్గొన్న హైడ్రా కమీషనర్ రంగనాథ్ కు ఎదురవ్వగా ఆయన సంచలన కామెంట్స్ చేశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న హైడ్రా కమీషనర్ రంగనాథ్ కు ఇటీవల కాలంలో గతం కంటే హైడ్రా కూల్చివేతలు జోరుగా కొనసాగుతున్నాయి. అయితే ఈ హైడ్రాకూల్చివేతలు సామాన్యులకేనా ప్రభుత్వ అధికారంలో ఉన్న వారు అక్రమించే స్థలాలను ఎందుకు గుర్తించడం లేదు? వాటిని ఎందుకు కూల్చడం లేదు? ఇది ఎంత వరకు కరెక్ట్ దీనిపై మీ స్పందన ఏమిటంటూ ప్రశ్నించారు. దీనిపై స్పందించిన కమీషనర్ రంగనాథ్ మాట్లాడుతూ నగరంలో హైడ్రా కూల్చివేతలు అనేవి కొనసాగుతునే ఉంటాయి. హైడ్రా ఎప్పుడు నిబంధనలకు లోబడే హైడ్రా ఎల్లావేళలా పని చేస్తుంది. కనుక అక్రమాలకు పాల్పడిన వారెవ్వరైనా సరే మేము విడిచిపెట్టం అందుకు మాకు ప్రభుత్వం ఫుల్ ఫ్రీడమ్, రైట్స్ అనేవి ఇచ్చింది. కనుక తప్పు చేసింది ఎవరైనా సరే అది పెద్ద చిన్న అనేది చూడాం. అది సీఎం రేవంత్ రెడ్డి అయినా సరే వారి అక్రమ నిర్మాణాలు ఉన్నా తక్షణమే కూల్చివేస్తాం. అందుకు మాకు ప్రభుత్వం పూర్తి సహకారాన్ని అందిస్తుంది. కనుక ఈ విషయంలో హైడ్రా ఎవరిపై కక్షచర్యలకు పాల్పడటం లేదు. ఇందులో ఎలాంటి రాజకీయ బేధాలు చూపడం లేదని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం హైడ్రా కమిషనర్ చేసిన సంచలన కామెంట్స్ అనేవి సోషల్ మీడియా లో వైరల్ గా మారాయి. మరి, తప్పు చేస్తే సీఎం రేవంత్ రెడ్డిది అయిన కూల్చేస్తాం అంటూ కమీషనర్ రంగనాథ్ తాను చేసిన కామెంట్స్ పై తమ అభిప్రాయాలను హైడ్రా దృష్టి కి తెలియజేయవల్సిందిగా కోరారు.

# స్పీకర్‌కు హైకోర్టు నోటీసు 10 మంది ఎమ్మెల్యేలకూ తాఖీదులు

-కౌంటర్లు దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశం
-ఫిరాయింపుదార్లకు జీతభత్యాలు నిలిపివేయాలి
-ఆ ఎమ్మెల్యేలను అసెంబ్లీలోకి అనుమతించకూడదు
-ఓటింగ్‌లో పాల్గొనకుండా అనర్హులను చేయాలి
-ప్రజాప్రయోజన వ్యాజ్యంలో కేఏ పాల్ విజ్ఞప్తి
-తెలుగు రాష్ట్రాల్లో వ్యాపారంగా మారిన ఫిరాయింపులు కేఏ పాల్

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి



బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై గెలుపొంది అధికార కాంగ్రెస్ పార్టీ పంచన చేరిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యంలో హైకోర్టు రాష్ట్ర శాసనసభ స్పీకర్‌కు నోటీసులు జారీచేసింది. సాధారణంగా స్పీకర్‌కు కోర్టులు నోటీసులు జారీ చేయవు. స్పీకర్ కార్యాలయానికో, స్పీకర్ కార్యదర్శికో నోటీసులు జారీ చేసి సంబంధిత కేసులపై విచారణ చేపడతాయి. అయితే పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించడాన్ని సవాలు చేసిన కేసులో తొలి ప్రతివాదిగా ఉన్న శాసనసభాధిపతి (స్పీకర్)కి నోటీసులు ఇవ్వడం గమనార్హం. ఆ తర్వాత ఇతర ప్రతివాదులైన రాష్ట్ర శాసనసభ కార్యదర్శి, పదో షెడ్యూల్ మేరకు స్పీకర్ సారథ్యం వహించే ట్రిబ్యునల్, కేంద్ర ఎన్నికల సంఘం, పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు దానంనాగేందర్,బీ కృష్ణమోహన్‌రెడ్డి, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలె యాదయ్య, టీ ప్రకాశ్‌గౌడ్, ఎం సంజయ్‌కుమార్, జీ మహిపాల్‌రెడ్డి, అరికెపూడి గాంధీకి నోటీసులు జారీ అయ్యాయి. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే శ్రీనివాస్‌రావుతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఉత్తర్వులు జారీచేసింది. శాసనసభకు జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును కాలరాస్తూ పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిపై తక్షణమే అనర్హత వేటు వేయాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేఏ పాల్ (కిలారి ఆనంద్ పాల్) దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై ధర్మాసనం మరోసారి విచారణ చేపట్టింది. కేఏ పాల్ వ్యక్తిగతంగా హాజరై వాదనలు వినిపిస్తూ, పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వాళ్లపై తక్షణమే అనర్హత వేటువేయాలని కోరారు. ఇదే అంశంపై గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వుల ప్రతిని ధర్మాసనానికి అందజేశారు. ప్రజలు మ్యానిఫెస్టోను చూసి ఓట్లు వేశారని, ఒక పార్టీలో గెలిచి మరోపార్టీలోకి వెళ్లడాన్ని తీవ్రంగా పరిగణించాలని కోరారు. . ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయకపోతే ప్రజాతీర్పుకు అర్థం లేకుండాపోతుందన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలకు జీతభత్యాలు చెల్లించకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఈ వ్యాజ్యాంపై విచారణ జరిగి తీర్పు వెలువడేవరకు ఫిరాయింపు ఎమ్మెల్యేలను శాసనసభలోకి ప్రవేశించకుండా స్పీకర్ కార్యాలయానికి ఆదేశాలు ఇవ్వాలని అన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలకు చట్టసభలో ఓటింగ్‌లో పాల్గొనే అర్హత లేకుండా చేయాలని కూడా కోరారు. వాళ్ల వేతనాలను కూడా నిలుపుదల చేయాలన్నారు. ఇలాంటి మధ్యంతర ఉత్తర్వులను జారీ చేస్తేనే ఫిరాయింపుదారుల్లో భయం ఉంటుందని, మరొకరు పార్టీ ఫిరాయింపునకు ముందుకురారని సూచించారు. ఐదేండ్లు ముగిసే వరకు ఫిరాయింపునకు పాల్పడిన చట్టసభ సభ్యులపై చర్యలు తీసుకోకపోతే ప్రజాస్వామ్యానికే మాయనిమచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. ఫిరాయింపుదారుల్లో దానం నాగేందర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కొనసాగుతూనే కాంగ్రెస్ పార్టీ తరఫున సికింద్రాబాద్ లోక్‌సభ స్థానానికి పోటీ చేశారని చెప్పారు. దానం నాగేందర్ ఇతరులపై పార్టీ చర్యలు తీసుకునేలా కేంద్ర ఎన్నికల సంఘానికి ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. 10 మంది ఎమ్మెల్యేలతో పాటు ఈసీ, ట్రిబ్యునల్‌లకు నోటీసులు జారీ చేసింది. విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# ఓటుకు నోటు కేసు విచారణ. సీఎం రేవంత్ రెడ్డికి కోర్టు కీలక ఆదేశాలు

-అప్పట్లోరాజకీయాల్లోతీవ్ర సంచలనం సృష్టించిన ఓటుకు నోటుకేసు
-తెలుగురాష్ట్రాల రాజకీయాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసు మరోసారి తెరపైకి వచ్చింది.




మంగళవారం (సెప్టెంబర్ 24న) రోజున నాంపల్లి కోర్టులో ఓటుకు నోటు ఈడీ కేసులో విచారణ జరిగింది. అయితే ఈ కేసులో నిందితులైన రేవంత్ రెడ్డి ఈరోజు జరిగిన విచారణకు హాజరు కాకకపోవటం గమనార్హం. రేవంత్ రెడ్డితో పాటు నిందితులుగా ఉన్న మత్తయ్య, ఉదయ్ సింహా, కేం కృష్ణ కీర్తన్, సండ్ర వెంకట వీరయ్య, సెబాస్టియన్ కూడా విచారణకు హాజరు కాలేదు. దీంతో నిందితులు విచారణకు హాజరుకాకపోవటంపై నాంపల్లి కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.దీంతో సెప్టెంబర్ 24న జరిగే విచారణకు మినహాయింపు ఇవ్వాలని నిందితులు న్యాయస్థానాన్ని కోరారు. ఈ మేరకు తదుపరి విచారణను అక్టోబర్ 16వ తేదీకి వాయిదా వేసింది న్యాయస్థానం. ఈ క్రమంలో నిందితులకు న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. అక్టోబర్ 16న సీఎం రేవంత్ రెడ్డి తప్పకుండా విచారణకు హాజరు కావాలనినాంపల్లి కోర్టు ఆదేశించింది. రేవంత్ రెడ్డితో పాటు ఓటుకు నోటు కేసులో నిందితులందరూ అక్టోబర్ 16న కచ్చితంగా ధర్మాసనం ముందు హాజరుకావాలని నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది.అయితే ఓటుకు నోటు కేసుపై ఇటీవలే సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.

ఈ కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషనర్ అభ్యర్థనను కోర్టు నిరాకరించింది. ఓటుకు నోటు కేసును మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలంటూ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పిటిషన్‌ను దాఖలు చేసిన విషయం తెలిసిందే! ఈ పిటిషన్‌పై విచారణ చేసిన జస్టిస్ బీఆర్ గవాయ్,జస్టిస్ కేవీ విశ్వనాథన్ ల ద్విసభ్య ధర్మాసనం పిటిషనర్ వాదనను తిరస్కరించింది ఒకవేళ కేసు దర్యాప్తులో సీఎం జోక్యం చేసుకున్నట్టయితే మళ్లీ కోర్టును ఆశ్రయించవచ్చని ధర్మాసనం సూచించింది. కేసులో సీఎంతో పాటు హెూం మంత్రి కూడా జోక్యం చేసుకోరాదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఏసీబీ అధికారులు దర్యాప్తు వివరాలని కూడా సీఎం,హెూంమంత్రికి నివేదించరాదని ఆదేశించింది. అయితే 2015 లో తెలంగాణ ఎమ్మెల్యేల కోటాఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నామినేటెడ్ ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్‌ను కొనుగోలు చేసేందుకు ఆనాడు టీడీపీ ఎమ్మెల్యే గా రేవంత్ రెడ్డి ముడుపులు ఇచ్చేందుకు ప్రయత్నించారనేది ఏసీబీ ప్రధాన అభియోగం. స్టీఫెన్ సన్‌కు డబ్బులున్న సూట్‌కేసులను రేవంత్ రెడ్డి ఇస్తున్న వీడియో సోషల్ మీడియాల్లో తెగ వైరల్ అయ్యింది. ఆ వీడియోతో పాటు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి మధ్య జరిగిన సంభాషణకు సంబంధించిన కాల్ రికార్డింగులు కూడా వైరల్ అయ్యాయి

# అర్హులు అయిన పేదలకు డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వండి



హైదరాబాద్ ప్రజా జ్యోతి ప్రతినిధి

హైదరాబాద్‌లో ఆక్రమిత చెరువులు, నాలాలతో పాటు మూసీ పరివాహక ప్రాంతాల పరిధిలో నివసించే అర్హులైన పేదల వివరాలను సేకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అర్హులైన పేదలు రోడ్డున పడే పరిస్థితి ఉండకూడదని, అలాంటి వారికి డబుల్ బెడ్రూమ్ లేదా ఇతర ప్రత్యామ్నాయం చూపించాలని చెప్పారు.

మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు, హైడ్రా చేపడుతున్న కార్యక్రమాలు, మెట్రో రైలు విస్తరణ వంటి అంశాలపై ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించిన ముఖ్యమంత్రి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న చెరువుల పరిరక్షణ ఒక బాధ్యతగా చేపట్టాలి. చెరువులు, నాలాలు ఆక్రమణలకు గురికాకుండా పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలి. అని అన్నారు చెరువుల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలి. అని సూచించారు ఓఆర్ఆర్ లోపల ఉన్న చెరువులు, కుంటలు, నాలాలు అన్నింటికీ ఎఫ్టీఎల్, బఫర్ జోన్లను గుర్తించాలి. ఓఆర్ఆర్ లోపల ఉన్న ప్రతీ చెరువు, నాలాల ఆక్రమణల వివరాలతో పూర్తి స్థాయి నివేదికను తయారు చేయాలి అని అన్నారు. ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీకి మెట్రో మార్గానికి సంబంధించి పూర్తి స్థాయి నివేదికను రూపొందించాలి. ఓల్డ్ సిటీ మెట్రో విస్తరణ పనులను వేగంగా చేపట్టాలి. మెట్రో మార్గాలకు సంబంధించిన భూసేకరణ, ఇతర అడ్డంకులుంటే అధికారులు వాటిపై ప్రత్యేకంగా దృష్టి సారించి పరిష్కరించాలి అని అన్నారు దసరాలోపు మెట్రో విస్తరణ రూట్‌పై పూర్తిస్థాయి డీపీఆర్‌ను సిద్ధం చేసి కేంద్రానికి సమర్పించాలని అనిల్ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు

## పిట్స్ తో అక్షర స్కూల్ విద్యార్థి మృతి

**-స్కూల్ టీచర్ల నిర్లక్ష్యం వల్లే బాలుడు మృతి**

గద్వాల్( ప్రజాజ్యోతి)

సెప్టెంబర్ 24:జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం పుడూరు గ్రామానికి చెందిన గోపి మాధవి లకు,ఇద్దరు కుమారులు అయితే మొదటివాడు యశ్వంత్ (5) సంవత్సరాలు ఉండగా గద్వాల జిల్లా కేంద్రంలో అక్షర కాన్సెప్ట్ స్కూల్ పాఠశాలలో యశ్వంత్ అనే విద్యార్థి జ్వరంతో పాటు ఫిట్స్ వచ్చి మృతి చందడం జరిగింది.తల్లిదండ్రులు తెలిపిన వివరాలు ప్రకారం అబ్బాయికి పది రోజుల క్రితం జ్వరం వచ్చిన మాట వాస్తవమే. కానీ జ్వరం పూర్తిగా తగ్గిపోవడంతో స్కూల్ పంపించడం జరిగింది. మంగళవారం రోజు ఉదయం మంచిగనే స్కూల్ కి వెళ్లడం జరిగింది అయితే మా అబ్బాయి స్కూల్ కి వెళ్ళిన తర్వాత ఉదయమే జ్వరం రావడం జరిగింది జ్వరం రావడంతో మాకు స్కూల్ నుండి ఎలాంటి ఇన్ఫర్మేషన్ ఇవ్వలేదు,కానీ మధ్యాహ్నం 3:00 సమయంలో మీ అబ్బాయికి జ్వరం వచ్చిందని టీచర్ ఫోన్ చేసి చెప్పింది.అదే మాట ఉదయం చెప్పింటే మా అబ్బాయికి ఇలాజరిగేదే కాదు.సాయంత్రం ఇంటికి వస్తున్న సమయంలో స్కూల్ బస్సులోనే ఫిట్స్ రావడంతో గవర్నమెంట్ హాస్పటల్ లో బస్సు డ్రైవర్ జాయిన్ చేయడం జరిగింది.దీనంతటి గల కారణం స్కూల్ యజమాన్యం,స్కూల్ టీచర్లు పై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో స్కూల్ దగ్గర ధర్నా చేయడం జరిగింది.

# భాగ్యనగరాన్ని కమ్మేసిన ముసురు మరికాసేపట్లో భారీ వర్షం

**-ఇప్పటికే నగరమంతా దట్టమైన మబ్బులు కమ్మేసి అంధకారం**
**-చాలా ప్రాంతాల్లో భారీ నుంచి మోస్తరు వర్షాలు పడే ఛాన్స్**
**-నగరంతోపాటు రంగారెడ్డి,మెదక్**
**-మరికొన్ని జిల్లాలలోభారీ వర్షాలు**
**-ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలర్ట్ జారీ**
**-రాష్ట్రంలో మరో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు**

ప్రత్యేకప్రతినిధి



హైదరాబాద్ నగర వ్యాప్తంగా పలుచోట్ల మరికాసేపట్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. ఇప్పటికే నగరమంతా దట్టమైన మబ్బులు కమ్మేశాయి. దీంతో పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. చాలా ప్రాంతాల్లో భారీ నుంచి మోస్తరు వర్షాలు పడే ఛాన్స్ ఉందని తెలిపింది. అటు కరీంనగర్, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి, రంగారెడ్డి, వికారాబాద్ యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి జిల్లాల్లో కూడా 2-3 గంటల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశముందని స్పష్టం చేసింది. ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాలను ఆనుకొని వాయువ్య బంగాళాఖాతం లో అల్పపీడనం ఏర్పడిన సంగతి తెలిసిందే. దానికి అనుబంధంగా ఉపరితలఆవర్తనంసముద్రమట్టానికి సగటున 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఆవర్తనం ప్రభావంతో ఈ రోజు ఉదయం నుంచే పలు చోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. అవసరమైతేతప్ప బయటకు రావొద్దని హెచ్చరికలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మరో నాలుగు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఇప్పటికే హెచ్చరించింది కూడా. ఈ క్రమంలో మంగళవారం కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, నల్గొండ, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. బుధవారం గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు, గురువారం 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో అక్కడక్కడ గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే, పలుచోట్ల ఉరుములు, మెరుపులతో పాటు భారీగా ఈదురుగాలులతో వర్షాలు పడే సూచనలున్నాయని హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

# తిరుమల లడ్డూపై విచారణకు సిట్ ఏర్పాటు

**-వాస్తవాల నిర్ధారణకోసం.ప్రత్యేక దర్యాప్తు బృందంఏర్పాటు**
**-పలువురు సీనియర్ ఐపీఎస్ లను సభ్యులుగా నియామకం**

ప్రత్యేకప్రతినిధి ప్రజాజ్యోతి




తిరుమల లడ్డూను వైసీపీ హయాం లో జంతువుల కొవ్వు కలిపి కల్తీ చేశారన్న సీఎం చంద్రబాబు ఆరోపణల నేపథ్యంలో రాజకీయం గా వివాదం కొనసాగుతున్న విశయం తెలిసిందే! ఈ నేపథ్యంలో చంద్రబాబు ఆరోపణలపై వాస్తవాల నిర్ధారణ, చర్యల కోసం ప్రభుత్వం ఇవాళ ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ను ఏర్పాటు చేసింది. ఇందులో పలువురు సీనియర్ ఐపీఎస్ లను సభ్యులుగా నియమించింది. తక్షణం సిట్ విచారణ ప్రారంభించనుంది తిరుమలలో కల్తీ నెయ్యి వ్యవహారంపై దర్యాప్తు కోసం సిట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది. సిట్ కు అధిపతిగా గుంటూరు రేంజ్ డిఐజి సర్వశ్రేష్ట త్రిపాఠిని నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే సిట్ డీఐజీగా విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టిని నియమించారు సీట్ ఎస్పీగా కడప ఎస్పీహర్షవర్ధన్ రాజు వ్యవహరిస్తారు వీరితో పాటు మరికొందరు సీఐలు, ఎస్సైలు కూడా సెట్ లో ఉండబోతున్నారు. వీరు తిరుమలలో కల్తీ నెయ్యిపై వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు చేపట్టనున్నారు. వైసీపీ హయాంలో నెయ్యి కొనుగోళ్ల కోసం టీటీడీ తీసుకున్న నిర్ణయాలు, వాటికి ఎప్పుడు ఆమోదం లభించింది, లడ్డూ కల్తీ వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతిన్న వైనంపై సిట్ దర్యాప్తు చేపట్టనుంది. అనంతరం బాధ్యులపై ప్రభుత్వానికి చర్యలు సిఫార్సు చేయనుంది. దీంతో సిట్ చేపట్టబోయే దర్యాప్తు కీలకంగా మారింది. ఇప్పటికే వైసీపీ నేతలు దీన్ని ఖండిస్తున్న నేపథ్యంలో సిట్ విచారణలో వీరిపై దర్యాప్తు ఉంటుందా లేదా తేలాల్సి ఉంది.

# అనుమానాస్పద స్థితిలో ఉరి వేసుకుని యువకుడు మృతి

నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 24 సెప్టెంబర్

ఉరి వేసుకుని అనుమానాస్పదంగా యువకుడు మృతి చెందిన సంఘటన జిల్లా కేంద్రం లో చోటు చేసుకుంది.నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో చిరు వ్యాపారం చేసుకుంటున్న పూసల సాయి (25) నాగనూల్ రోడ్ లోని బీసీ కాలనీలోని తన స్వగృహంలో అనుమానాస్పదంగా ఉరివేసుకొని మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రిలో తరలించారు.వివరాలు తెలియాల్సిఉంది.

